అక్షర కలం తెలుగు దిన పత్రికలో
పదవి విరమణ, కోర్టు నోటీసులు,
జన్మదిన, వ్యాపార అభివృద్ధి కొరకు
మరియు అన్ని రకాల ప్రకటనలు ప్రచురించబడును.
సంప్రదించండి
93962 18955
aksharakalam@gmail.com
అక్షరకలం
తెలుగు దినపత్రిక

epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

అక్షరకలం
తెలుగు దినపత్రిక
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న 'అక్షర కలం'తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోకవర్గాలవారిగా, జిల్లాల వారిగా విలేకరులు, యాడ్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
గమనిక : డిగ్రీ ఉత్తీర్ణులు మరియు వివిధ పత్రికలలో పని చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు
epaper.aksharakalam.com
aksharakalam@gmail.com
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ :
93962 18955

సంపుటి : 17 సంచిక : 218 | 17-09-2025 బుధవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



## విమోచనపై మాట మార్చిన నేతలు


తెలంగాణ చరిత్రపై వక్రభాష్యం

బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు

వార్త 2లో

### కృత్రిమ కాళ్ల అమరికకు

# ఆర్థిక సాయం



సిఎం రేవంత్‌ను కలసి కృతజ్ఞతలు తెలిపిన యువకుడు

హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి

కృత్రిమ కాళ్లను అమర్చుకునేందుకు ఆర్థిక సాయం అందించి, మళ్లీ నడవగలిగేలా చేసినందుకు సిఎంకు ఓ యువకుడు కృతజ్ఞతలు తెలిపారు. హనుమకొండ జిల్లా దామెర మండలం, పులకుర్తి గ్రామానికి చెందిన గుండేటి రాహుల్ తన కుటుంబ సభ్యులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ని కలిశారు. ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన తనకు ప్రోత్సాహకం అందించి మళ్లీ నడిచేలా చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

నవంబర్ 2, 2024న రైలులో రాజస్థాన్ వెళ్తున్న రాహుల్‌ను కొందరు దుండగులు రైలు నుంచి కిందికి తోసేశారు. ఈ ఘటనలో రెండు కాళ్లు కోల్పోయిన రాహుల్‌కు సీఎం సహాయ నిధి ద్వారా చికిత్స అందించి, కృత్రిమ కాళ్లు అమర్చేందుకు ప్రభుత్వం సాయం చేసింది. అందుకు కృతజ్ఞతగా రాహుల్ తన కుటుంబంతో కలిసి వచ్చి మర్యాద పూర్వకంగా సీఎంను కలిశారు. తనను మళ్లీ నిలబెట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కటుఉంబ సభ్యులుకూడా సిఎం సాయం పట్ల అభినందనలు తెలిపారు.

### జిఎస్టీ రేట్ల తగ్గింపు

# ప్రజలకు చేరాలి

- ధరల వివరాలను వ్యాపారులు డిస్‌ప్లే చేయాలి
- ట్రేడర్స్ అసోసియేషన్లకు భట్టి సూచన

జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలందరికీ అందాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వస్తువులు, సేవల పన్ను రేట్ల సవరణ తర్వాత డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో ట్రేడర్స్ అసోసియేషన్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జీఎస్టీ పన్నుల తగ్గింపు, దాని ప్రయోజనాలు ప్రజలకు ఎలా చేరాలనే అంశాలపై ప్రధానంగా చర్చించారు.



వార్త 2లో



## రాజ్యాంగంపై బిజెపికి గౌరవం లేదు

### పాక్‌తో క్రికెట్ ఆడడంపై కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

భారత రాజ్యాంగంపైన, సుప్రీంకోర్టుపైన బీజేపీకి ఏమాత్రం గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. పహల్గాం మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడటం బీజేపీ కపట దేశభక్తికి నిదర్శనమని మంగళవారం ఉదయం కేటీఆర్ ఓ ట్వీట్ చేశారు. వక్ఫ్ సవరణ చట్టంపై సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులను బీఆర్ఎస్ స్వాగతించడాన్ని బీజేపీ విమర్శిస్తోంది. బీజేపీది నకిలీ జాతీయవాదమని, తమది ఆచరణలో, ఆత్మలో నిజమైన జాతీయ వాదమని స్పష్టంచేశారు. కులం, మతం, వర్గం చూడకుండా ప్రతి భారతీయుడిని సమానంగా ఆదరించడమే తమ దృష్టిలో నిజమైన జాతీయవాదం అన్నారు. జాతీయవాదానికి, దురహంకార దేశభక్తికి మధ్య ఉన్న తేడాను తెలుసుకోవడమే అసలైన దేశభక్తి అని చెప్పారు. పహల్గాం దారుణ మారణకాండకు కారణమైన పాకిస్తాన్‌తో క్రికెట్ ఆడించిన బీజేపీకి బీఆర్ఎస్ దేశభక్తి గురించి ప్రశ్నించే నైతిక అర్హత లేదని విమర్శించారు. కోట్లాది భారతీయులను మోదీ ప్రభుత్వం దారుణంగా మోసం చేసిందని కేటీఆర్ ఎక్స్ వేదికగా ఆరోపించారు.



## బెట్టింగ్ యాప్స్ కేసు

సోనూసూద్ సహా ఇద్దరు క్రికెటర్లకు ఇడి సమన్లు

మనీలాండరింగ్ కేసులో నటుడు సోనూసూద్ సహా ఇద్దరు మాజీ క్రికెటర్లకు ఈడీ సమన్లు జారీ చేసింది. విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో సూచించింది.

వార్త 2లో

### ఇంకా 2 లక్షల టన్నుల

# యూరియా ఇవ్వండి

కేంద్రమంత్రి అనుప్రియా పటేల్‌కు తుమ్మల వినతి

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

ఈ ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణకు ఇంకా 2లక్షల టన్నుల యూరియా ఇవ్వాలని కేంద్రమంత్రి అనుప్రియ పటేల్‌ను కోరామని తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కేంద్రమంత్రులతో సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎరువుల విషయంలో రైతులకు వచ్చిన ఇబ్బందులను కూడా ప్రస్తావించాం. అధికంగా దిగుమతులపై ఆధారపడినందున ఇబ్బందులు వస్తున్నాయి. రైతులను కాపాడే విషయంలో కొన్ని చర్చలు జరిగాయి. 1968లో చేసిన విత్తన చట్టానికి మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో నూతన చట్టాన్ని ఆమోదించాలని కోరాం. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని రైతు సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నాయి. దేశంలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు దిగుమతి సుంకాలు పెంచాలని కోరాం.కొత్తగూడెం విమానాశ్రయం గురించి కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడితో చర్చించాం. వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ పూర్తయిందని తెలిపాం. కేంద్ర ఉక్కుశాఖమంత్రి కుమారస్వామిని కలిసి బయ్యారం స్టీల్ విషయంలో రాష్ట్రానికి న్యాయం చేయాలని కోరామని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.





## విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ సోదాలు

వార్త 2లో

## సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలి

సాగర్ నియోజకవర్గ భూ సమస్యలపై సమీక్ష

రెవెన్యూ, అటవీ అధికారులకు మంత్రి పొంగులేటి సూచన

2 లో..



### మెట్రో సెక్యూరిటి గార్డులుగా

# ట్రాన్స్‌జెండర్లు

20మందికి నియామక పత్రాలు అందచేత

హైదరాబాద్ మెట్రో లో 20 మంది ట్రాన్స్‌జెండర్లను తెలంగాణ ప్రభుత్వం సెక్యూరిటీ గార్డులుగా నియమించింది.. ఈ క్రమంలో మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ- గార్డులుగా నియమిస్తూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియామక పత్రాలు అందజేశారు.

2 లో..



## బెట్టింగ్ యాప్స్ కేసు

### సోనూసూద్ సహా ఇద్దరు క్రికెటర్లకు ఇడి సమన్లు

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

మనీలాండరింగ్ కేసులో నటుడు సోనూసూద్ సహా ఇద్దరు మాజీ క్రికెటర్లకు ఈడీ సమన్లు జారీ చేసింది. ఈనెల 22న మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్ప, 23న యువరాజ్ సింగ్, 24న సోనూసూద్ విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో సూచించింది. నిషేధిత ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ లావాదేవీల్లో మనీలాండరింగ్‌కు సంబంధించి ఈడీ ఉతప్పను ప్రశ్నించనుంది. ఈ కేసులో ఇప్పటివరకు ముగ్గురు మాజీ క్రికెటర్లకు సమన్లు అందాయి. మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్‌లను ఇటీవలే ఈడీ ప్రశ్నించింది. ఇదే కేసులో టీఎంసీ మాజీ ఎంపీ, నటి మిమి చక్రవర్తిని ఈడీ సోమవారం విచారించి ఆమె వాఙ్మూలం నమోదు చేసింది. బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రా మంగళవారం ఈడీ ఎదుట హాజరయ్యారు. నటి ఊర్వశీ రౌతేలా కూడా బెట్టింగ్ యాప్‌నకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆమెకు కూడా నోటీసులు వెళ్లాయి. అక్రమ బెట్టింగ్ యాప్‌లు అనేకమందిని లూటీ- చేసినట్లు- దర్యాప్తు సంస్థ విచారణలో తేలింది. పెట్టుబడిదారులు రూ.కోట్లు- దండుకొని పన్నులు ఎగవేసినట్లు- వెల్లడైంది. వెబ్‌సైట్ ప్రకారం గత 18 ఏళ్లుగా ఈ కంపెనీ బెట్టింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. స్పోర్ట్స్ ఈవెంట్లపై పందెం కాస్తే ఎక్కువ మొత్తం గెలుచుకోవచ్చని ఆశ చూపిస్తోంది. 70 భాషల్లో ఈ యాప్ ఉండటం గమనార్హం.

## ఎమ్మెల్సీ జయమంగళ రాజీనామా కేసు

### మండలి ఛైర్మన్‌కు హైకోర్టు షాక్

### ఖర్చుల కింద పదివేలు జమ చేయాలని ఆదేశాం

అమరావతి అక్షరకలం ప్రతినిధి

ఎమ్మెల్సీ జయమంగళ వెంకట రమణ రాజీనామా ఆమోదించాలంటూ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ నేపథ్యంలో శాసన మండలి ఛైర్మన్ తరపు న్యాయవాదికి మంగళవారం ఏపీ హైకోర్టు షాక్ ఇచ్చింది. పిటిషన్‌కు కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం ఇవ్వాలంటే అందుకు ఖర్చుల కింద రూ.10వేలు చెల్లించాలంటూ సదరు న్యాయవాదిని ఈ కేసు విచారిస్తున్న జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం 5 గంటల లోపు లీగల్ సర్వీస్ అథారిటీకి ఈ నగదు చెల్లింపులు జరగాలంటూ శాసన మండలి ఛైర్మన్ తరపు న్యాయవాదికి స్పష్టం చేశారు. జయమంగళవెంకట రమణ..తొలుత టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అయితే 2019 ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వచ్చింది. దీంతో ఆయన ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆ కొద్ది నెలలకు ఆయనకు ఎమ్మెల్సీ పదవి కేటాయించి.. శాసన మండలికి పంపారు. అనంతరం తనకు విలువ ఇవ్వడం లేదంటూ 2024, నవంబర్‌లో తన ఎమ్మెల్సీ పదవితోపాటు- వైసీపీకి ఆయన రాజీనామా చేశారు. ఆ లేఖను శాసన మండలి ఛైర్మన్ కె. మోషేన్ రాజుకు స్వయంగా అందజేశారు. కానీ ఆ లేఖను ఛైర్మన్ ఆమోదించ లేదు. ఈ నేపథ్యంలో తన రాజీమానా లేఖను ఆమోదించేలా శాసన మండలి ఛైర్మన్‌ను ఆదేశించాలంటూ జయమంగళ వెంకట రమణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో తమకు కొంత సమయం ఇవ్వాలంటూ శాసన మండలి ఛైర్మన్ తరపు న్యాయవాది కోర్టుకు కోరారు. ఇప్పటికే చాలా సమయం ఇచ్చామని.. మరింత సమయం అంటే ఎలా అంటూ జస్టిస్ రామకృష్ణ ప్రసాద్ తీవ్ర అసహనం వ్యక్తంచేశారు. మరింత సమయం అంటే.. ఖర్చుల కింద రూ. 10 వేలు చెల్లించాలంటూ సదరు న్యాయమూర్తిని ఆదేశించారు. ఈ కేసు తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేశారు.

## విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ సోదాలు

### భారీగా ఆస్తులను గుర్తించిన అధికారులు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ అధికారుల సోదాలు చేపట్టారు. మణికొండలోని నివాసంతోపాటు ఆయన కుటుంబ సభ్యులు, బంధుల ఇండ్లలోనూ సోదాలు చేస్తున్నారు. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నాయనే ఆరోపణ నేపథ్యంలో విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఇంట్లో ఏసీబీ అధికారులు చేపట్టిన సోదాలు కొనసాగాయి. ఏడీఈ బంధువులు, కుటుంబ సభ్యుల ఇళ్లలో అధికారులు మొత్తం 15 బృందాలుగా విడిపోయి గచ్చిబౌలి , మాదాపూర్ , హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్, నల్గొండ జిల్లాల్లో పలుచోట్ల సోదాలు చేపట్టారు. ఈ క్రమంలో తనిఖీల్లో భాగంగా భారీ ఆస్తులు బయట పడుతున్నాయి. గచ్చిబౌలిలో ఖరీదైన భవనం గుర్తించినట్లుగా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ వెల్లడించారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో 10 ఎకరాల వ్యవసాయ భూమిని అంబేద్కర్ కొనుగోలు చేశారని పేర్కొన్నారు. అక్కడే మరో వెయ్యి గజాల్లో వ్యవసాయ క్షేత్రం కూడా ఉన్నట్లుగా గుర్తించామని అన్నారు. విద్యుత్ శాఖ ఏడీఈ అంబేద్కర్ ఆస్తులపై సోదాలు ముగిశాక మరిన్ని వివరాలు వెల్లడిస్తాం ఏసీబీ డీఎస్పీ ఆనంద్ తెలిపారు.

## జిఎస్టీ రేట్ల తగ్గింపు ప్రజలకు చేరాలి

### ధరల వివరాలను వ్యాపారులు డిస్‌ప్లే చేయాలి

### ట్రేడర్స్ అసోసియేషన్లకు భట్టి సూచన

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలందరికీ అందాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వస్తువులు, సేవల పన్ను రేట్ల సవరణ తర్వాత డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీలో ట్రేడర్స్ అసోసియేషన్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జీఎస్టీ పన్నుల తగ్గింపు, దాని ప్రయోజనాలు ప్రజలకు ఎలా చేరాలనే అంశాలపై ప్రధానంగా చర్చించారు. ఈ సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. విధానపరమైన నిర్ణయాలు ఎన్ని తీసుకున్నా.. వాటి ప్రయోజనాలు సామాన్య ప్రజలకు అందాలని ఆయన అన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు వేల కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతున్నప్పటికీ, ఈ నిర్ణయం ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశంతోనే తీసుకున్నామని తెలిపారు. మధ్యతరగతి ప్రజలు, రైతులకు ఉపయోగపడే వస్తువులు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం భావిస్తోందని ఆయన పేర్కొన్నారు. జీఎస్టీ తగ్గించిన వస్తువుల ధరల వివరాలను వ్యాపారులు తప్పనిసరిగా డిస్‌ప్లే చేయాలని డిప్యూటీ సీఎం సూచించారు. షోరూమ్‌ల ముందు కచ్చితంగా రేట్ల ధర పట్టికలు పెట్టాలని.. అప్పుడే, ప్రజలకు ప్రభుత్వ నిర్ణయంపై అవగాహన వస్తుందని ఆయన కోరారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ఏ అంశంపైన అయినా చర్చించడానికి సిద్ధంగా ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. వ్యాపారస్తులకు ఏవైనా ఇబ్బందులు ఎదురైతే, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని, తక్షణమే స్పందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వంతో వ్యాపారులు కలిసి పనిచేసి జీఎస్టీ సవరణ ప్రయోజనాలను ప్రజలకు చేర్చాలని ఆయన కోరారు.



# విమోచనపై మాటమార్చిన నేతలు

### తెలంగాణ చరిత్రపై వక్రభాష్యం

### బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

సెప్టెంబర్ 17ను విమోచన దినంగా జరుపుకోవడం తెలంగాణ సాయుధ పోరాటాన్ని గౌరవించడమేనని మాజీ ఎమ్మెల్సీ, బిజెపి అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు అన్నారు. బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ కూడా దీనిని విస్మరించిందని అన్నారు. వీరికి కూడా మజ్లిస్ భయం పట్టుకుందన్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి లేదనిసంతుష్టీకరణ చర్యలు తారస్థాయికి చేరుకున్నా యనడానికి కూడా ఇదో నిదర్శనమని అన్నారు. ఉమ్మడి ఎపిలో పాలకుల తీరులోనే కెసిఆర్ వ్యవహరించారు. ఇప్పుడు సిఎం రేవంత్ రెడ్డి అలాగే వ్యవహరిస్తున్నారు తప్ప తెలంగాణ వ్యక్తిలాగా వ్యవహరించడంలేదన్నారు. తెలంగాణ విమోచన దినాన్ని మరచిపోయి మాట్లాడుతున్న వారు గతంలో ఏం మాట్లాడారో గుర్తుకు తెచ్చుకుంటే మంచిదని రామచంద్రరావు అన్నారు. గతంలో తెలంగాణ ఉద్యమ సమయంలో విమోనోత్సవాలను జరపాలని డిమాండ్ చేసిన వారు, అధికారంలోకి రాగానే మాట మార్చడం తెలంగాణ ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదని అన్నారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే వరకు ఉద్యమాలు చేపట్టామని అన్నారు. చివరకు కేంద్రం ముందుకు రావడంతో విధిలేకనే ఉత్సవాల నిర్వహణకు ముందుకు వచ్చారని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ అమరవీరుల త్యాగాలు వృథా అవుతున్నాయని, వాటి గురించి నేటి తరానికి తెలియాల్సిన అవసరముందని చెప్పారు. అమరుల జీవిత చరిత్రను పాఠ్యాంశాలుగా చేసి నేటి యువతకు తెలియ జెప్పాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని చెప్పారు. అధికారంలోకి రాగానే విమోచనా దినాన్ని అధికారికంగా నిర్వహిస్తామన్న సీఎం కేసీఆర్ మజ్లిస్ పార్టీకి భయపడి మాట మార్చారని ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస ఆయన దారిలోనే నడుస్తోందని,. ఇలాంటి చర్యలను బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. ప్రజలను చెట్టుకు కట్టేసి కాల్చడం, మహిళలపై అత్యాచారాలు చేసి బంగారాన్ని, ధనం, ధాన్యాన్ని లూటీ చేయడం వంటి ఘటనలు, రజాకార్ల ఆకృత్యాల గురించి నేటి తరానికి తెలియాల్సి ఉందన్నారు. నిర్మల్‌లో ఆ ప్రాంతంలో నిజాం రాక్షస పాలనకు అడుగడుగునా అడ్డుపడుతున్న రాంజీ గోండు, ఆయన అనుచరులు వెయ్యిమందిని మర్రి చెట్టుకు ఉరితీసిన నిజాం దుర్మార్గాల గురించి కూడా తెలంగాణ విద్యార్థులకు తెలవాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే నాటి హైదరాబాద్ సంస్థానంలోని ప్రాంతాల్లో నిర్వహించే కార్యక్రమాల ద్వారా చరిత్రను తెలియచేయాల్సి ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయి పది సంవత్సరాలు గడిచినా విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకునేందుకు ఇష్టపడటం లేదు. ఇతర రాజకీయ పార్టీలు కూడా విమోచన దినాన్ని జరుపుకునే విషయంలో అర్థంలేని ప్రకటనలు చేస్తున్నాయి. నిజాంకు వ్యతిరేకంగా చాలా మంది ముస్లింలు కూడా పోరాడారని అన్నారు. నిజాంకు కంటిమీద కునుకులేకుండా చేసిన షోయబుల్లాఖాన్‌ను రజాకార్లే క్రూరాతిక్రూరంగా చంపించిన సంగతిని మనం గుర్తుచేసుకోవాలన్నారు.. విమోచన దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా కుల, మతాలకు అతీతంగా నిజాం, రజాకార్లపై పోరాటం చేసిన వీరులందరినీ స్మరించుకోవాల్సిన అవసరం ఉందని రామచంద్రరావు అన్నారు. వీరందరి కృషి కారణంగానే తెలంగాణ, భారతదేశంలో విలీనమైంది. మన గడ్డమీద త్రివర్ణపతాకం ఎగిరింది. మనకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు లభించాయన్నారు. ఇప్పటికైనా బానిసత్వపు ఆలోచనలను విడనాడి మన వాస్తవ చరిత్రను ప్రజలకు చేరవేసే లక్ష్యంతో ముందుకు కదలాలని అన్నారు.

# మెట్రో సెక్యూరిటి గార్డులుగా ట్రాన్స్‌జెండర్లు

### 20మందికి నియామక పత్రాలు అందచేత

హైదరాబాద్

హైదరాబాద్ మెట్రో లో 20 మంది ట్రాన్స్‌జెండర్లను





తెలంగాణ ప్రభుత్వం సెక్యూరిటీ గార్డులుగా నియమించింది.. ఈ క్రమంలో మెట్రో రైల్ లిమిటెడ్ సెక్యూరిటీ- గార్డులుగా నియమిస్తూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నియామక పత్రాలు అందజేశారు. సెక్యూరిటీ- గార్డు నియామకాల కోసం దాదాపు 300 నుంచి 400 మంది దరఖాస్తు చేసుకోగా, నైపుణ్యం కలిగిన వారిని ఎంపిక చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. ట్రాన్స్‌జెండర్ల అభ్యున్నతికి, వారు ఆత్మగౌరవంతో జీవించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంకల్పించారని.. ఈ నేపథ్యంలోనే వీరిని నియమించారని పేర్కొన్నారు. ట్రాన్స్‌జెండర్లు సమాజంలో గౌరవంగా బతకాలనే ఉద్దేశంతో ఈ అవకాశం కల్పించామని ఉద్ఘాటించారు. వారు కష్టపడి పనిచేయాలని సూచించారు. ఇతర ట్రాన్స్‌జెండర్లకు కూడా ఆదర్శంగా నిలవాలని చెప్పుకొచ్చారు. వీరు ఈ సమాజానికి ఏ మాత్రం తక్కువ కాదని నిరూపించుకోవాలని తెలిపారు. ట్రాన్స్‌జెండర్‌లకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి కచ్చితంగా అమలు చేస్తారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.



# రెండు నెలల్లో ఆన్‌లైన్‌లో వంద శాతం ఫైళ్లు

అమరావతి అక్షరకలం ప్రతినిధి

రెండు నెలల్లో వంద శాతం ఫైళ్లు ఆన్‌లైన్‌లో ఉండాల్సిందేనని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మ్యానిపులేషన్ లేకుండా ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి కూడా తెస్తామన్నారు.
:డేటా లేక్, ఆర్టీజీఎస్ లెన్స్, అవేర్ 2.0 అంశాలపై రెండోరోజు కలెక్టర్ల సదస్సులో చంద్రబాబు సమీక్షించారు. ఎన్నిసార్లు చెబుతున్నా రెవెన్యూశాఖ సంతృప్త స్థాయిలో సేవలు అందించట్లేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. కలెక్టర్లు చూసే దస్త్రాల క్వాలిటీ- ఎంత ఉందో కూడా తనిఖీ చేస్తామన్నారు. నెక్స్ట్ జెన్ టెక్నాలజీ వైపు మనం ముందడుగు వేయాలని ఈ సందర్భంగా కలెక్టర్లకు చంద్రబాబు సూచించారు. ఆర్టీజీ జిల్లా కేంద్రాలు అక్టోబర్ చివరి నాటికి సిద్ధమవుతాయని చెప్పారు. ఇకపోతే రాష్ట్రంలో జనవరి నుంచి వ్యర్థం అనేది ఎక్కడా కనిపించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. స్వచ్ఛభారత్ కోసం ఏ జిల్లాలో పైలట్ ప్రాజెక్టు చేపట్టినా..అది రాష్ట్రమంతా వర్తింపజేయాలని సూచించారు. రాష్ట్రంలో స్వచ్ఛాంధ్రప్రదేశ్‌ను ఉద్యమంగా చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద ఘన వ్యర్థాల షెడ్ల నిర్మాణానికి కేంద్రానికి లేఖ రాయాలని నిర్ణయించారు. కలెక్టర్ల సదస్సులో స్వచ్ఛాంధ్ర, అటవీ, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. గిరిజన, వెనుకబడిన ప్రాంతాల్లో వెదురుతో చేసే ఉత్పత్తుల కోసం ఓ కార్యక్రమాన్ని రూపొందించాలని కోరారు. వెదురు ఉత్పత్తులు చేసేవారికి వెదురును సరఫరా చేసేలా చూడాలని కలెక్టర్లకు సూచించారు. చేతివృత్తులు, కులవృత్తులు దెబ్బతినకుండా కాపాడాలన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం సమయంలో కాలువల కోసం మళ్లీ తవ్వకుండా పైపులైన్లు పెట్టేలా ఎస్‌ఓపీ చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అర్బన్ సౌకర్యాలతో మోడల్ పంచాయతీలను తీర్చిదిద్దాలని ఆదేశించారు. స్వచ్ఛత అంటే.. శుభ్రత ఒక్కటే కాదు, ప్రజల ఆలోచన కూడా మారాలన్నారు. సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 తేదీ వరకు స్వచ్ఛతాహీ సేవ చేపట్టాలని తెలిపారు. సర్క్యులర్ ఎకానమీ పాలసీలు జరగాలన్నారు.

# సాగుచేసుకుంటున్న రైతులకే పట్టాలు

### మానవీయ కోణంలో నిర్ణయం తీసుకోవాలి

### సాగర్ నియోజకవర్గ భూ సమస్యలపై సమీక్ష

### రెవెన్యూ, అటవీ అధికారులకు మంత్రి పొంగులేటి సూచన

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు. డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో మంగళవారంనాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై అటవీ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖతో కలిసి మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలూ నాయిక్, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్.లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఐలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్నచిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జఠిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించడం జరిగిందని ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 23వేల ఎకరాలో సర్వే నిర్వహించగా అందులో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇందులో 8వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో 4 వేల ఎకరాలు పాసుపుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4037 ఎకరాలకు సంబంధించి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. అంతేగాక ఈ సర్వేలో 2936 ఎకరాలకు సంబంధించి 3069 మంది వద్ద బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్లు- గుర్తించి వారి పాసు పుస్తకాలను రద్దుచేశామని తెలిపారు. వీరికి రైతు భరోసా, రైతు భీమా తదితరాలను రద్దు చేశామన్నారు. సర్వేలో భాగంగా 7వేల ఎకరాలు అటవీ భూమిని గుర్తించామని, ఈ భూములకు సంబంధించిన వివాదాలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.



# కోట్లల్లో ఆదాయం వస్తున్నా తిప్పలే

## సామాన్యులకు సకాలంలో దక్కని దర్శనం

## విఐపిల సేవలో తరిస్తున్న పాలకవర్గం



**తిరుమల**

ఎవరు అధికారంలోకి వచ్చినా సామాన్య భక్తుల పేరు చెప్ప, విఐపిల సేవల్లో టిటిడి తరిస్తోంది. భగవంతుడికి –భక్తుడికి మధ్యన టిటిడి గీత గీసింది. అదేపనిగా విఐపిలు రావడం,వారికి సమయంకేటాయించడం పరిపాటిగా మారింది. తిరుమలకు సంబంధించిన అనేక విషయాలను మాజీ ప్రధాన అర్చకులు రమణదీక్షితులు, మాజీ ఇవోలు గతంలో లేవనెత్తిన అంశాలను మూలన పడేశారు. రాజకీయంగా వాడుకోవడం ద్వారా సమస్యను గత టిడిపి ప్రభుత్వం తప్పుదోవ పట్టించింది. జగన్ ఐదేళ్ల పాలనలో అదే జరిగింది. ఇప్పుడుమళ్లా టిడిపి పాలనలోనూ అదే జరుగుతోంది. తిరుమల సమస్యలపై చర్చించకుండా కేవలం పక్కదోవ పట్టించే విధంగా వ్యవహరించరాదు. ఇదో రకంగా స్వామి భక్తులను అవమానించడం తప్ప మరోటి కాదు. సమస్యను లేవనెత్తితే చర్చించే ధైర్యం చేయలేక పోయారు. ప్రపంచ ప్రఖ్యాత అధ్యాత్మిక క్షేత్రమైన తిరుమల, తిరుపతి దేవస్థానం (టిటిడి) స్వార్థపూరిత రాజకీయాలకు రణక్షేత్రంగా మారడం అవాంఛనీయం. ప్రజాసేవయే పరమావధిగా ఏర్పాటైన టిటిడి పాలక మండలి తర్వాత తర్వాత కాలంలో రాజకీయ నాయకులకు అధ్యాత్మిక విడిదిగా మారిపోయింది. అన్యమత ప్రచారాలు జరుగుతున్నా తేలికగా తీసుకున్నారు. గతంలో తిరుమల సంపదతో పేదలకు అత్యాధునిక వైద్య సేవలు, ఉన్నత విద్యాసముపార్జన చేసేందుకు వీలుగా విద్యా సంస్థలు నెలకొల్పి మానవ సేవే ప్రధానమని చాటారు. జంతు సంపదను, వృక్ష సంపదను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టి పర్యావరణహితానికీ కృషి సల్పారు. అలాంటి విశిష్టత ఉన్న తిరుమల, తిరుపతి దేవాలయాలు ఇప్పుడు రాజకీయ నేతల స్వార్థ ప్రయోజనాలకు వేదికగా మారిపోవడం దురదృష్టకరం. గతంలో అర్చకులు, సిబ్బంది సంక్షేమం కోసమంటూ ఏర్పాటు చేసిన ధార్మిక పరిషత్‌ను తర్వాత కాలంలో ఎత్తివేశారు. కోటానుకోట్ల సంపదపైనా, బంగారు, వజ్ర తదితర ఆభరణాల నిర్వహణపైనా ప్రభుత్వ జవాబుదారీతనం, పారదర్శకతపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో భక్తకోటికి తెలియచేయాలి. కోట్లాది రూపాయల సంపాదన పోగుపడుతున్నా అవన్నీ ఎక్కడికి పోతున్నాయో..సరైన రీతిలో వెచ్చిస్తున్నారో తెలియడం లేదు. భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాల్సింది పోయి వారి దర్శనానికే ఇబ్బంది పడాల్సిన పరిస్థితులు తెచ్చారు. గంటలు, రోజులు తరబడి క్యూలైన్లలో పడిగాపులు పడుతుంటే, విఐపిలు స్వేచ్ఛగా, సులువుగా దర్శనం చేసుకుని వెళుతున్నారు. వీటిని సరిదిద్దుకుని ముందుకు సాగాల్సిన అసవరం ఉంది.

# సర్వప్రాణకోటి హితంగా సాగాలి !(ఆధ్యాత్మిక చింతన )

**తిరుమల**

సమస్తమూ శుభంగా సుఖంగా ఉండాలన్న అభిలాషను మన సనాతన ధర్మం ప్రస్ఫుటం చేస్తుంది. నలుదిశలా జ్ఞానకాంతులు ప్రసరించినప్పుడు, మనిషిలో ఆ తేజం ప్రతిఫలిస్తుంది. అటువంటి వికాసాన్నే అతడు ఆహ్వానించాలి. సానుకూల దృక్పథాన్ని అలవరచుకుంటే– మనసులో స్వార్థానికి, ద్వేషానికి తావు ఉండదు. కాలం ఇచ్చే అవకాశాల్ని అందిపుచ్చుకోవాలే తప్ప, సాటివారివి దోచుకోకూడదు. అదే విశ్వహిత కాంక్ష. సర్వ ప్రాణికోటికీ నేను మిత్రుణ్ని అని తెలిసినవాడు శాంతి పొందుతాడు' అని శ్రీకృష్ణ ఉవాచ. 'నాకు వారంతా తెలుసు' అనే అహంభావం కాదు, 'వారందరికీ నేను తెలుసు' అనుకోవడంలోఎంతో సంతోషం ఉంటుంది. నిస్వార్థమైన ప్రేమ గల హృదయ కవాటాలు ఎప్పుడూ తెరుచుకునే ఉంటాయి. అసంఖ్యాక మిత్రుల్ని అవి ఆహ్వానిస్తాయి. నాలుగు మంచి మాటల వల్ల పోయేదేముంది– అహం తప్ప! బాధాతప్త హృదయానికి ఊరట కలిగించేది స్నేహస్పర్శ ఒక్కటే. అది ఆర్ద్రమైన సానుభూతికి స్పష్టమైన సంకేతం. అటువంటి విజయం సాధించినవారికి– ఒక్క అభినందన, మెచ్చుకోలు నిరంతర విజయ పరంపర కలిగిస్తాయి.!శ్రీకృష్ణ పరమాత్మ గోవర్ధన గిరిని తన చిటికెన వేలితో ఎత్తి పట్టుకున్నప్పుడు, అక్కడి జనమంతా నిశ్చింతగా ఆ పర్వతం కిందకు వెళ్లి తలదాచుకున్నారు. అది తమమీద పడుతుందని అనుమానించినవారు బయటే ఉండిపోయి, ఇంద్రుడు సృష్టించిన రాళ్లవాన బారినపడ్డారు. కృష్ణభక్తులకు నమ్మకమే శ్రీరామరక్ష అయింది. విశ్వాసాన్ని మనిషి ఇతరుల నుంచి సాధించుకోగలగాలి. అప్పుడే సంతృప్తి మిగులుతుంది.

# మిస్టరీ మరణాలు గుట్టు తేలేనా


అంతు చిక్కని ఆ నలుగురి మరణాలు

తిరుపతి,

తిరుపతి జిలలా పాకాల అడవిలో బయటపడిన మృతదేహాలు స్థానికంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. పాకాల మండలం గాదంకి టోల్‌ప్లాజా సమీపంలోని అడవిలో 2 మృతదేహాలు లభ్యమైనట్లు–తెలిపారు. అయితే.. మృతదేహాల పక్కనే 2 గోతులు తీసి పూడ్చిన ఆనవాళ్లు ఉన్నట్లు–పేర్కొన్నారు. ఆ రెండు గోతుల్లో చిన్నారుల మృతదేహాలు ఉన్నట్లు– అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులను పాతిపెట్టిన చోట మంగళవారం తవ్వకాలు జరపనున్నట్లు–పోలీసులు వెల్లడించారు. తిరుపతి సమీపంలోని పాకాల అడవిలో ఈనెల 14న మృతదేహాలను పోలీసులు గుర్తించారు. అందులో ఓ మృతదేహం పాండిచ్చేరికి చెందిన కలై సెల్వన్‌దే అని తేలింది. అదే ప్రదేశంలో లభించిన మృతదేహాలను అతడి వదిన జయమాలిని, ఆమె ఇద్దరు కుమార్తెలవని గుర్తించారు. నలుగురి మరణాలను హత్యలుగా పోలీసులు భావిస్తున్నారు. కాగా, మృతురాలు తన భార్య అంటూ.. వెంకటేశన్ అనే వ్యక్తి పోలీసులను ఆశ్రయించాడు. హత్యలకు వివాహేతర సంబంధమే కారణంగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పాకాల అడవిలో బాగా కుళ్లిన స్థితిలో మృతదేహాలు బయటపడ్డాయి. పశువుల కాపర్లు మృతదేహాలను చూసి, పోలీసులకు సమాచారం అందించారు. వారు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అక్కడ ఓ వ్యక్తి మృతదేహం చెట్టుకు వేలాడుతుండగా, పక్కనే వస్త్రం కప్పి ఉన్న మహిళ శవం ఉంది. ఆ పక్కనే మరో రెండు గోతులు తీసి పూడ్చిపెట్టిన ఆనవాళ్లూ కనిపించాయి. అందులో చిన్నారుల మృతదేహాలు ఉండొచ్చని అనుమానిస్తున్నారు. గుంతలు తవ్వేందుకు ఉపయోగించిన పార సమీప చెట్లపొదల్లో లభ్యం అయ్యాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అయితే వారి మరణాలకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

# విమోచనంటేనే పాలకుల్లో వణుకు !

తెలంగాణ విమోచనోత్సవాల నిర్వహణలో ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఎవరికివారు ఇష్టం వచ్చినట్లుగా జరుపుకుంటున్నారు. విమోచనోత్సవంతో లబ్ది పొందాలన్న భావనలో అన్ని రాజకీయ పార్టీలు ఉన్నాయి. ఒక్క కమ్యూనిస్టులు మాత్రమే దీనిపై బలంగా నిలబడ్డారు. అధికారికంగా విమోచనోత్సవం జరపాలని కోరుతున్నారు. అయినా అధికార పార్టీ కాంగ్రెస్ ఇందుకు సుముఖంగా లేదు. కేవలం ప్రజాపాలనతో విమోచన దినోత్సవాన్ని గట్టెక్కించాలని చూస్తోంది. కెసిఆర్ అధికారంలో ఉన్న పదేళు కేవలం సమైక్యతా దినోత్సవం పేరిట ముగించారు. ఇప్పుడు ప్రజాపాలనతో సాగిస్తున్నారు. నిజానికి కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, బిజెపిలు రకరకాలుగా దీనిని నిర్వహిస్తున్నారు. కేవలం ముస్లిం ఓటు బ్యాంక్ కోసం బిజెపి, కమ్యూనిస్టులు మినహా మిగతా పార్టీలు నానా గడ్డీ కరుస్తున్నాయనడానికి విమోచన దినోత్సవాన్ని ఉదాహరణగా తీసుకోవాలి. ఇకపోతే ఏదో రకంగా అటు కేంద్రం ఇటు రాష్ట్రం వేర్వేరుగా... వేర్వేరు పేర్లతో ఉత్సవాలను నిర్వహించడం ఆహ్వానించదగ్గ పరిణామంగా చెప్పుకోవాలి. నిజానికి ఇందులో సిగ్గు పడాల్సిన, భయపడాల్సిన పనిలేదు. నిజాం రాజరికం కనుమరుగు చేస్తూ భారత్‌లో విలీనమైన సెప్టెంబర్ 17న ఉత్సవాలు జరుపుకోవడం నేటివరకు అధికారికం గా జరగలేదు. కేవలం మహారాష్ట్ర, కర్నాటకలో మాత్రమే ఈ ఉత్సవాలు జరిపేవారు. అనూహ్యంగా కేంద్రం విమోచనోత్సవాలు జరపాలని మూడేళ్ల క్రితం నిర్ణయిం తీసుకోవడంతో నాటి తెలంగాణలోని కెసిఆర్ ప్రభుత్వం కూడా దిగిరాక తప్పలేదు. ఈ యేడు యధావిధిగానే బిజెపి తనవంతుగా కార్యక్రమం చేపట్టింది. రాజ్‌నాథ్ సింగ్ ఈయేడు అతిథిగా వస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనా దినోత్సవం పేరిట జండావందనం నిర్వహిస్తోంది. కానీ విమోచనోత్సవాలు అని నిర్వహించడం లేదు. కేంద్రం మాత్రం సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో విమోచనోత్సవాలకు శ్రీకారం చుట్టింది. దీంతో హైదరాబాద్ లో జరిగే ఉత్సవాల్లో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జెండా ఎగురేస్తారని అన్నారు. రాంజీ గోండు త్యాగానికి ప్రతిఫలం, తెలంగాణ విమోచన దినోత్సవంగా బిజెపి గుర్తు చేస్తోంది. ఒకే చెట్టుకు అత్యంత కిరాతకంగా వెయ్యి మంది తెలంగాణ ప్రజలను ఒకేసారి ఉరితీసిన నిర్మల్ వెయ్యి ఉరుల మర్రి ఘాతుకంలో అమరవీరులైన మన పూర్వీకులకు నివాళులు అర్పించనుంది. ఆదివాసుల ఉనికిని ప్రశ్నార్థకంగా మారుస్తున్న నిజాం – రజాకార్లపై, బ్రిటిష్ సైన్యం పై గెరిల్లా యుద్ధం చేసిన మన రాంజీగోండు పోరాట స్ఫూర్తిని స్మరించుకుందాం అంటూ పిలుపునిస్తోంది. తెలంగాణ విమోచన దినోత్సవ ఉత్సవాల్లో పాల్గొందాం, తెలంగాణ చరిత్రను తరువాతి తరానికి అందిద్దాం. అన్న నినాదంతో బిజెపి ఏటా ఉత్సవాలను నిర్వహిస్తోంది. ఈయేడు కూడా పరేడ్ గ్రౌండ్‌లో విమోచనో త్సవాలను రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభిస్తారు. నిజానికి తెలంగాణ విముక్తి కోసం ఎందరో పోరాడారు. ఎందరో మహిళలు తమ మాన,ప్రాణాలను పోగట్టుకున్నారు. రజాకార్ల దాష్టీకానికి ఎందరో బలయ్యారు. సర్వస్వాన్ని త్యాగం చేసిన కొమురం భీం, రాంజీ గోండు, తుర్రేబాజ్ ఖాన్, షోయబుల్లాఖాన్, వందేమాతరం రామచంద్రరావు, నారాయ ణరావ్ పవార్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, దాశరథి సోదరులు, కాళోజీ నారాయణరావు, పీవీ నరసింహారావు వంటి ఎందరో మహానుభావులను స్మరించుకునేందుకు ఇదొక సరైన సమయం. అలాగే ఎందరో పోరాట యోధులను గురించి గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. త్యాగాలను తర్వాతి తరాలకు అందజేసేలా చరిత్రను అందుబాటులోకి తీసుకుని రావాలి. పాఠ్యాంశాలుగా ముద్రించాలి. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని జరుపుకోలేక పోవడానికి పూర్తిగా రాజకీయ దివాళాకోరుతనం తప్ప మరోటి కాదు. ఘనమైన తెలంగాణ చరిత్రను మరుగున పడేసే ప్రయత్నాలు సరికాదు. ఏటా విమోచనోత్సవంపై జోరుగా వాదప్రతివాదనలు, విమర్శలు సాగుతుండేవి. అయినా తెలంగాణలో కూడా విమోచనో త్సవాలకు మోక్షం దక్కలేదు. ఈ ఉత్సవాలు జరపాలంటేనే ఎందుకనో చేశారే తప్ప చరిత్రగా లిఖించలేదు. హైదరాబాద్ సంస్థానంలో అరాచకాన్ని సృష్టించిన ఖాసీం రజ్వీ, లక్షా 50వేల మంది రజాకార్ సైన్యాన్ని ఏర్పాటుచేసి గ్రామాల్లో విధ్వంసం, అరాచకం, దోపిడీ, హత్యాకాండ చేయడం, మహిళలపై అత్యాచారాలు, పురుషులను చంపడం వంటివన్నీ జరిగాయి. దీనిని తెలియచేయడం ఏదో మతానికి వ్యతిరేకం ఎలా అవుతుందో పాలకులు చెప్పాలి. బ్రిటిషర్లు, అంతుకు ముందున్న పాలకులు, దేశ విభజన సమయంలోనూ జరిగాయి. ఇవన్నీ తెలుసుకుంటేనే మన చరిత్ర సంపూర్ణం కాగలదు. చరిత్రను విస్మరించిన జాతి లేదా దేశం ముందడుగేయడం కష్టం. బైరాన్‌పల్లి, పరకాల ఘటనలను ఎలా మరచి పోగలం. బైరాన్‌పల్లి ఘటనకు ఇప్పటికీ అక్కడి బురుజులు సజీవ సాక్ష్యంగా నిలుస్తున్నాయి. వందల మందిని నిలబెట్టి రజాకార్లు పిట్టలను కాల్చినట్లు కాల్చారు. ఆ గ్రామాన్ని లూటీ చేసి తమ వికృతరూపాన్ని ప్రదర్శించారు. వరంగల్ జిల్లాలోని పరకాల ప్రజలు భారతదేశానికి




స్వాతంత్ర్యం వచ్చిందని త్రివర్ణ పతాకాన్ని ఎగరేస్తే నిజాం, రజాకార్లు జీర్ణించుకోలేక హత్యాకాండకు పాల్పడిన చరిత్ర నేటి యువతకు తెలవాల్సిన అవసరం ఉంది. ప్రతి ఒక్కరికీ నిజాం పాలనలోని వాస్తవాలను తెలియజేస్తూ, వారి అరాచక పాలన నుంచి విమోచనం కోసం మన పెద్దలు చేసిన పోరాటాన్ని వివరించాలి. ఆనాటి పోరాటాలను స్మరిస్తూ ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపాల్సి ఉంది. తెలంగాణ విమోచన దినోత్సవం జరపాల్సిన అవసరం గురించి ప్రజలకు తెలియపరచాలి. తెలంగాణచరిత్ర దేశానికి మొత్తంగా తెలియాలి. ఇక్కడ జరిగిన పోరాటల గురించి తెలియాలి. ఏటా ఉత్సవాలు నిర్వహిస్తూ ఈ పోరాటలను ప్రజల్లోకి తీసుకుని పోవాలి. అప్పుడే పోరాటవీరుల త్యాగాలకు గుర్తింపు దక్కుతుంది.

తెలంగాణ పాలకులు విముఖత చూపుతూ వచ్చారు. తెలంగాణకు ముందు విమోచనోత్సవాలకు కూడా అవకాశం లేకుండా పోయింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్రప్రదేశ్ అవతరణ తప్పమరోటి జరిగేది కాదు. భారతదేశం ఆంగ్లేయుల పాలన నుంచి ఆగస్టు 15, 1947న స్వతంత్ర మైనప్పటికీ నాటి హైదరాబాద్ సంస్థానం మాత్రం ఇంకా విముక్తి పొందలేదు. స్వేచ్ఛావాయువులు పీల్చేందుకు దాదాపు 13 నెలలు పట్టింది. ఉక్కు మనిషి, నాటి కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రత్యేకమైన చొరవతీసుకుని హైదరాబాద్‌పై పోలీసు చర్యకు ఉపక్రమించడం ద్వారా హైదరాబాద్ సంస్థా నాన్ని భారత్‌లో విలీనం చేశారు. ఈ కారణంగా నిజాం అరాచక పాలననుంచి ప్రజలకు విమోచన లభించిం ది. నిజానికి రాజకార్ల దాష్టీకం అంతాఇంతా కాదు. దీనిని చరిత్రగతం చేయాల్సి ఉంది. దీనిని మరుగున పడేలా

# కిమ్ తలచుకుంటే పేర్లకు కొదవా?

## ఐస్‌క్రీమ్‌పేరును కడా మార్చేసిన ఘనుడు

**న్యూఢిల్లీ**

రాజు తలచుకుంటే దెబ్బలకు కొదువా..అన్నది సామెత. ఉత్తర కొరియా ఇందుకు అతీతంకాదు. ఎందుకంటే ఇక్కడి నయింత ఏది చెబితే అదే జరుగుతుంది. జరిగి తీరాలి కూడా. ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌కు ఎందుకో ఐస్ క్రీమ్ మీద కోపం వచ్చింది. వెంటనే ఓ నిర్ణయం తీసుకొన్నారు. ఏకంగా దాని పేరునే మార్చేశారు. సాంస్కృతిక నియంత్రణ కోసం ఈ నిర్ణయం తీసుకొన్నట్లు– అక్కడి ప్రభుత్వం చెబుతోంది. అంతేకాదు.. పనిలోపనిగా మరికొన్ని ఫేమస్ పదార్థాల పేర్లను కూడా మార్చేశారు. ప్రపంచవ్యాప్తంగా 'ఐస్‌క్రీమ్' అనేది ఎక్కడికి వెళ్లినా గుర్తుపట్టే పేరు. కానీ, ఉత్తరకొరియా అధినేత మాత్రం ఈ పేరు వల్ల విదేశీ ప్రభావం ప్రజలపై పడుతుందని అనుమానించారు. దీంతో ఉత్తరకొరియా భాషలో 'ఎసుకిమో'గా మార్చేశారు. లేకపోతే ఇయోరియెంబోసెంగిగా పిలవాలని మినహాయింపు ఇచ్చారు. వీటికి 'ఐసు మిఠాయి' అని అర్థం. ఈ విషయాన్ని డెయిలీ ఎన్‌కే పత్రిక పేర్కొంది. దక్షిణ కొరియా, పశ్చిమదేశాల పదాలను దేశ భాష నుంచి తొలగించడమే దీని లక్ష్యంగా వెల్లడించింది. ప్రస్తుతం ఉత్తరకొరియా లోని టూర్ గైడ్లకు వాన్సన్ సహా పలు ప్రదేశాల్లో మూడు నెలల శిక్షణ ప్రారంభించింది. దానిలోభాగంగా విదేశీ పర్యాటకులతో మాట్లాడే సమయంలో కూడా ఎటువంటి ఇంగ్లిష్ పదాలు రాకుండా ఎలా జాగ్రత్త తీసుకోవాలో వెల్లడించారు. అయితే విదేశీ పర్యాటకులతో అలా ఎలా మాట్లాడతామంటూ వారు తలలు పట్టుకొంటున్నారు. కిమ్ చెప్పాక చేయడం మినహా మరో ఆప్షన్ లేకపోవడంతో.. శిక్షణలకు హాజరవుతున్నారు. సాధారణంగా ఆర్కిటిక్, అలాస్కా, కెనడా, గ్రీన్‌ల్యాండ్, సైబీరియాల్లో ఎస్కిమో అనే జాతి ఉందని మనకు తెలుసు. తాజాగా 'ఎసుకిమో' పదం కూడా దానిని పోలి ఉండటంతో గందరగోళం నెలకొంది.మరికొన్ని పదార్థాల పేర్లలో కూడా మార్పులు..ప్రపంచవ్యాప్తంగా సుపరిచితమైన హామ్‌బర్గ్ పేరును కూడా కిమ్ మార్చేశారు. దీనిని డాజిన్–గోగి గియోపాంగ్‌గా పిలవాలని ఆదేశించారు. గ్రౌండ్ బీఫ్‌తో రెండు బ్రెడ్లు అని అర్థం. కారియోకి మెషిన్ల పేరును కూడా ఉత్తరకొరియా నియంత మార్చేశారు. పర్యాటకులు తమ దేశంలో ఉన్నప్పుడు వారు దక్షిణ కొరియా పదాలు వాడకుండా నివారించేందుకు ఈ నిర్ణయం తీసుకొన్నారు. ఇటీవల కంగ్వాన్ ప్రావిన్స్‌లోని బీచ్ వద్ద వాన్సన్ అనే విలాసవంతమైన రిసార్ట్ హబ్‌ను అభివృద్ధి చేశారు. దీని అధికారి ఒకరు మాట్లాడుతూ విదేశీ ప్రభావం నుంచి ఉత్తర కొరియా వాసులను రక్షిస్తూ టూరిజాన్ని ప్రమోట్ చేయడమే దీని లక్ష్యమని పేర్కొన్నారు. గైడ్లకు ఈ శిక్షణ కార్యక్రమం ఆగస్టు 21న మొదలైంది. దీనిని ఆ దేశ వర్కర్స్ పార్టీ క్యాడర్ డిపార్ట్‌మెంట్ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తోంది. వాన్సన్ అంతర్జాతీయ టూరిజమ్ హబ్‌గా మారుతుందని కిమ్ భావిస్తున్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# పాలకులు అధికార దాహం వీడాలి !

దేశంలో దాదాపు ఏడెనిమిదేళ్ల పాటు జిఎస్టీతో వాతలు పెట్టిన మోడీ ప్రభుత్వం ఇప్పుడు, అందులో కొంత తగ్గించి నెక్స్ట్ జనరేషన్ సంస్కరణలు అంటోంది. ఆషాడం సేల్ లాగా తగ్గించి అమ్ముకోవడం అన్నది గుర్తుకు వస్తోంది. నిజానికి జిఎస్టీ ప్రకటించినప్పుడు అతిపెద్ద సంస్కరణగా అభివర్ణించారు. ఇప్పుడేమో రాబోయే తరం కోసం సంస్కరణ అంటున్నారు. ఇంతకాలం నెత్తీనోరు మొత్తుకున్నా జిఎస్టీ తగ్గించలేదు. ఇన్సూరెన్స్‌లపైనా జిఎస్టీ విధించారు. దాదాపు 11 ఏళ్ల తరవాత ఇంకా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ..వారు అలా చేశారని..ఇలా చేశారని విమర్శిస్తూ పాలన సాగించడం సిగ్గుచేటు. జిఎస్టీ తగ్గింపులే కాదు...నిరుద్యోగ సమస్యకు కూడా పరిష్కారం చూపాలి. అలాగే ఉపాధి, ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించాలి. యూరియ కొరతతో రైతులు నానా అగచాట్ల పడుతున్నా, వారు తిరుగుబాటు చేస్తున్నా పట్టించుకోవడం లేదు.

ఇదో హెచ్చరికగా చూడాలి. రైతాంగం పట్ల నిర్లక్ష్యానికి పరాకాష్టగా చూడాలి. ధరలను అదుపు చేయడం, నిరుద్యోగం లేకుండా చూడడం, పండించిన ధాన్యం లేదా వ్యవసాయ ఉత్పత్తులు కొనేలా మార్కెట్ సౌకర్యం కల్పించడం చేయాలి. బంగారం ధరలు పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. అంతర్జాతీయ కారణాలు చూపి తప్పించుకోకుండా ఎందుకిలా పెరుగుతున్నాయో విశ్లేషించాలి. అలాగే రాజకీయ పెత్తనం తగ్గాలి. రాజకీయంగా ఎంపిలు, ఎమ్మెల్యలే జీతభత్యాలు తగ్గాలి. ఒక్కో ఎమ్మెల్యేకు కనీసం 4-5 లక్షల మధ్య నెలవారీ చెల్లింపులు అధికంగా భావించాలి. డబుల్ పెన్షన్లు వెంటనే ఆగాలి. కేంద్రంతో పాటు రాష్ట్రాలు కూడా ఖర్చులు తగ్గించు కోవాలి. ఆస్తులు అమ్ముకోవడం ద్వారా ఆస్తులు సమకూర్చాలన్న భవన సరికాదు. పొరుగుదేశాల్లో ఆందోళనలు కనువిప్పు కావాలి. శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్‌లో ప్రజల తిరుగుబాటుకు కారణాలు తెలుసుకుని మనవద్ద కూడా అలాంటివి జరక్కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. చిన్నదేశాల్లో అస్థిరతకు విదేశీ హస్తం కూడా కారణం ఉండవచ్చు. అయితే ప్రజల్లో అసంతృప్తి, అసహనం గూడుకట్టుకొని ఉండడం వల్లనే తిరుగుబాట్లు




వస్తున్నాయి. ఇలాంటి సందర్భాల్లో విదేశీ శక్తి కూడా తోడవుతుండవచ్చు. ఎందుకంటే ధరలు, అణచివేత, నిరుద్యోగం, రైతుల సమస్యలు ఇత్యాదివన్నీ ప్రజల్లో ఆందోళనకు కారణంగా చూడాలి. ఇందిరాగాంధీ అధికారంలో ఉన్నప్పుడు తన ప్రభుత్వానికి ఇబ్బంది ఏర్పడినప్పుడల్లా విదేశీ హస్తం అని నిందించేవారు. ఇప్పుడు మోడీ కూడా పదేపదే కాంగ్రెస్‌ను బూచిగా చూపి తప్పించుకో జూస్తున్నారు. ప్రభుత్వాలు, వ్యవస్థలలో అవినీతి పెరిగిపోవడం వల్లనే మన దేశం అభివృద్ధి చెందాల్సి నంతగా చెందలేదు. రాజకీయ లాలూచీ, అవినీతి కారణంగా దేశం భ్రష్టు పట్టిపోతోంది. రాజ్యాంగబద్ధ సంస్థలలో కూడా అవినీతి చొరబడటం వల్ల సామాన్యులకు న్యాయం దొరకని దుస్థితి ఏర్పడింది. వివేకానందరెడ్డి హత్య జరిగి ఆరేల్లయినా తేల్చలేక పోయారు. సిబిఐ, ఇడి కేసులు కూడా ఏమీ తేల్చడం లేదు. కాళేశ్వరం,ఇ-కార్ రేసులో అవినీతిని నిగ్గు తేల్చడం లేదు. కేసులే అపరిష్కృ తంగా ఉన్నాయంటే న్యాయ వ్యవస్థపైన, ప్రభుత్వాలపైన ప్రజలకు నమ్మకం ఎలా ఉంటుందన్నది పాలకులు ఆలోచన చేయాలి. నేపాల్‌లో కేవలం ఒక్క కారణంతోనే తిరుగబాటు రాలేదు. ప్రభుత్వంపై ప్రజల్లో అప్పటికే అసంతృప్తి గూడుకట్టుకొని ఉంది. అనేక అంశాలు ఇందుకు తోడయ్యాయి. శ్రీలంకలో కూడా ఆ దేశ అధ్యక్షుడి భవనంపై ప్రజలు దాడి చేసి అధ్యక్షుడి బెడ్ రూంలోనూ, స్నానాల తొట్టిలోనూ కూర్చొని ఫోటోలకు పోజులిచ్చారంటే ప్రభుత్వంపై ఎంత విరక్తి చెందారో అర్థం చేసుకోవచ్చు. ఆ తిరుగు బాట్ల తర్వాత శ్రీలంక, బంగ్లాదేశ్‌లో ప్రభుత్వాలు మారినా ప్రజల జీవితాలు మాత్రం బాగుపడలేదు. గతంలో విప్లవాలన్నీ పాలకులు అవినీతి, అక్రమాలు,నిరంకుశంపైనే వచ్చాయి. మనదవేశంలో రోజువారీ కేసులన్నీ రాజకీయాలకు సంబంధించినవిగానే ఉంటున్నాయి. వాటి చుట్టే కోర్టు తీర్పులు తీరుగుతు న్నాయి. అనేక కేసుల్లో న్యాయం దక్కడం లేదన్న ఆందోళన ప్రజల్లో ఉంది. ఇవన్నీ కూడా మననం చేయాలి. సమీక్షించాలి. అందువల్ల న్యాయ వ్యవస్థపైనా ఇక్కడి ప్రజలు విశ్వాసం కోల్పోకుండా భరోసా నింపాలి. కొంతకాలంగా శ్రీలంక, నేపాల్..బంగ్లాదేశ్ దేశాలలో చోటుచేసుకున్న ప్రజల ధర్మాగ్రహం నుంచి మన పాలకులు, రాజ్యాంగ వ్యవస్థల అధిపతులు నేర్చుకోవాల్సిన పాఠాలు అనేకం ఉన్నాయి. మన దేశం భిన్న జాతులు, భిన్న మతాలు, భిన్న సంస్కృతులు, భిన్న భాషల సమాహారం కనుక ఆ చిన్న దేశాలలో వలే తిరుగుబాట్లు చేయరని నమ్మరాదు. రైతుల ఉద్యమాన్ని తక్కువగా చూడరాదు. ఇందిరాగాంధీ వంటి శక్తిమంతమైన నేత కూడా ప్రజాగ్రహానికి గురికాక తప్పలేదు. ఎందుకంటే కేంద్ర రాష్ట్రాల్లో విపరీతమైన అవినీతి పెరిగింది. లంచగొండి తనం వేళ్లూనుకుపోయింది. ఏపనికీ లంచం లేనిదే ఫైలు కదలడం లేదు. రాజకీయ నేతలు విలాసాలకు అలవాటు పడ్డారు. అందుకే ప్రజలు పాలకులపై ప్రజలు విశ్వాసం కోల్పోతు న్నారు. ఆయా వ్యవస్థలపై ప్రజల్లో అసంతృప్తి గూడుకట్టుకుంటోంది.అధికారం లక్ష్యంగా సంక్షేమం పేరిట హద్దుమీరి ప్రజా ధనాన్ని పంచి పెట్టడంపై పన్ను చెల్లింపుదారులు ఆగ్రహంగా ఉన్నారు. ప్రజలకు అవసర మైన మౌలిక సదుపాయాలు కల్పించకుండా ప్రజలను సోమరులుగా మార్చే పథకాలను ప్రవేశపెట్టే అధికారం రాజకీయ నాయకులకు లేదు. ప్రజాధనానికి కాపలా ఉండి కేర్‌టేకర్‌గా పనిచేయాల్సిన వారు విచ్చలవిడిగా ఖర్చు పెడుతున్నారు. సామాన్యులకు న్యాయం ఎండమావిగా మారుతోంది. అధికార దుర్విని యోగం హద్దుమీరుతోంది. ఈ పరిస్థితిని చక్కదిద్దాల్సిన బాధ్యత అటు పాలకులు, ఇటు రాజ్యాంగ సంస్థల అధిపతులపై ఉంది. న్యాయాధికారులు, న్యాయమూర్తులు ఈ వాస్తవాన్ని గుర్తించి బాధితులకు సత్వర న్యాయం అందిస్తే ప్రజల్లో విశ్వాసం పెరుగుతంది. అలాగే రాజకీయా నాయకులు తమ అతిని వదులుకుని ప్రజలకోసం, దేశం కోసం పనిచేయడం అలవాటు చేసుకోవాలి. లేకుంటే ప్రజాగ్రహం తప్పదు.

# రజాకార్లకు ఎదిరించి పోరాడిన గ్రామం గుండ్రాంపల్లి




## తెలంగాణ సాయుధ పోరాటం గుండ్రాంపల్లి పై అక్షర కలం ప్రత్యేక కథనం

**చిట్యాల : అక్షర కలం ప్రతినిధి**

1947 ఆగస్టు 15 న భారతదేశానికి బ్రిటిష్ బానిస సంకెళ్ల నుంచి స్వేచ్ఛ వాయువును పీల్చిన రోజు కానీ తెలంగాణ ప్రాంతంలో ఉన్న ప్రజలకు మాత్రం విముక్తి కలగలేదు తెలంగాణ ప్రాంతంలోని నిజాం నిరంకుశ పాలనలో భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ ప్రాంతం పోరాటం చేస్తుంది. 1940 నుండి 1951 వరకు తెలంగాణ సాయుధ పోరాటం నిర్విరామంగా సాగింది. ఈ సాయుధ పోరాటంలో నల్గొండ జిల్లా లోని చిట్యాల మండల పరిధిలో ఉన్న గుండ్రాం పల్లి గ్రామానికి తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానం ఉంది. నిజాం నిరంకుశ పాలనను ధైర్యంగా ఎదిరించిన గ్రామాలలో గుండ్రంపల్లి ఒకటి. 1948 వ సంవత్సరంలో నల్లగొండ జిల్లాలో రజాకార్ల ఆగడాలు మితిమీరి పోయాయి. ఈ తరుణంలో రజాకార్ల నాయకుడు కాశీం రిజ్వీ అనుచరుడైన మక్బూల్ అలీ సూర్యాపేట జిల్లా వర్ధమానుకోట నుండి గుండ్రంపల్లి వలస వచ్చి గ్రామంలో స్థిరనివాసం ఏర్పరచుకున్నాడు. మక్బూల్ అలీ ఆనాటి మజ్లిస్ సంస్థలో చేరి రజాకారుల దళ నాయకుడిగా ఎదిగాడు. చిట్యాల మండలంలోని 50 మందితో రజాకారుల సైన్యాన్ని ఏర్పరచుకొని అరాచకాలకు తెగబడ్డాడు. నల్లగొండ జిల్లాలోని చిట్యాల, పెద్ద కాపర్తి, చిన్న కాపర్తి, పలివెల, ఏపూర్, సుంకనపల్లి, రెడ్డిబావి గ్రామాలలో రజాకారుల తో అరాచకాలను తీవ్రతరం చేశాడు పలు గ్రామాలలో ఇండ్లలోకి చొరబడి దోచుకోవడం , ఎదురు తిరిగిన వాడిని కర్కశంగా నరికి చంపేయడం వంటి దురాగతాలకు పాల్పడ్డాడు. ఈ అరాచకాలు ఎంతవరకు మితిమీరాయంటే ఇద్దరు గర్భిణులను చంపి పునాదిలో పాతిపెట్టే వంటి దుశ్చర్యలకు పాల్పడ్డాడు అతని అరాచకాలు దారుణంగా తయారయ్యాయి. మక్బూల్ అలీ అరాచకాలకు వ్యతిరేకంగా గుండ్రంపల్లి లోని యువకులు కమ్యూనిస్టు పార్టీ తో కలసి అతనిపై కాల్పులు జరపగా మక్బుల్ అలీ భార్య, కూతురు చనిపోయారు. భార్య, కూతురు చనిపోవడం తో మక్బూల్ అలీ రజాకారుల సైన్యాన్ని పెంచుకొని గుండ్రంపల్లి పరిసర ప్రాంతాలలో ఉన్న గ్రామాలలో అతని ఆగడాలకు అంతులేకుండా పోయింది. ఎదురొచ్చిన 350 మంది నిర్దాక్షిణ్యంగా చంపి గుండ్రంపల్లి బావిలో వేశాడు. ఆడవాళ్లపై అత్యాచారాలు చేసి చంపేయడం వంటి దుశ్చర్యలకు పాల్పడ్డాడు. ఈ అరాచకాలు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గుండ్రంపల్లి మరియు పరిసర గ్రామాలలో ఉన్న యువకులు నారాయణపురం మండలంలోని పుట్టపాక గ్రామంలో ఉన్న రజాకారుల స్థావరాలపై దాడి రజాకార్లను చంపేశారు. ఈ ఘటనతో తెలంగాణ వ్యాప్తంగా సాయిధ రైతంగా పోరాటం ఉవ్వెత్తున ఎగిసి పడింది. కమ్యూనిస్టు పార్టీ చేసే ఎదురు దాడులకు తట్టుకోలేక 1949 జూలై 19న గ్రామాన్ని విడిచి మక్బూల్ అలీ పారిపోయాడు. అదే తరుణంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ పాలిస్తున్న నిజాం రాజ్యంపై (ఆపరేషన్ పోలో) పోలీస్ చర్యకు పూనుకున్నాడు ఈ పోలీస్ చర్య 1949 సెప్టెంబర్ 12న మొదలైంది. 5 రోజులపాటు నిర్విదామంగా రజాకారులకు భారత సైనిక దళాలకు మధ్య యుద్ధం ఉధృతం కావడంతో ఆఖరి నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ సెప్టెంబర్ 17న భారత మిలిటరీ దళాలకు లొంగిపోయి హైదరాబాద్ రాజ్యాన్ని ఇండియన్ యూనియన్ లో కలుపుతున్నట్టు రేడియో లో ప్రకటించాడు. ఈ ప్రకటనతో హైదరాబాద్ రాష్ట్రం నిజాం బానిస సంఖ్యల నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చింది. 1992లో రజాకారుల చేతిలో చనిపోయిన అమరవీరులను చంపిన బావి దగ్గర వారికి గుర్తుగా స్మారక స్థూపాన్ని నిర్మించారు. ప్రతి ఏడాది సెప్టెంబర్ 17న అమరులైన అమరవీరులకు నివాళులు అర్పించి గుర్తు చేసుకుంటున్నాం. ఈ సందర్భంగా ప్రతి ఏడాది కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అమరవీరుల స్మారక దినోత్సవాలు జరుపుతున్నారు. ఈ అమరవీరులను త్యాగం మరువలేనిదని గుర్తుంచుకోవాలి.








# ఉసిరికాయలపల్లిలో సమస్యలపై సిపిఎం సర్వే..

### -కార్యదర్శికి వినతి అందజేస్తున్న సీపీఐ(ఎం), బీఆర్ఎస్ నాయకులు

### -పల్లెలలో పారిశుధ్య లోపంజాతరకు ప్రత్యేక నిధులు కేటాయించాలి

**అక్షర కలం/ కారేపల్లి:**

కారేపల్లి : పల్లెలో పారిశుధ్యం లోపించిన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ(ఎం) వైరా డివిజన్ సభ్యులు ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్ బానోత్ బన్సీలాల్ అన్నారు. మంగళవారం ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీలో సీపీఐ(ఎం) సర్వే నిర్వహించింది. బురద మయంగా మారిన అంతర్గత రహదారులతో అవస్థలు పడుతున్నారని, సైడ్ డ్రైనేజీలు లేక రోడ్లపైనే నీళ్లు నిలిచి దోమలకు నిలయాలుగా మారాయన్నారు. దసరా వస్తున్న సందర్భంగా లక్షలాది మంది కోటమైసమ్మ జాతరకు వస్తారని, ఆ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టటానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో బీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారిచేయాలని, వీధి లైట్లు ఏర్పాటు చేయాలని, జాతరకు ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలని, కోటమైసమ్మ ఆర్చీ నుండి సీతారాంపురం వరకు రోడ్డు ఇరువైపుల తుప్పలు, చెట్లు తొలగించాలని కోరుతూ కార్యదర్శి బీ.నిరంజన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సర్వేకు బీఆర్ఎస్ గ్రామశాఖ సంఘీభావం ప్రకటించి సర్వేలో పాల్గన్నారు. ఈకార్యక్రమంలో దాసరి మల్లయ్య, తేజావత్ చందర్, దాసరి సైదులు, పచ్చిపాల నరసయ్య, బానోత్ నాగేంద్రబాబు, టిఆర్ఎస్ నాయకులు జాల సాంబ, బోడ వీరాలాల్, పఅథ్వి, బాలు తదితరులు పాల్గొన్నారు.



# ముందుడి నడిపిస్తున్న మహిళలు

### అభివృద్ధిలో వారిదే అగ్రభాగం

### మహిళా సాధికార కమిటీ ఛైర్‌పర్సన్ పురందేశ్వరి

**తిరుపతి,**

మహిళలు అభివృద్ధిని ముందుండి నడిపిస్తున్నారని భాజపా ఎంపీ, పార్లమెంట్ మహిళా సాధికార కమిటీ- ఛైర్‌పర్సన్ పురందేశ్వరి అన్నారు.ప్రతిరంగంలోనూ వారు నిర్ణయాత్మక పాత్రపోషిస్తున్నారని అన్నారు. వారు ఏరంగంలోనైనా రాణించగలరని నిరూపిస్తున్నారని అన్నారు. తిరుపతిలో నిర్వహిస్తున్న మహిళా సాధికార కమిటీల జాతీయ సదస్సులో ఆమె ప్రసంగించారు. మారుతున్న సమాజానికి ఈ సమావేశం ఓ నిదర్శనంగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళలకు సమ న్యాయం, గౌరవ జీవితం ఇచ్చేందుకు ఇలాంటివి ఉపయోగపడతాయని తెలిపారు. వికసిత్ భారత్-2047 సాధనలో మహిళలు ముందుండి నడిపించాలి. విద్య, వైద్యం, పరిపాలన, వ్యాపార రంగాల్లో రాణించాలి. వృద్ధిలో భాగం కావడం కాదు.. ముందుండి నడిపించాలి. ఆశా కార్యకర్తల నుంచి ఐఏఎస్ వరకు మహిళల సంఖ్య పెరుగుతూ ఉంది. వర్క్ ఫోర్స్‌లో వారి సంఖ్య వృద్ధి చెందుతోంది. వారిని వ్యాపార రంగంలో ప్రోత్సహించేందుకు 70 కేంద్ర, 400 రాష్ట్ర పథకాలు ఉన్నాయి. ప్రస్తుత భారత్ ఆర్థిక వృద్ధిలో మహిళలు కీలక భూమిక పోషిస్తున్నారు. ప్రభుత్వ పథకాలు వారి వృద్ధికి ఉపయోగపడేలా మనందరం కృషి చేయాలి. ఇక్కడ నేర్చుకున్న అంశాలను మీ రాష్ట్రాల్లో అమలు చేయాలి. స్వయం సహాయక సంఘాలు, ప్రజాప్రతినిధులు ఆయా అంశాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. ప్రతి బాలిక గొప్ప కలలు కనేలా, ప్రతి మహిళా వర్క్‌ఫోర్స్‌లో రాణించేలా కలిసి పనిచేద్దామని పురందేశ్వరి అన్నారు.

# యూరియా వాడకం తగ్గించండి

### క్యాన్సర్‌కు అదే ప్రధాన కారణం

### యూరియా తగ్గిస్తే 800 నగదు ప్రోత్సాహకం

### కలెక్టర్ల సదస్సులో సిఎం చంద్రబాబు ప్రకటన

**అమరావతి,**

ఏపీ సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది నుంచి యూరియా వాడకం తగ్గించే రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. తగ్గించే ప్రతి కట్టకు రూ.800 నేరుగా రైతుకు అందిస్తామని చెప్పారు. రైతు నష్టపోకూడదు, ప్రజారోగ్యం బాగుండాలని పేర్కొన్నారు. కలెక్టర్ల సదస్సులో వ్యవసాయ రంగంపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. యూరియా ఎక్కువ వాడటం వల్ల క్యాన్సర్ వస్తుంది. దీని వాడకంపై రైతుల్లో చైతన్యం తీసుకురావాలి. ఏపీలో క్యాన్సర్ టాప్-5 రోగాల జాబితాలో ఉంది. వాడకం ఇలాగే కొనసాగితే క్యాన్సర్‌లో నంబర్-1కి వెళ్లిపోతాం. వచ్చే ఏడాది నుంచి ఎంతవరకు అవసరమో అంతే వినియోగించాలి. మైక్రో న్యూట్రియంట్స్ సప్లిమెంట్స్ కింద ఇవ్వాలి. యూరియా ఎక్కువ వాడితే ఎక్కువ పంట వస్తుందనుకోవడం సరికాదు. దీని అతివాడకంపై పంజాబ్‌ను కేస్ స్టడీగా చూడాలని చంద్రబాబు తెలిపారు. యూరియా వాడితే అధిక దిగుబడి వస్తుందనడం కరెక్ట్ కాదు అన్నారు. దీనికి పంజాబ్‌ను కేసు స్టడీగా తీసుకోవాలని సూచించారు. యూరియాను అవసరం మేరకే వాడాలని తెలిపారు. అయితే, రైతులు వచ్చే ఏడాది నుంచి యూరియా వాడకాన్ని తగ్గిస్తే, ఆ మేరకు ప్రోత్సాహం ఇస్తామని చెప్పుకొచ్చారు. కాగా, ప్రస్తుతం వాడుతున్న యూరియాను తగ్గించే ప్రతి కట్టకు రూ. 800 నేరుగా రైతులకు అందజేస్తామని వెల్లడించారు. మన రైతులు ఎక్కువ ఎరువులు వాడుతున్నారు, దాని వల్ల మిరప పంటను చైనా తిప్పి పంపించిందన్నారు. అలాగే, కొన్ని యూరప్ దేశాలు కూడా మన ఉత్పత్తులపై ధరలను తగ్గిస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలియజేశారు. ప్రజారోగ్యం దృష్ట్యా పంటల్లో యూరియా వినియోగం తగ్గిస్తే మంచిదని చంద్రబాబు అన్నారు. యూరియా వినియోగం తగ్గించే రైతులకు ప్రోత్సాహకాలు అందజేస్తామన్నారు. ఇప్పటికే, ఏపీ క్యాన్సర్‌లో టాప్ 5 స్థానంలో ఉంది.. ఇలాగే, కొనసాగితే క్యాన్సర్‌లో ప్రథమస్థానంలోకి వెళ్తామన్నారు. త్వరలోనే దానికి సంబంధించిన విధి విధానాలను ప్రకటిస్తామన్నారు. పీఎం ప్రణామ్ కింద రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చే సబ్సిడీని రైతులకే ఇచ్చేద్దాం.. ఇక, యూరియా కొరత లేదు.. అవసరమైతే డోర్ డెలివరీ చేద్దామన్నారు. నియోజకవర్గానికో యానిమల్ హాస్టల్ నిర్మాణం చేపట్టాలని సూచించారు. అర్బన్ నియోజక వర్గాలను మినహాయించి 157 నియోజకవర్గాల్లో యానిమల్ హాస్టళ్ల నిర్మాణం చేపట్టాలి అన్నారు. అలాగే, గోశాలల నిర్మాణం వల్ల పశు సంపద రాష్ట్రానికి రిటన్ గిఫ్ట్ ఇస్తోంది.. జీఎస్డీపీ వృద్ధిలో లైవ్ స్టాక్ పాత్ర కీలకం కానుంది. పాడి పరిశ్రమ అనేది చక్కటి ఆదాయ మార్గంగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



## పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అలీ జంప్

### ప్రెజెంటేషన్ కార్యక్రమానికి దూరం



ఆసియా కప్ 2025లో బిగ్ మ్యాచ్‌లో, భారత జట్టు పాకిస్తాన్‌ను 7 వికెట్ల తేడాతో ఓడించి ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ జరగక ముందు ఎంత హీట్ పుట్టించిందో జరుగతున్న టైంలో అదే హీట్ కొనసాగింది. మ్యాచ్ తర్వాత కెప్టెన్‌ల ప్రవర్తన గురించి కూడా అంతే చర్చ జరిగింది. భారత్‌తో ఓడిపోయిన తర్వాత పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆగా కళ్ళు మూసుకుని కనిపించాడు. ప్రజంటేషన్ కార్యక్రమానికి ముందే అక్కడి నుంచి పారిపోయాడు.మ్యాచ్ ఓడిపోయిన తర్వాత, సాధారణంగా ఓడిపోయిన జట్టు కెప్టెన్ పోస్ట్-మ్యాచ్ ప్రెజెంటేషన్‌కు వస్తాడు, కానీ సల్మాన్ అలీ ఆగా దీనిని పూర్తిగా విస్మరించాడు. అతను ఓటమిని తట్టుకోలేక బ్రాడ్‌కాస్టర్‌లకు ఇంటర్వ్యూ ఇవ్వడానికి కూడా సిద్ధంగా లేడని చెబుతున్నారు. అతని గైర్హాజరు సోషల్ మీడియాలో చాలా ప్రశ్నలను లేవనెత్తింది. ట్రోలింగ్ నడుస్తోంది. మ్యాచ్‌కు ముందు, తరువాత, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, పాకిస్తాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆగా మధ్య



చేతులు కలుపుకునే దృశ్యం కూడా కనిపించలేదు. టాస్ తర్వాత కూడా ఇద్దరి మధ్య దూరం. మ్యాచ్ ముగిసిన తర్వాత కూడా సూర్యకుమార్ యాదవ్ నేరుగా డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్ళాడు.ఈ మ్యాచ్‌లో భారత్ విజయంలో అసలు హీరో కుల్దీప్ యాదవ్. అతను తన స్పిన్ బౌలింగ్‌తో పాకిస్తాన్ బ్యాటింగ్‌ను దెబ్బతీశాడు. కుల్దీప్ మాట్లాడుతూ, బ్యాట్స్‌మన్ ఎంత సెట్ అయినా సరే తాను వేసిన మొదటి బంతినే వికెట్ తీసే బంతిగా మార్చడమే తన వ్యూహమని చెప్పాడు. కొన్నిసార్లు తన బౌలింగ్‌లో ఎక్కువ మార్పులు చేస్తానని, కానీ తన దృష్టి ఎల్లప్పుడూ బ్యాట్స్‌మన్ పరిస్థితిని అర్థం చేసుకోవడం, తదనుగుణంగా బంతిని వేయడంపై ఉంటుందని అతను తెలిపాడు. కుల్దీప్‌ను అద్భుత ప్రదర్శనకు "మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్"గా ఎంపిక చేశారు.భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ విజయం సాధించిన తర్వాత భావోద్వేగ ప్రకటన చేశాడు. ఈ విజయాన్ని భారత సాయుధ దళాలకు అంకితం చేస్తూ అమరులైన సైనికుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశాడు. దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పించిన వీర సైనికుల పేరిట ఈ విజయమని సూర్యకుమార్ అన్నారు.

## ఈ విజయం భారత్ సైన్యానికి అంకితం

### టీమిండియా

### కెప్టెన్ సూర్య కుమార్ ప్రకటన

దుబాయ్‌లో జరిగిన ఆసియా కప్ 2025 మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై చిరస్మరణీయ విజయాన్ని సాధించింది. ఈ విజయం పై టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సంతృప్తిని వ్యక్తం చేశాడు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో బాధితులు, కుటుంబాలకు ఆయన నివాళులర్పించారు. భారత సాయుధ దళాలకు సంఘీభావం తెలిపారు. పాకిస్తాన్‌పై సాధించిన విజయాన్ని భారత్ ఆర్మీ ధైర్యసాహసాలకు అంకితం చేశారు. జట్టు ప్రదర్శన వారికి గర్వకారణంగా ఉంటుందని



ఆకాంక్షించారు. "ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను. సరైన సందర్భం, సమయాన్ని వెచ్చించి, పహల్గామ్ ఉగ్రవాద దాడి బాధితుల కుటుంబాలకు మేము అండగా నిలుస్తాము."మేము మా సంఘీభావాన్ని తెలియజేస్తున్నాం. చాలా ధైర్యసాహసాలు ప్రదర్శించిన మా సాయుధ దళాలన్నింటికీ ఈ విజయాన్ని అంకితం చేయాలనుకుంటున్నాము. "వారు మనందరికీ స్ఫూర్తినిస్తూనే ఉంటారని ఆశిస్తున్నాను. వారి ఆనందం కోసం మాకు అవకాశం దొరికినప్పుడల్లా మైదానంలో అలరిస్తూనే ఉంటాం" అని భారత కెప్టెన్ సూర్యకుమార్ కామెంట్స్ చేశాడు.సూర్యకుమార్ విజయాన్ని ప్రతిబింబిస్తూ, ఈ గెలుపు దేశానికి " సంపూర్ణమైన రిటర్న్ గిఫ్ట్"గా అభివర్ణించాడు.పాకిస్తాన్‌పై ఆధిపత్యం చెలాయించిన భారత కెప్టెన్ జట్టును అద్భుతంగా



నడిపించాడు. సూర్యకుమార్ 37 బంతుల్లో అజేయంగా 47 పరుగులు చేసి, ఏడు వికెట్లు చేతిలో ఉండగా కేవలం 15.5 ఓవర్లలో 128 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి భారత్‌లో స్ఫూర్తిని నింపాడు. ప్రత్యర్థి ఎవరనేది సంబంధం లేకుండా, జట్టు కోసం ప్రతి మ్యాచ్‌ను గెలిచేలా సిద్ధంగా ఉండటం, ఫోకస్డ్‌గా స్థిరంగా ఉండటమే తమ ప్రాముఖ్యత అని భారత కెప్టెన్ నొక్కి చెప్పాడు.స్పిన్నర్ల పాత్రను హైలైట్ చేస్తూ, మిడిల్ ఓవర్లలో వారి చేసే పని ఆటకు టోన్‌ను మార్చేస్తుందని అన్నాడు. కుల్దీప్ యాదవ్ గేమ్ ప్లాన్‌కు కట్టుబడి ఉండటం వల్లే అద్భుతం చేయగలిగాడని ప్రశంసించాడు. భారత స్పిన్ త్రయం - కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి అద్భుతమైన స్పెల్‌తో పాకిస్తాన్ బ్యాటింగ్ లైనప్‌ను ఛేదించారు. వారిని 20 ఓవర్లలో 127/9కి పరిమిత చేశారు. స్వల్ప లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో అభిషేక్ శర్మ భారత్‌కు మంచి ఆరంభాన్ని అందించాడు.బౌండరీలు, సిక్సరలుతో విరుచుకుపడ్డాడు. ఓ దశలో టాప్-ఆర్డర్ వికెట్లు పడిపోయిన తర్వాత కూడా, సూర్యకుమార్ యాదవ్ తిలక్ వర్మ మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పి భారత్‌ను సులభంగా విజయం దిశగా నడిపించారు. ఈ విజయం మైదానంలో విజయం కంటే ఎక్కువ. ఆపరేషన్ సిందూర్ తర్వాత రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో వచ్చిన ఈ విజయం మెన్ ఇన్ బ్లూకు మరింత స్పెషల్ గా చెప్పవచ్చు. భారత్‌పై భారీ స్కోరు నమోదు చేయాలనే టార్గెట్‌తో పాకిస్తాన్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. కానీ వారి టాప్ ఆర్డర్ తడబడింది, మొదటి రెండు ఓవర్లలోనే రెండు వికెట్లు పడిపోయాయి. భారత్ బౌలింగ్ యూనిట్ మరోసారి ఆధిపత్యం చెలాయించింది. వికెట్లు తీస్తూ, డాట్ బాల్స్ వేస్తూ పాకిస్తాన్‌ను ఎక్కువ టైం సైలెంట్‌గానే ఉంచింది. స్పిన్నర్లు అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ అద్భుతంగా బౌలింగ్ చేశారు. ఎక్కువ పరుగులు ఇవ్వకుండా క్రమం తప్పకుండా వికెట్లు తీసుకున్నారు. సైమ్ అయూబ్ చేతిలో మూడు వికెట్లు కోల్పోయినప్పటికీ భారత్ తన లక్ష్యాన్ని ఈజీగానే ఛేదించింది. తొలి బంతి నుంచే పాకిస్తాన్ బౌలర్లపై భారత్ బ్యాటర్లు ఆధిపత్యం ప్రదర్శించారు. మొత్తానికి మ్యాచ్‌లో అన్ని విభాగాల్లో పాకిస్తాన్‌పై భారత్ పై చేయిసాధించింది.



## ఐసీసీ మ్యాచ్ రిఫరీని టార్గెట్ చేసిన పీసీబీ

ఆసియా కప్ 2025లో భారత్-పాకిస్థాన్ మ్యాచ్ తర్వాత చోటుచేసుకున్న నో-హ్యాండ్ షేక్ వివాదంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తీవ్రంగా స్పందించింది. మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్‌ను ఆసియా కప్ 2025 మ్యాచ్ రిఫరీల ప్యానెల్ నుండి తొలగించాలని డిమాండ్ చేసింది. దుబాయ్‌లో జరిగిన మ్యాచ్‌లో భారత్, పాక్‌ను ఓడించిన తర్వాత భారత ఆటగాళ్లు హ్యాండ్ షేక్ చేయకుండా వెళ్లిపోయారు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, శివమ్ దూబే విక్టరీ తర్వాత నేరుగా మైదానం నుంచి బయటకు వెళ్లిపోయారు.భారత జట్టుపై ఫిర్యాదు చేసిన పీసీబీ, ఇప్పుడు మ్యాచ్ రిఫరీపై కూడా చర్యలకు దిగింది. "ఐసీసీ కోడ్ ఆఫ్ కండక్ట్, స్పిరిట్ ఆఫ్ క్రికెట్‌కు సంబంధించిన ఎంసీసీ చట్టాలను ఉల్లంఘించారని ఆరోపిస్తూ మ్యాచ్ రిఫరీపై ఐసీసీకి పీసీబీ ఫిర్యాదు చేసింది. ఆసియా కప్ నుండి మ్యాచ్ రిఫరీని తక్షణమే తొలగించాలని పీసీబీ డిమాండ్ చేసింది" అని పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ క్రిక్‌బజ్ ద్వారా ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు. అండీ పైక్రాఫ్ట్‌ను తొలగించాలని డిమాండ్ చేయడానికి కారణం, టాస్



సందర్భంగా మ్యాచ్ రిఫరీ పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అఘాను భారత కెప్టెన్ సూర్యకుమార్‌తో షేక్ హ్యాండ్ చేయవద్దని కోరారని ఆరోపణలు రావడమే. ఈ ప్రవర్తనపై పీసీబీ ఆగ్రహం వ్యక్తం చేసింది. "భారత ఆటగాళ్లు షేక్ హ్యాండ్ చేయకపోవడంపై జట్టు మేనేజర్ నవీద్ చీమా తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఇది క్రీడా స్ఫూర్తికి విరుద్ధమని భావించారు. దీనికి నిరసనగా మేము మా కెప్టెన్‌ను మ్యాచ్ తర్వాత జరిగే కార్యక్రమానికి పంపించలేదు" అని పీటీఐ నివేదించిన పీసీబీ ప్రకటనలో పేర్కొంది. టాస్ సందర్భంగా పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అఘా బ్యాటింగ్ ఎంచుకున్న





తర్వాత సూర్యకుమార్ అతనితో కరచాలనం చేయలేదు. పాకిస్థాన్ జట్టు షాహీన్ షా అఫ్రిది చివరిలో మెరుపులు మెరిపించిన తర్వాత కేవలం 127/9 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత్ ఏడు వికెట్లు, 25 బంతులు మిగిలి ఉండగానే 128 పరుగుల లక్ష్యాన్ని సులభంగా ఛేదించింది. సూర్య కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడి 37 బంతుల్లో అజేయంగా 47 పరుగులు చేసి, చివరిలో సిక్స్ కొట్టాడు. దీని తర్వాత అతను, దూబే నేరుగా డ్రెస్సింగ్ రూమ్‌కు వెళ్లిపోయారు. పాకిస్థాన్ జట్టుతో కరచాలనం చేయలేదు.



# సరూర్ నగర్ వాలీబాల్ అకాడమీ క్రీడాకారుడు ఈశ్వర ప్రసాద్ రోడ్డు ప్రమాదంలో మృతి:



**హైదరాబాద్: సెప్టెంబరు 16, ( అక్షర కలం):**

మంచిర్యాలకు చెందిన ఈశ్వర ప్రసాద్ వాలీబాల్ క్రీడాకారుడు. గత రెండు నెలల క్రితం సరూర్ నగర్ వాలీబాల్ అకాడమీ కి ఎంపికైనాడు. అయితే శుక్రవారం నాడు పిత్రు అమావాస్య సందర్భంగా పెద్దలకు బియ్యం ఇవ్వాలని ఈశ్వర్ ప్రసాద్ తన కోచ్ మరియు పరిపాలన అధికారి అనుమతి తీసుకొని తన సొంత ఊరికి బయలు దేరినట్లు అధికారులు సమాచారం. గ్రామానికి వెళ్లిన తరువాత కూడా తన కోచ్ కి సమాచారం ఇచ్చినట్లు కూడా అధికారుల సమాచారం. తన సమీప బంధువు బైక్ పై ఈశ్వర్ ప్రసాద్ ప్రయాణం చేస్తుండగా ప్రమాద వశాత్తు మరణించినట్లు తెలిసింది. మంచి భవిష్యత్తు కలిగిన వాలీబాల్ క్రీడాకారుడి మరణం పట్ల స్పోర్ట్స్ అథారిటీ విచారం వ్యకం చేసింది. ఏంతో భవిష్యత్తు ఉన్న యువ వాలీబాల్ క్రీడాకారుడు ఈశ్వర్ ప్రసాద్ బైక్ ప్రమాదంలో మృతిచెందడం చాలా భాదాకరం.

# పారా బ్యాట్మింటన్ క్రీడాకారిణి షేక్ అస్మా రూహి ని శాలువా తో అభినందించిన శాట్స్ ఎమ్.డి సోనీ బాలాదేవి:



**హైదరాబాద్: సెప్టెంబర్ 16,( అక్షర కలం):**

ఇటివలె ఉత్తర్ ప్రదేశ్ లోని లక్నో లో జరిగిన 2వ జూనియర్ యూత్ నేషనల్ పారా బ్యాడ్మింటన్ డబుల్స్ టోర్నీలో తెలంగాణ రాష్ట్రం తరపున పోరాడి తృతీయ స్థానం సాధించింది. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు చంద్రగిరి సత్యనారాయణ, సి. హేచ్ రమేశ్ ల కోఆర్డినేషన్ లో షేక్ అస్మా రూహి తన కుటుంబ సభ్యులు కలసి తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఎమ్. డి. సోనీ బాలాదేవి ని మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సోనీ బాలాదేవి షేక్ అస్మా రూహి కి శాలువా తో సన్మానించి అభినందించారు. ఈ క్రీడలలో భాగా రాణించి మరిన్ని ఉన్నత విజయాలు అందుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు తల్లీ రహాముున్న, తండ్రి మీరా సాహేబ్, ఆసిఫ్,మోటివేటర్ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణుల ఆపద బాంధవ్యుడు యలమందల జగదీష్

## మాదారపు నరసమ్మ కుటుంబానికి నిత్యవసర సరుకులు, ఆర్థిక సాయం అందజేత

**అక్షర కలం/ తల్లాడ:**



తల్లాడ: ఆపద సమయంలో ఆదుకున్న వారే నిజమైన ఆత్మీయులు అన్నారు మహానుభావులు. తల్లాడ గ్రామానికి చెందిన మాదారపు సైదులు ప్రమాదంలో మరణించడం, ఆయనకు భార్య, నలుగురు కుమార్తెలు ఉండడంతో విషయం తెలుసుకున్న నాయి బ్రాహ్మణుల సంక్షేమ సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు తన వంతు సహాయంగా మంగళవారం 3 వేల రూపాయల నిత్యవసర సరుకులు, 2 వేల రూపాయల ఆర్థికసాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా యలమందల జగదీష్ మాట్లాడుతూ.. ప్రతి మనిషి సహాయం చేసే గుణం కలిగి ఉండాలని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం దైవ లక్షణం అన్నారు. ఆపదలో ఉన్న ఆ కుటుంబానికి తన వంతుగా సహాయం అందించడం జరిగిందన్నారు. ఇలానే మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరు స్పందిస్తే ఆ కుటుంబానికి కొంతైనా ఆర్థిక భారం తీరి, భర్త లేని లోటును కూడా గుర్తు చేయకుండా ఉంటుందనే విషయాన్ని గుర్తు చేశారు.

# నాగార్జునసాగర్ లో ఫోటో ఎక్స్పో పోస్టర్ ఆవిష్కరణ...

## ఎక్స్పో ఎగ్జిబిషన్ ఫోటోగ్రాఫర్లకు ఎంతగానో ఉపయోగం....అధ్యక్షులు దాకి నరసింహ

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 16: (అక్షర కలం ):**

నాగార్జునసాగర్ పట్టణంలో మంగళవారము ఫోటోగ్రాఫర్స్ ఎక్స్పో ఈనెల,19,20,21,తేది న హైదరాబాదులో,నిర్వహించే కార్యక్రమం పోస్టర్లను జిల్లా ఫోటోగ్రాఫర్ల అధ్యక్షులు పసుపులేటి కృష్ణ,భరోసా ఇంచార్జ్ జానయ్య,తో కలిసి పట్టణ అధ్యక్షులు దాకి నరసింహ పోస్టర్ ఆవిష్కరించారు,ఈ సందర్భంగా నాగార్జునసాగర్ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు దాకి నరసింహ ఆధ్వర్యంలో,పైలాన్ కాలనీ ఫోటోగ్రాఫర్స్ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించారు,ఈ సందర్భంగా అధ్యక్షులు దాకి నరసింహ మాట్లాడుతూ ఫోటో ఎక్స్పో కార్యక్రమం ఫోటోగ్రాఫర్లకు ఎంతగానో ఉపయోగపడుతుందని నూతన టెక్నాలజీని ఉపయోగించుకుని ఫోటోగ్రాఫర్లు ముందుకెళ్లాలని తెలిపారు, ఎక్స్పోలో ఫోటోగ్రాఫర్ కి సంబంధించిన అధునాతన సాంకేతిక పరికరాలు అందుబాటులో ఉంటాయని ఈ మూడు రోజుల ఎక్స్పో కార్యక్రమాన్ని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు,ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పసుపులేటి కృష్ణ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లకు ఎక్స్పో ఒక మంచి వరం లాంటిది దీనిని ఫోటోగ్రాఫర్లు,అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో,ప్రధాన కార్యదర్శి రాజు, స్వతంత్ర బాబు,అనిల్,వెంకటేష్,కోడా అప్పారావు,శంకర్,ధనరాజ్,తాతారావు, ఇమ్మానియేల్,నాగేందర్ బాబు,తదితరులు,ఉన్నారు.



# 50 సంవత్సరాలుగా అనేక సమస్యలపై కలబడి, నిలబడిన చరిత్ర పి ఓ డబ్ల్యుది

**నల్లగొండ,సెప్టెంబర్ 16 (అక్షర కలం ):**



నల్లగొండ జిల్లా కేంద్రంలోని శ్రామిక భవన్ లో ప్రగతిశీల మహిళా సంఘం (పి.ఓ.డబ్ల్యూ) ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విలేకరులతో ఆమె మాట్లాడుతూ 50 సంవత్సరాలుగా అనేక సమస్యలపై కలబడి, నిలబడిన చరిత్ర పి ఓ డబ్ల్యు సంస్థకు ఉన్నదని, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కై నిరంతరం కొట్లాడుతున్నదని తెలిపారు. అధికార మార్పిడి జరిగి 79 ఏండ్లు గడుస్తున్నా మహిళలపై వివక్షత, లైంగిక వేధింపులు, దాడులు, హింస, హత్య, అత్యాచారాలు కోకొల్లలుగా జరుగుతూనే ఉన్నాయని అన్నారు. సనాతన ధర్మం, మూఢవిశ్వాసాలకు మహిళలను బందీలుగా చేసి బలి చేస్తున్నారని, ఆధునిక సమాజంలో కూడా సెల్ ఫోన్లు, టీవీలు, సినిమాలు, పత్రికలు, సోషల్ మీడియాతో పాటు ఏఐ వరకు మహిళల అందాన్ని కమర్షియల్ గా మార్చుకుంటున్నారని, వీటిని నియంత్రించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని దుయ్య బట్టారు. మహిళల ఓట్లను కొల్లగొట్టడం కోసం గృహలక్ష్మి, గృహజ్యోతి, బేటి పడావో, బేటి బచావో, మహాలక్ష్మి అనే అందమైన పేర్లతో ఎన్ని పథకాలు వచ్చినా, నిర్భయ, పోక్సో, షీ టీం, పోస్, డివి, 498/ ఏ లాంటి చట్టాలొచ్చిన మహిళల అభివృద్ధి, రక్షణ నీటి బుడగ లాగానే మారిందని తెలిపారు. హింసకు కారణమైన మద్యం, గంజాయి, అశ్లీల చిత్రాలు, సాహిత్యం నిషేధించడంలో పాలకులు విఫలమయ్యారని తెలిపారు. అందరికీ సమాన విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాలని, మహిళలపై హింస, దాడులు, హత్యలు, అత్యాచారాలను అరికట్టాలని, మహిళలకు రక్షణ కల్పించాలని, దేశంలో, రాష్ట్రంలో ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) అనేక రకాల పోరాటాలు నిర్మించిందని, భవిష్యత్తులో బలమైన పోరాటాలను నిర్మించడానికి రాజకీయ



శిక్షణ మహిళలకు అవసరమని అందులో భాగంగానే అక్టోబర్ 11,12 తేదీలలో నల్లగొండ జిల్లా కేంద్రంలో రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామని, అన్ని వర్గాల ప్రజలు అన్ని రకాల సహాయ, సహకారాలు అందించి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పి ఓ డబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి ఆర్. సీత మాట్లాడుతూ... దేశంలో ఆర్ఎస్ఎస్ నేతృత్వంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం సంస్కరణల పేరుతో సనాతన ధర్మాన్ని తిరిగి ప్రచారాలకు తీసుకొస్తుందని, అన్ని రకాలుగా మహిళలను అణచివేసిన సనాతన ధర్మం అత్యంత ప్రమాదకరమైె తెలిపారు. దోపిడీ వ్యవస్థ రద్దు కోసం, పితృస్వామ్య వ్యవస్థను కుల ద్రోయడానికి ప్రగతిశీల మహిళా సంఘం మహిళల్లో రాజకీయ చైతన్యం తీసుకువస్తుందని, అందులో భాగంగానే రాష్ట్ర శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని, ఈ శిక్షణ తరగతులకు ప్రారంభ ఉపన్యాసంగా పి సుధారాణి ప్రిన్సిపాల్, వక్తలుగా పిఓడబ్ల్యు జాతీయ నాయకులు వి సంధ్య, జి ఝాన్సీ, రాష్ట్ర, అధ్యక్ష కార్యదర్శులు జి అనసూయ, అందే మంగలు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.ఈ మీడియా సమావేశంలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర నాయకురాలు కంచర్ల నర్సక్క, జిల్లా నాయకులు సామ ఉపేంద్ర, బొంగరాల జోష్ణ, మాగి చైతన్య, కిన్నెర సువర్ణ, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు

# మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో తిరుమలగిరి సాగర్,పోలీస్ స్టేషన్,సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫీస్ ను ఆకస్మిత తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

## పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధిత ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలి

**మిర్యాలగూడ సెప్టెంబర్ 16 అక్షర కలం):**





మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలో తిరుమలగిరి సాగర్, పోలీస్ స్టేషన్,సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫీస్ ను ఆకస్మిత తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని భౌగోళిక పరిసరాలు, స్థితిగతులు వివరాలు గురించి యస్.ఐని అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించి, సిబ్బందికి కేటాయించిన కిట్లను తనిఖీ చేయడం జరిగింది. అనంతరం స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, స్టేషన్ క్రైమ్ రికార్డ్,జనరల్ రికార్డ్స్ లు తనిఖీ చేసి సాధారణంగా ఎక్కువగా నమోదైన కేసుల వివరాలు అడిగి మాట్లాడుతూ కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని అన్నారు.పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధిత ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా వారి పట్ల తక్షణమే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. స్టేషన్ పరిదిలో ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ వారి సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు నేర నియంత్రణకు కృషి చేయాలని, బ్లూ కోల్ట్ , పెట్రో కార్ డ్యూటీ లో ఉన్నప్పుడు 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. గ్రామ పోలీసు అధికారులు ఆయా గ్రామాలకు ప్రతి రోజు సందర్శించి నేర నియంత్రణ చర్యలు తీసుకోవాలని అన్నారు.బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిదిలో ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనికీలు చేపట్టాలని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కఠినంగా వ్యవహరించాలని అన్నారు. నేర నియంత్రణ దొంగతనాల నివారకు స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు,ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది పని చేయాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు అయిన గంజాయి, పిడియస్ రైస్ అక్రమ రవాణా,జూదం లాంటి వాటిపై ఉక్కుపాదం మోపాలని , పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి కేసులలో నిందుతులుగా ఉన్న వారిపై నిఘా ఉంచి గంజాయి తాగే వారిని, వారికి సరఫరా చేసే వారిని గుర్తించి కేసులు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు,సాగర్ సిఐ శ్రీను నాయక్,తిరుమలగిరి యస్ఐ వీర శేఖర్, మరియు స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# యూనిట్ల అనుమతులు నిర్దిష్ట సమయంలోగా ఇవ్వాలి.. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## డిమాండ్ ను బట్టి నైపుణ్య శిక్షణ ఇవ్వాలి

## జిల్లా స్థాయి టిజి ఐ-పాస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

జిల్లాలో యూనిట్ల స్థాపన అనుమతికై వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖలు నిర్దిష్ట సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి టిజి ఐ-పాస్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో 4 జూన్, 2025 లో నిర్వహించిన గత సమావేశంలో చర్చించిన 25 యూనిట్లకు సంబంధించి వివిధ రకాల 57 అనుమతుల విషయమై అభ్యంతరాలను శాఖల వారిగా కలెక్టర్ సమీక్షించారు. ఇట్టి యూనిట్లలో గ్రానైట్, రైస్ మిల్లులు, క్రూడ్ పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు తదితరాలున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పారిశ్రామిక యూనిట్ల స్థాపనకు వనరులు ఉన్నాయన్నారు. పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే పారిశ్రామిక ఔత్సాహికులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలన్నారు. అనుమతులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి వేగంగా ఇవ్వాలన్నారు. అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే పూర్తి పిదప ఖమ్మం కేంద్ర బిందువు అవుతుందన్నారు. డిగ్రీ కళాశాల, ఐటిఐ లలో పరిశ్రమల్లో డిమాండ్ ఉన్న కోర్సులకు సంబంధించి శిక్షణకు కార్యాచరణ చేయాలన్నారు. జిల్లాలో ఉన్న పరిశ్రమలలో ఏ ఏ పరిశ్రమలో ఏ ఏ రకాల ఉపాధికి ఆస్కారం ఉన్నదో, ఆ దిశగా మానవ వనరులను తీర్చిదిద్దాలన్నారు. పరిశ్రమల స్థాపనతో స్థానిక యువతకు ఉపాధి కలుగుతుందని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో ఇండస్ట్రీస్ జీఎం సీతారాం, ఏడి మైన్స్ సాయినాథ్, ఆర్టీవో వెంకటరమణ, జిల్లా ఉపాధి కల్పన అధికారి కె. శ్రీరామ్, వివిధ శాఖల అధికారులు, గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు పి. యుగంధర్, ప్రధాన కార్యదర్శి కె. గోపాల్ రావు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతి విపత్తు ల నిర్వహణ కు పరికరాలు అందజేసిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**




ప్రకృతి విపత్తుల నిర్వహణకు రక్షణ సామాగ్రిని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తహసీల్దార్లకు అందజేశారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, విపత్తులో రక్షణకు ఉపయోగించే సామాగ్రిని తహసీల్దార్లకు అందజేస్తు, ఇట్టి సామాగ్రిని భద్రపరిచి, విపత్తు సమయంలో వినియోగించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, తహశీల్దార్లు రాంప్రసాద్, అరుణ, శ్వేత, కలెక్టరేట్ పర్యవేక్షకులు శర్మ, అధికారులు, తదితరులు ఉన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక





# పెళ్లి ఎప్పుడో చెప్పిన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్..!

అలనాటి అందాల తార శ్రీదేవి తనయ, బాలీవుడ్ బ్యూటీ జాహ్నవి కపూర్ ఎట్టకేలకు తన వ్యక్తిగత జీవితంపై వస్తున్న ఉహాగానాలపై స్పంచిందింది. శిఖర్ పహారియాతో పెళ్లి వార్తలు తెగ హల్‌చల్ చేస్తున్న వేళ.. ఈ వార్తలన్నింటికి చెక్ పెట్టింది. పెళ్లికి ఇంకా సమయం ఉందని.. ప్రస్తుతం తన దృష్టి అంతా నటనపైనే ఉందని స్పష్టం చేసింది. ఇటీవల ముంబయిలో జరిగిన 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి' ట్రైలర్ లాంచ్ ఈవెంట్ సందర్భంగా జాన్వీ మీడియాతో మాట్లాడింది. ఈ సందర్భంగా 'మీ పెళ్లి ఎప్పుడు?' అనే ప్రశ్న ఎదురైంది. దీనికి జాన్వీ స్పందిస్తూ.. 'ఇప్పుడంతా నా కెరీర్ మీదే ఫోకస్ ఉంది. పెళ్లికి సమయం ఉంది' అంటూ బదులిచ్చింది. అయితే, శిఖర్ పహారియాతో జాన్వీ రిలేషన్‌లో ఉన్నట్లుగా గతకొంతకాలంగా వార్తలు వస్తున్నాయి. మహారాష్ట్ర మాజీ సీఎం సుశీల్ కుమార్ షిండే మనవడు శిఖర్‌తో జాన్వీ పలు ఈవెంట్లకు కలిసి రావడం, ఆమె ఫోన్ స్పీడ్ డయల్‌లో శిఖర్ పేరు ఉండడం, 'శిఖు' పేరుతో ఉన్న నెక్లెస్ ఆమె ధరించడంతో ప్రస్తుతం ఇద్దరు రిలేషన్‌లో ఉన్నారని.. త్వరలోనే పెళ్లి చేసుకోనున్నారని వార్తలు వచ్చాయి.



# కాక్‌టెయిల్-2లో రష్మిక మందన్న




అగ్ర కథానాయిక రష్మిక మందన్న దక్షిణాదితో పాటు హిందీలో సైతం తిరుగులేని స్టార్‌డమ్‌తో దూసుకుపోతున్నది. గత ఏడాది 'ఛావా' చిత్రంతో బాలీవుడ్‌లో బ్లాక్‌బస్టర్ సక్సెస్‌ను అందుకుంది. ప్రస్తుతం ఆమె హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ 'తమా' చిత్రంలో నటిస్తున్నది. తాజాగా ఈ భామ 'కాక్‌టెయిల్-2' చిత్రంలో భాగమైనట్లు అధికారికంగా ప్రకటించింది. వివరాల్లోకి వెళితే.. 2012లో వచ్చిన 'కాక్‌టెయిల్' చిత్రం భారీ విజయాన్ని సాధించింది. సైఫ్‌అలీఖాన్, దీపికా పడుకోన్, డయానా పెంటీ ప్రధాన పాత్రధారులు. ప్రేమ, స్నేహం, అనుబంధాల తాలూకు సంక్లిష్టతల నేపథ్యంలో చక్కటి వినోదంతో ఈ సినిమా యువతను విశేషంగా ఆకట్టుకుంది. ఇప్పుడీ చిత్రానికి సీక్వెల్ సిద్ధమవుతున్నది. ఇందులో షాహిద్‌కపూర్, రష్మిక మందన్న, కృతి సనన్ ప్రధాన పాత్రల్ని పోషిస్తున్నారు.

# ఆ కష్టం ఎవరికీ రావొద్దని..



బాలీవుడ్ నుంచి గ్లోబల్ స్టార్‌గా ఎదిగింది ప్రియాంకచోప్రా. గత కొన్నేళ్లుగా హాలీవుడ్ చిత్రాలకు ప్రాధాన్యతనిస్తున్న ఈ సొగసరి మహేష్‌బాబు-రాజమౌళి కాంబోలో రూపొందుతున్న సినిమాలో నాయికగా ఇండియన్ ఫిల్మ్‌లోకి కమ్‌బ్యాక్ ఇచ్చింది. ఈ సినిమాతో పాటు 'క్రిష్-4'లో కూడా ప్రియాంకచోప్రా కథానాయికగా నటిస్తున్నది. ఇదిలావుండగా పర్పుల్ పెబెల్ పిక్చర్స్ పేరుతో భర్త నిక్‌జోనస్‌తో కలిసి నిర్మాణ సంస్థను కొనసాగిస్తున్నది ప్రియాంక చోప్రా. ఇప్పటికే ఈ బ్యానర్‌పై పలు చిత్రాలను తెరకెక్కించింది.





# జానపదాల స్ఫూర్తితో జటాధర

సుధీర్‌బాబు, సోనాక్షిసిన్హా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న మైథలాజికల్ సూపర్‌నేచురల్ థ్రిల్లర్ 'జటాధర'. వెంకట కల్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని నవంబర్ 7న విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో హీరో సుధీర్‌బాబు డివైన్ ఫీల్ ఉన్న లుక్‌తో కనిపిస్తున్నారు. భారతీయ పురాణాలు, జానపద కథల స్ఫూర్తితో ఈ చిత్రాన్ని తెరకెక్కించామని, గ్రాఫిక్స్ అబ్బురపరుస్తాయని మేకర్స్ తెలిపారు. మానవాళికి, దైవానికి మధ్య జరిగే సంఘర్షణ ప్రధానాంశంగా ఈ చిత్రాన్ని రూపొందించామని , విజువల్స్ పరంగా ప్రేక్షకుల్ని కొత్త లోకంలోకి తీసుకెళ్తుందని చిత్రబృందం తెలిపింది. జీ స్టూడియోస్, ఎస్‌కే ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై ఉమేష్‌కుమార్ బన్స్, శివిన్ నారంగ్, అరుణ అగర్వాల్, ప్రేర్నా అరోరా, శిల్పా సింగాల్, నిఖిల్ నందా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# సరైన దర్శకుడి చేతిలో సాయిపల్లవి

పాత్రల ఎంపికలో ఆచితూచి వ్యవహరిస్తారు నటి సాయిపల్లవి. ప్రాధాన్యత లేని పాత్రల్లో ఆమె నటించిన దాఖలాలు అస్సలు లేవు. గత ఏడాది 'అమరన్'తో, ఈ ఏడాది 'తండేల్'తో పలకరించిన ఈ తమిళ సోయగం.. ప్రస్తుతం బాలీవుడ్ 'రామాయణ'లో నటిస్తున్నారు. అందులో ఆమె సీతగా కనిపించనున్న విషయం తెలిసిందే. సాయిపల్లవి నటించిన తొలి బాలీవుడ్ సినిమా 'మేరే రహో' త్వరలో విడుదల కానుంది. ఇదిలావుంటే.. ప్రస్తుతం సాయిపల్లవి గురించి ఆసక్తికరమైన వార్త కోలీవుడ్ మీడియాలో బలంగా వినిపిస్తున్నది. కోలీవుడ్ మోస్ట్ టాలెంటెడ్ డైరెక్టర్ వెట్రిమారన్ దర్శకత్వంలో ఆమె నటించనున్నారనేది ఆ వార్త సారాంశం. శింబు ఇందులో కథానాయకుడు. వెట్రిమారన్ 'వడా చెన్నై' తరహాలోనే ఈ సినిమా కూడా ఉంటుందని తెలుస్తున్నది. నిజానికి వెట్రిమారన్ దర్శకత్వంలో సాయిపల్లవి ఇంతకు ముందే నటించారు. నెట్‌ఫ్లిక్స్ కోసం ఆయన చేసిన 'పావ కథైంగల్'లో ఒక ఎపిసోడ్‌లో సాయిపల్లవి లీడ్‌రోల్ చేశారు. పూర్తిస్థాయి సినిమా చేయడం మాత్రం ఇదే ప్రథమం.

# రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం లక్ష్యంగా జాతీయ మహాసభలు

-21 నుంచి 25 వరకు ఛండీఘర్లో సిపిఐ జాతీయ మహాసభలు-సిపిఐ నేత బాగం




అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం : ప్రమాదంలో ఉన్న రాజ్యాంగాన్ని పరిరక్షించడం, సామాజిక న్యాయం లక్ష్యంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 25వ మహాసభలు జరుగుతున్నాయని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ఈనెల 21 నుంచి 25 వరకు పంజాబ్లోని ఛండీఘర్లో జరగనున్న మహాసభల్లో దేశంలోని ప్రధాన సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోనున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం గిరిప్రసాద్ భవన్లో మేకల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ పోరాడుదాం ప్రజలు గెలుస్తారు సత్యం, న్యాయం జహిస్తుంది అనే నినాదంతో మహాసభలు జరగనున్నాయని ఆయన తెలిపారు. దేశ నలుమూలల నుంచి ఈ మహాసభకు 800 మంది ప్రతినిధులు హాజరు కానున్నారని హేమంతరావు తెలిపారు. గాజాపై ఇజ్రాయిల్ దాడి ఇతరత్రా విదేశీ సమస్యలపై ప్రత్యేక -సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో పాలస్తీనా, క్యూబా, ఇతర ప్రపంచ దేశాల ప్రతినిధులు, వామపక్ష పార్టీల -నేతలు హాజరవుతారని ఆయన తెలిపారు. భారతదేశ రాజ్యాంగం ప్రమాదంలో పడిందని బిజెపి కారణంగా రాజ్యాంగానికి ప్రమాద ఘంటికలు మ్రోగుతున్నాయని ఆయన తెలిపారు. వ్యవసాయ రంగ సంక్షోభం, కార్మిక హక్కుల అసనం, విద్య, వైద్యం, -విదేశీ విధానం తదితర అంశాలపై మహాసభల్లో చర్చించనున్నట్లు హేమంతరావు తెలిపారు. పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వామపక్ష విప్లవ చారిత్రక అవసరంగా సిపిఐ భావిస్తుందని కమ్యూనిస్టు పార్టీ చీలిక వలన కలిగిన నష్టాన్ని అధిగమించేందుకు లోతైన అవగాహనతో వామపక్షాలతో కలిసి ఐక్య కార్యాచరణ దిశగా పనిచేసేందుకు ఈ మహాసభల్లో నిర్ణయాలు జరుగుతాయన్నారు. ఇదే సందర్భంలో మావోయిస్టు పార్టీతో పాటు ఇతర సాయుధ వామపక్ష పార్టీలు, సాయుధ మార్గ అనుచరులపై పునః పరిశీలన చేసుకుని కమ్యూనిస్టు ఉద్యమం ప్రధాన స్రవంతిలో చేరాలని ఈ సందర్భంగా సిపిఐ విజ్ఞప్తి చేస్తుందని హేమంతరావు తెలిపారు. కార్పొరేట్, మతోన్మాదుల బలమైన బంధం ఈ దేశానికి అత్యంత ప్రమాదకరం కానుందని ఒక వైపు పోగుపడుతున్న సంపద, మరో పక్క అతి పేదరికం అన్నింటికి మించి కేవలం పదుల సంఖ్యలో ఉన్న కార్పొరేట్ వర్గాల వద్ద సంపద పోగుపడటాన్ని సిపిఐ తీవ్రంగా పరిగణిస్తుందని ఆయన తెలిపారు. ప్రమాదకరమైన మతోన్మాదం పేదల వ్యతిరేకతతో కూడుకున్న కార్పొరేట్లు ఈ దేశానికి ప్రమాదకరమన్నారు. దీనిపై అన్ని పార్టీలు చర్చించాలని సిపిఐ కోరుతుందన్నారు. సంఘటిత పోరాటాలు మాత్రమే మత శక్తులను కార్పొరేట్ శక్తులను అడ్డుకోగలదని సిపిఐ విశ్వసిస్తుందని ఇందుకు అనుగుణంగా మహాసభల్లో చర్చించనున్నట్లు హేమంతరావు తెలిపారు. ఖమ్మం జిల్లా నుంచి బాగం హేమంతరావు, దండి సురేష్, మహ్మద్ మౌలానా, జమ్ముల జితేందర్రెడ్డి, యర్రా బాబు, ఎస్కె జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు జాతీయ మహాసభలకు ప్రతినిధులుగా హాజరు కానున్నారని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు, కొండపర్తి గోవిందరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, తాటి వెంకటేశ్వరరావు, పోటు కళావతి, వివిధ ప్రజా సంఘాల బాధ్యులు హాజరయ్యారు.

## రేపు ఖమ్మం లో జరగబోయే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలో విస్తృత ప్రచారం

అక్షరకలం/ పాలేరు:



తిరుమలయపాలెం మండలంల పరిధిలో ఏదుల చెరువు పిండిప్రోలు దమ్మాయిగూడెం మేడిదపల్లి సుబ్లేడ్ హస్నాబాద్ బచ్చోడ్ బంధంపల్లి బీరోలు తాళ్లచెరువు తదితర గ్రామాలలో రేపు ఖమ్మం లో జరగబోయే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ భక్త రామదాసు కళక్షేత్రం జరుగుతుందని ఈ యొక్క సభకు ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా పార్టీ జాతీయ కార్యదర్శి ఎంఏ బేబీ కేంద్రకం సభ్యులు తమ్మినేని వీరభద్రం ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని ఈ యొక్క బహిరంగ సభకు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పిలుపునిచ్చారు యొక్క సందర్భంగా గ్రామ గ్రామాన గ్రూప్ మీటింగ్ ల ద్వారా ప్రచారం చేపట్టారు రేపు సాయంత్రం ఐదు గంటలకు జరగబోయే ర్యాలీకి ఎర్ర చొక్కాలు ఎర్ర చీరలు ధరించి తమ్మినేని సుబ్బయ్య భవనం వద్ద నుంచి జరిగే ర్యాలీలో కార్యకర్తలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు అట్లాగే 18 వ తారీఖున యుటిఎఫ్ రాష్ట్ర నాయకుడు సిపిఎం మాజీ మండల కార్యదర్శి ఎస్కె జియావుద్దీన్ సమస్మరణ సభ ఉదయం 10 గంటలకు సుబ్లేడ్లో నిర్వహిస్తున్నట్లు యొక్క సభకు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో తుళ్లూరు నాగేశ్వరావు కోడి లింగయ్య బింగి రమేష్ తంగెళ్ల రమేష్ మచ్చల రాజశేఖర్ బందారి సైదులు దొండేటి నిర్మలరావు దొడ్డలింగస్వామి నిరసన వెంకటేష్ కొత్తపల్లి దామోదర్ రెడ్డి కోడి రామకృష్ణ తుళ్లూరు నాగేశ్వరావు పాల్గొన్నారు.

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

కాంగ్రెస్ నాయకులు సాంబశివ రెడ్డి

ఆక్సిజన్ కొనుగోలుకు ఆర్థిక సహాయం

మంగపేట, సెప్టెంబర్ 16 ( అక్షర కలం ) : కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆపన్న సమయంలో వారికి అండగా ఉంటామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ కమిటీ మెంబర్, ఏటూరునాగారం డివిజన్ ఆత్మ మాజీ చైర్మన్ నాసిరెడ్డి సాంబశివ రెడ్డి అన్నారు. అకినేపల్లి మల్లారం ఎస్సీ కాలనీలో నివసించే గిరిజన కుటుంబానికి చెందిన పరిపక రాజు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆక్సిజన్ అందక అవస్థలు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న నాసిరెడ్డి సాంబశివ రెడ్డి రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క ) ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి సూచన మేరకు స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మంగళవారం పరిపక రాజు ఇంటికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. అనంతరం ఆక్సిజన్ సిలిండర్ కొనుగోలు నిమిత్తం ఆరువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మెరుగైన వైద్యం కోసం మంత్రి సీతక్క సహకారంతో బాధితుడిని, వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని సాంబశివ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి నాగిరెడ్డి, ములుగు మార్కెట్ కమిటీ డైరెక్టర్ లక్కీ వెంకన్న, కటుకూరు శేషయ్య, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ధూళిపాల బాలకృష్ణ, తొండపు సంజీవరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ మోహినుద్దీన్, చెట్టుపల్లి రాజు, రవి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# కొండవీటి రాధాకృష్ణ గారు ప్రజాభ్యుదయానికై పోరాటం


# బ్రతుకంతా అదే ఆరాటం

**18.09.2025న అమరావతి రెస్టారెంట్ చింతల్ కుంట ఎల్బీ నగర్ హైదరాబాద్‌లో 1వ వర్ధంతి కార్యక్రమం.**

నల్లగొండ, సెప్టెంబర్,16 (అక్షర కలం )

నల్లగొండ జిల్లాలోని చిట్యాల మండల పరిధిలోని తాళ్ల వెల్లంల గ్రామం,ఆ గ్రామానికి ఒక చరిత్ర ఉంది అది నిజాం రాజు నిరంకుశ పాలనకు,రజాకారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన చరిత్ర ఇక్కడ ఇక్కడి స్త్రీ పురుషులది ప్రజలను ఉద్యమాల బాట పట్టించిన చరిత్ర ఈ గ్రామానిది కొండవీటి బుచ్చిరెడ్డి తాళ్ల వెల్లంల తొలి సర్పంచ్ మరియు తొలి ఆంధ్ర మహాసభ కామ్రేడ్ సుందరయ్య గారి నాయకత్వంలో హుజూర్నగర్ లో జరిగింది. ఈ సభలో మొట్టమొదటి తెలంగాణ రాష్ట్రంలోనే తొలి తాలూకా కార్యదర్శిగా ఎన్నికైన మహనీయుడు వీరి శ్రీమతి ఇందిరమ్మగారు వీరి పెద్ద కుమారుడు కొండవీటి రాధాకృష్ణ గారిని కూడా ఉద్యమంలో భాగస్వామిగా చేయడం వారి త్యాగానికి నిదర్శనం.





కీ.శే. డాక్టర్ కొండవీటి రాధాకృష్ణా రెడ్డి
జననం:22-06-1932 మరణం:29-09-2024

కొండవీటి రాధాకృష్ణ గారి జీవితం చైతన్య వంతము,స్ఫూర్తి దాయకము,కష్టాల కోరువడికి ఎదురీత తాను ఒడుదుకు చేరడమే గాక ఎందరికో విద్యాభిక్ష పెట్టిన మహనీయుడు. వీరి చిన్నాయనలు కొండవీటి గురునాథ్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మరియు కొండవీటి జగన్ రెడ్డి గార్ల నాయకత్వంలో నల్లగొండ జిల్లాలో వీర తెలంగాణ రైతాంగ పోరాటం విరోచితంగా సాగింది. కొండవీటి రాధాకృష్ణ గారు 1932 జూన్ 22న తాళ్ల వెల్లంల గ్రామంలో జన్మించారు. వీరిది మొదట వ్యవసాయ కుటుంబం వీరి తల్లిదండ్రులు కొండవీటి బచ్చిరెడ్డి ఇందిరమ్మ గార్లు తల్లి కూడా విద్యావంతురాలు.ఇందిరమ్మ కూడా స్వాతంత్ర సమరయోధురాలు తను కూడా 95 సంవత్సరాలు బ్రతికి ప్రజాసేవలో నిమగ్నమైనది.ఇందిరమ్మ గారికి తెలుగు,సంస్కృత భాషల్లో మంచి పరిజ్ఞానం ఉంది.కొండవీటి రాధాకృష్ణ గారికి అది గురువు వీరి అమ్మమ్మ రాధాకృష్ణ గారి విద్యాభ్యాసం తాళ్ల వెల్లంలలో వీధి బడిలో రంగయ్య పంతులు వద్ద ప్రారంభమైంది. వీరు మొదటి తరగతిలోకి ప్రవేశించే నాటికి వీరి గ్రామం 1940లో ఏకోపాధ్యాయ ప్రభుత్వ పాఠశాల ప్రారంభమైంది.అందులో చదువు ప్రారంభమై పలివెల ప్రాథమిక పాఠశాలలో చదివిన తర్వాత నల్లగొండకు వెళ్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫస్ట్ ఫారం చదువుతున్న కాలంలో మాల్ భోలీ చౌరస్తా అద్దెకుండేవారు ప్రతిరోజు ఉదయం 6 గంటలకు షేర్ బంగ్లా ఆర్య సమాజం వారి వైదిక పాఠశాలలో పండిత భద్రదేవ్ గారి ఆధ్వర్యంలో జరిగే యోగా కార్యక్రమంలో పాల్గొనేవారు,ఆర్య సమాజం వారి కార్యక్రమాలు,సభలు భద్ర దేవ్ ఆర్య లాంటి ఆర్య సామాజికుల ప్రభావంతో వారిలో నూతన వ్యక్తిత్వం ఆలోచన విధానం రూపొంద సాగింది.ఆ రోజుల్లో నిజాం పాలనలో హిందూ వ్యతిరేకత హిందువులను ఇస్లాంలోకి బలవంతంగా మతమార్పిడి చేయడం లాంటి కార్యక్రమాలను ఆర్య సమాజం గట్టిగా వ్యతిరేకించింది.అందులో సభ్యులైన చిన్న రాధాకృష్ణ గారు నల్లగొండలో 1945లో జరిగిన ఆర్య సమాజ మహాసభలకు వాలంటరీగా నియమించబడ్డారు. నల్లగొండ జిల్లాల్లో వివిధ ప్రాంతాల్లో జరిగిన ఉద్యమాల్లో భాగం పంచుకున్నారు. కొండవీటి రాధాకృష్ణ గారు పాఠశాల విద్యార్థిగా ఉన్నప్పటినుండే అన్యాయాలను,అక్రమాలను ప్రశ్నించేవారు అమానుషత్వాన్ని సహించేవారు కాదు,అందుకు ఎన్నో ఉదాహరణ చెప్పుకోవచ్చు అట్లాంటి వ్యక్తిత్వం వీరికి తల్లిదండ్రుల నుండి ఆర్య సమాజం సమాజ కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల అలవడింది. ఈ సమయంలో జరిగిన ఏడవ ఆంధ్ర మహాసభలు వీరి జీవితంలోనే పెను మార్పులకు కారణమై చెప్పొచ్చు వీరి తల్లిదండ్రులు ఆ సభులకు ప్రతినిధులుగా వెళ్లారు ఆ ప్రభావంతో వారు సంపూర్ణ సోషల్ లిస్టు గా మారారు.అప్పుడు రాధాకృష్ణ గారి వయసు 11 సంవత్సరాలు మాత్రమే.వీరు నిరంతరం వార్తా పత్రికలను చదివేవారు అందలి విషయాలను ఆకళింపు చేసుకునేవారు వీరి తల్లిదండ్రుల నాయకత్వంలో వీరి ఇంటిలో సత్యాగ్రహం వందేమాతరం ఉద్యమాల గురించి సమావేశాలు జరిపి హైదరాబాద్ సంస్థాన బ్రిటిష్ పాలలోని దేశ పరిస్థితులపై చర్చలు జరిగేవి.వీరి తల్లి ఇందిరమ్మ గారు స్వాతంత్ర ఉద్యమ నాయకురాలు ఫ్రీడమ్ ఫైటర్ ఇంట్లో రాట్నం పడికి దారం తీసి కద్దరు బట్టలు కుట్టిక గ్రామంలోని తోటి స్త్రీల చేతి కూడా చేత కూడా రాట్నం ఒడికించి ఖద్దరు బట్టలు వేసి ధరించేలా ప్రోత్సహించేది,దీనికి తోడు రాత్రి పాఠశాలలు నడుపుతూ రైతు కూలీలకు చదువు నేర్పడంతో పాటు రాజకీయ సామాజిక రంగాల్లో జరుగుతున్న అన్యాయాల గురించి తెలియజేసి వారిని చైతన్యపరిచేది. ముందు చెప్పుకున్నట్లు నాటి సామాజిక పరిస్థితులు ఆర్య సమాజాల కార్యకర్తలు తల్లిదండ్రుల ప్రగతిశీల భావాలు రాధాకృష్ణ గారిని బాగా ప్రభావితం చేశాయి.ఉద్యమ జీవిగా మెలిసాయి రాధాకృష్ణ గారు పాఠశాల వయసులోనే నిజాం ప్రభుత్వానికి స్థానిక అధికార దుర్మార్గాలకు అన్యాలకు వ్యతిరేకంగా పోరాడేవారు. రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడేవారు కొన్ని పరిస్థితుల్లో గ్రామాన్ని వదిలి మరుగుల ప్రదేశాల్లో ముఖ్యంగా హైదరాబాదులో తలదాచుకొని ఉద్యమ నాయకులకు ఆశ్రమం ఇచ్చేవారు. ఉద్యమంలో ఉండగానే తన తల్లి ఇందిరమ్మ గారితో కలిసి ప్రథమ చికిత్సల్లో సూర్యాపేట ఏరియా కమిటీ భీమిరెడ్డి నరసింహారెడ్డి దళంలో ఉన్న డాక్టర్ రంగారావు ఎంబిబిఎస్ గారి వద్ద శిక్షణ పొందారు. నాయకుల సూచన మేరకు తల్లి ఇందిరమ్మ గారు పలివెలలో రాధాకృష్ణ గారు ముషం పెట్టి ప్రాంతంలో వెస్టర్న్ డాక్టర్ గా పనిచేశారు.ఆ కాలంలో రాధాకృష్ణ గారు తుపాకీ చేతపట్టి సాయుధ పోరాటం చేశారు.శివన్న గూడెం అడవుల్లో జరిగిన ఎదురుకాల్పుల్లో రాధాకృష్ణ గారు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తీవ్ర గాయాల పాలైన దళ కమాండర్ జగాల్ రెడ్డి సూచన మేరకు మేడిశెట్టి రాములుతో కలిసి హైదరాబాద్కు వెళ్లారు అక్కడ చిన్న చిన్న పనులు చేస్తూ ఉద్యమకారులకు కొరియర్ గా పనిచేసేవారు. ఆరోగ్యం కుదుటపడాక ఇక్కడ వీరు చేయాల్సిన పని ఉద్యమానికి అవసరమైన పనులు చేయడం కొరియర్ ద్వారా అత్యవసర సామాగ్రిని దళాలకు పంపించడం ఉద్యమ నాయకులు వస్తే హైదరాబాదులో



పోలీసులు గుర్తించలేని ప్రాంతంలో ఆశ్రయం కల్పించడం కొరకు డెన్ లు ఏర్పాటు చేసే కార్య భారంపై హైదరాబాద్కు వెళ్లారు. మిలిటరీ దాడుల నుంచి తప్పించుకుని వీరి తల్లి



అప్పటికే హైదరాబాద్ చేరుకొని ఉన్నారు. హైదరాబాదులో వీరంతా కలుసుకున్నారు ఆరోజు వీరి ఆనందానికి అవధులు లేవు. దీనితో ఈ కుటుంబానికి పోలీసుల బెడద తప్పింది. పిదప బ్రతుకుతెరువు కోసం రాధాకృష్ణ గారు ఎన్నో రకాలైన పనులు చేసేవారు.ఇందిరమ్మ గారు ఓ ప్రైవేట్ పాఠశాలలో టీచర్గా పని చేసేది. రాధాకృష్ణ గారు ఒక పక్క పని చేస్తూనే కష్టపడి చదువుకొని టీచర్ ఉద్యోగం సంపాదించాలన్న వారి కోరిక 1955 జనవరి 20వ తేదీన నెరవేరింది. కట్టంగూరు మండలంలోని కాలువేరు ప్రభుత్వ పాఠశాలలో ప్రథానోపాధ్యాయులుగా చేరారు.అక్కడ రాత్రి పాఠశాల నడిపి ఎంతోమంది మధ్య వయసు వాళ్లని విజ్ఞానవంతులని చేశారు. చివరికి అక్కడ స్కూలు మూతపడటంతో తప్పని పరిస్థితుల్లో వారి సొంత గ్రామం తాళ్ల వెల్లంల గ్రామానికి ట్రాన్స్ఫర్ చేయించుకొని అటు నుండి గుండ్రంపల్లి తదుపరి హైదరాబాదు చేరుకొని ఒక ఉత్తమ ఉపాధ్యాయునిగా పేరు తెచ్చుకొని, ఉద్యోగం చేస్తూనే ఆర్ఎంపీ డాక్టర్ గా %హిూ,వీజిు%, చివరికి %రూదీ% చదివి ఉద్యోగ విరమణ తదుపరి నల్లకోట తొడుకున్నప్పటికీ కుటుంబ సమస్యల వల్ల ప్రాక్టీస్ చేయలేకపోయారు.తన జీవితం మొత్తం పేదిత ప్రజల చైతన్యానికి ధారపోశారు. లెక్చరర్ గా ఎస్ ఆర్ టి లో ఇన్నార్గా తన విధులను నిర్వహించి 1990 సంవత్సరంలో పదవీ విరమణ చేసినారు.రాధాకృష్ణ గారి సతీమణి అంజనీ బాయా గారు భర్త అడుగుజాడల్లో నడుస్తూ వారిని నిరంతరం ప్రోత్సహిస్తూ రాధాకృష్ణ గారు చురుకుగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనే లాగా ప్రోత్సహించేవారు. ఈ ఉత్తమ దంపతులకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె కాగా వారిని ఉన్నత చదువుపించడానికి ఎన్నో హస్తకష్టాలు పడ్డారు.కూతురు సుధాకు ఒక ఉపాధ్యాయునితో పెళ్లి చేయగా ముగ్గురు కొడుకులు కలిగిన తదుపరి భర్త చనిపోయారు.కుమారులు అనిల్ కుమార్,రాజేందర్ గారు బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు చేసి వారి పిల్లలని బాగా చదివించారు. పెద్ద కుమారుడు అనిల్ కుమార్ రెడ్డి వారి భార్య పద్మ పేరు ఇద్దరు కుమారులతో అమెరికాలో స్థిరపడినారు. చిన్న కుమారుడు రాజేందర్ రెడ్డి డిఫెన్స్ ఆఫీసర్ గా రిటైర్డ్ అయి వారి తండ్రిగారు స్థాపించిన మాతా పితృల సేవాసదనం ప్రధాన కార్యదర్శిగా మరియు నిరంతరం సోషల్ వర్కర్ గా పనిచేస్తున్నారు మీరు సతీమణి కొండవీటి రైలు కగలరు ప్రైవేట్ ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. వారి కొడుకు,కూతురు కూడా అమెరికాలో ఉద్యోగాలు చేస్తున్నారు.కొండవీటి రాధాకృష్ణ గారి అల్లుడు చనిపోగా కొండవీటి రాధాకృష్ణ గారే వారి బాధ్యతలు ఆయనే తీసుకున్నారు. వారి ముగ్గురు కుమారులను ఒక ఇంటి వారిని తీసి చనిపోయినంత వరకు వారి యోగక్షేమాలు చూసుకునేవారు.ఇద్దరి కొడుకులని బాగా చదివించి తదుపరి వారి మనవలు మనవరాలను కూడా బాగా చదివించి యుఎస్ లో సెటిల్ కావడానికి కారణజన్ముడయ్యారు. కొండవీటి రాధాకృష్ణ గారి అల్లుడు హఠాత్ మరణం వీరిని బాగా కృంగ దీసింది కష్టసుఖాల కావడి కుండలు మోస్తున్న శ్రమజీవి కొండవీటి రాధాకృష్ణ గారు.చాలా విజ్ఞతతో తన జీవితం గడిపినారు.తాను పదవి విరమణ ద్వారా వచ్చే పెన్షన్ స్వాతంత్ర సమరయోధుడిగా వచ్చే పెన్షన్ మరియు తన కష్టపడి కట్టుకున్న ఇంటికి వచ్చే ఇంటికి రాయలు తన ఖర్చులు పోగా పేదవారికి సహాయం తోచిన సహాయం చేసేవారు.అలాగే ఉచిత వృద్ధాశ్రమాలలో అనాథలైన వయోవృద్ధులను చేర్పించి అందులో డబ్బులు కట్టేవారు. తను అతి సాధారణమైన జీవనం గడుపుతూ మిగిలిన డబ్బులు గ్రంథాలయాలకు హెచ్చిస్తూ సామాజిక సాహిత్య కార్మిక విద్య కార్యక్రమాలను వెన్నుదన్నుగా పేరు తెచ్చుకున్న మహనీయులు, స్వాతంత్ర సమరయోధులుగా అధ్యాపకు లుగా సంఘసేవకులుగా స్వాతంత్ర సమరయోధులుగా దేశానికి చేసిన సేవలు గుర్తించిన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఎన్నో పురస్కారాలు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్ రంగరాజన్ భారత రాష్ట్రపతి శ్రీమతి ప్రతిభాపాటిల్ చేతుల మీదుగా సన్మానం పొందటం వీరి మహోన్నత జీవితానికి నిదర్శనాలు.వీరు బీసీహెచ్ రంగారెడ్డి స్వాతంత్ర సమరయోధులు మరియు భూదాన్ బోర్డ్ మెంబర్ గారితో కలిసి ఇబ్రహీంపట్నం వినోబా నగర్ లో రెండు ఎకరాల స్థలంలో మాతాపితరుల సేవాసదనం ఉచిత వృద్ధాశ్రమను నిర్వహిస్తున్నారు.ఇందులో సుమారు 40 మంది వయోవృద్ధులను ఉచితంగా సర్వ సత్కారాలతో పోషిస్తున్నారు.మరో రెండు ఎకరాల వ్యవసాయ భూమిలో ఆర్గానిక్ పంటలు పండిస్తూ ఆశ్రమంలోని వయోవృద్ధులకు ఉపయోగపడేలాగా చేశారు. తన చిన్న కుమారుడు కొండవీటి రాజేందర్ గారి పదవి విరమణ తదుపరి ఆశ్రమ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించారు. తన ప్రథమ ప్రియ శిష్యుడు మాదగోని బిక్షపతి సీనియర్ సిటిజన్స్ రీజినల్ కౌన్సిల్ మెంబర్ నల్గొండ తో కలిసి తాము పుట్టిన ఊరు తాళ్ల వెల్లంల గ్రామంలో ఇరువురి సొంత ఖర్చుతో చిరకాల స్వప్నం నవయుగ చైతన్య గ్రంథాలయము స్థాపించినారు. ఈ గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయాన్ని మరిపించే స్థాయిలో తన సొంత ఖర్చుతో నడిపిస్తూ,సాయంత్రం వేళల్లో చిన్నపిల్లలని చదివిస్తున్నారు. పదవి విరమణ తదుపరి సరూర్నగర్ తన ఇంటికి దగ్గరలో సరస్వతీ విద్యాపీఠం అత్యున్నత పాఠశాల ప్రారంభించి ఎంతోమంది నిరుద్యోగులకు ఇందులో ఉపాధి కల్పించారు దానికి కరస్పాండెంట్ గా చాలా కాలం పని చేశారు.నల్లగొండ జిల్లాలో వీరి సహ ఉపాధ్యాయుడు ఎలిమింటి గారి సొంత డబ్బులతో నల్లగొండలో డీవీయం స్కూల్ డీవీయం బీఈడీ కాలేజ్ ప్రారంభించి దాన్ని దినదినాభివృద్ధి చేసి కోట్లాది రూపాయల ఆస్తిని చేశారు. ఎలాంటి గౌరవ వేతనం తీసుకోకుండా జీవితకాలం దానికి చైర్మన్ గా గౌరవపదమైన పదవి నిర్వహించారు. ఇంత చరిత్ర కలిగిన డాక్టర్ కొండవీటి రాధాకృష్ణ గారు 93 వ సంవత్సరంలో 29 సెప్టెంబర్ 2024న మలక్పేట్ కేర్ ఆస్పత్రిలో మృతిచెందినారు. ఆసుపత్రులు అహోరాత్రులు వీరి చిన్న కుమారుడు కొండవీటి రాజేందర్ గారు వీరి ప్రియ శిష్యుడు మాదగోని బిక్షపతి వీరి వద్ద ఉండి బ్రతికించడానికి శతవిధాల ప్రయత్నం చేసినప్పటికీ అంతిమశ్వాస వదిలినారు. మరుసటి రోజు హైదరాబాద్ సరూర్నగర్ స్మశాన వాటికలో వీరి అంత్యక్రియలు మరుసటి రోజు ఆదివారం రోజు జరిగినవి. వీరి సమాధిని వీరి చిరకాల వాంఛ అయిన తాళ్ల వెల్లంల మూసీ రోడ్డు కూడలిలో తమ శిష్యులంతా కలిసి నిర్మాణం చేసి అక్కడ సంతాప సభ ఘనంగా జరిపినారు. హైదరాబాదులో కూడా పెద్ద సంతాప సంతాప సభ జరిపి వారి జీవిత చరిత్రను అందరికి తెలియజేశారు. వారు ప్రారంభించిన మాతాపితరుల ఉచిత సేవాసదనం ఇబ్రహీంపట్నంలో అతిపెద్ద సంతాప సభ జరపడం జరిగింది. వచ్చే 29 తేదీన వారు చనిపోయిన రోజున చౌటుప్పల్ సమీపంలోని పెద్ద కొండూర్ ఉచిత వృద్ధాశ్రమంలో ఉదయం మరియు మధ్యాహ్నం వారు అంచలంచలుగా పెంపు చేసిన మాతాపితరుల ఉచిత సేవాసదనంలో మధ్యాహ్నం సంతాప జరపడానికి వారి శిష్య బృందం వారి కుటుంబము ప్రణాళిక సిద్ధం చేస్తున్నది ఈ సమావేశానికి అందరూ ఆహ్వానితులే.

విప్లవాభివందనములతో

**మాదగోని బిక్షపతి**

కౌన్సిల్ మెంబర్,సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ RDO కార్యాలయం నల్లగొండ సెల్ నెంబర్ 9948671317

# టి.ఎల్.ఎం, మేళాలో పాల్గొన్న ఐ.టి.డి.ఎ, పీ. ఓ. బి.రాహుల్

అక్షర కలం/ భద్రాచలం ప్రతినిధి



గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యాంశాలలోని బేసిక్స్ సులభంగా నేర్చుకునేందుకు వీలుగా బోధనా పద్ధతులకు అర్థమయ్యే రీతిలో విద్యార్థులకు తెలిసే విధంగా ఉపయోగపడటానికి టిఎల్ఎం మేళ ద్వారా ఉపాధ్యాయుల ప్రతిభకు దిక్సూచిగా పనిచేస్తాయని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. భద్రాచలం ఐ టీ డి ఏ ప్రాంగణంలోని గిరిజన భవనములో ఏర్పాటుచేసిన టిఎల్ఎం మేళాను ఆయన ప్రారంభించారు. ఉపాధ్యాయులు వివిధ రకాల ఆకృతులతో తయారుచేసిన చిత్రాలను ఆయన పరిశీలించిన అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ భద్రాచలం,దమ్మపేట, ఇల్లందు డివిజన్ పరిధిలో నిర్వహించిన టి.ఎల్.ఎమ్ మేళాలలో పాల్గొని అత్యుత్తమంగా ఎంపిక అయినా పే సెంటర్ స్కూల్స్, ఏపీఎస్, జిపిఎస్ .యాభై నాలుగు పాఠశాలలో పనిచేయుచున్న నూట పది మంది టీచర్లు వివిధ రకాల ఆకృతులతో తెలుగు, గణితం, ఇంగ్లీష్ సంబంధించిన పద్నాలుగు వందల ముప్పై రెండు చిత్రాలు విద్యార్థులకు బేసిక్స్ సులభమైన పద్ధతిలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు రూపొందించిన సృజనాత్మక బోధన అభ్యాస సామాగ్రి ఈ మేళా యందు ప్రత్యేక ఆకర్షణంగా నిలిచిందని, విద్యార్థినీ విద్యార్థులు వివిధ అంశాలను నేర్చుకునే వీలుగా రూపొందించిన అభ్యాసన పద్ధతులు సులభమైన రీతిలో అర్థమయ్యేందుకు ఎంతో ఉపయోగ పడేవిధంగా ఉన్నాయని అన్నారు. ఇలాంటి మేలాల ద్వారా ఉపాధ్యాయులలో దాగివున్న ప్రతిభా పాటవాలను వెలికితీయడమే కాకుండా నూతన అంశాలు విద్యార్థులకు తెలిసే విధంగా ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు నెగ్గుకు రావాలంటే అధునాతనమైన ప్రతి అంశాలను క్షుణ్ణంగా నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.గత సంవత్సరం రెండువందల ఇరవై ఎనిమిది పాఠశాలల్లో గుణాత్మక విద్య అందించడానికి బేసిక్ నైపుణ్యాలను విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఉద్దీపకం వర్క్ రూపొందించడంతో తొభై రెండు శాతం విద్యార్థులు సులభంగా ఆకృత్యాలు చిత్రాలు పదాలు నేర్చుకున్నారని, ఈ సంవత్సరం ఉమ్మడి ఖమ్మం జిల్లా ఒకటి రెండు తరగతులకే కాక ప్రైమరీ లెవెల్ లో కూడా ఇరవై ఐదు వేల ఉద్దీపకం వర్క్ బుక్-రెండు, పుస్తకాలు పంపిణీ చేశామని, వాటిలోని తెలుగు, ఇంగ్లీష్ ,గణితం సబ్జెక్టులకు సంబంధించిన అంశాలు సులభంగా విద్యార్థులు అవగాహన కల్పించుకోవడానికి ముందుగా ఉపాధ్యాయులకు ఉద్దీపకం వర్క్ బుక్-రెండు, లోని సారాంశాలను సృజనాత్మక చిత్రాల ద్వారా అవగాహన కల్పించడానికి ఈ మేళా నిర్వహించామని, జిల్లా స్థాయిలో అత్యుత్తమంగా టిఎల్ఎం మేళాలో తెలుగు, గణితం, ఇంగ్లీష్ విభాగాలలో సబ్జెక్టుల వారిగా ఎంపికైన పాఠశాలల ఉపాధ్యాయుల బృందానికి మొదటి నగదు బహుమతి రూ,,ఐదువేలు, రెండవ బహుమతి రూ,, మూడువేలు, మూడవ బహుమతి రూ,,రెండువేలు తో పాటు మెమెంటోలు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారినిలు మణెమ్మ, విజయలక్ష్మి, ఏసీఎంవో రమేష్, రాములు, ఏ టి డి వోలు అశోక్ కుమార్, చంద్రమోహన్, రాధమ్మ, ఏవో నారాయణరెడ్డి, కృష్ణార్జున, రిటైర్డ్ ఏసిఎంఓ రమణయ్య, వివిధ పాఠశాలల హెచ్ఎంలు, వార్డెన్లు వివిధ పాఠశాల నుండి వచ్చిన ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ స్థాయి క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు

అక్షర కలం భద్రాచలం ప్రతినిధి



భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జోనల్ స్థాయి క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తితో ఉండాలని అన్నారు. విద్యార్థి దశలోనే క్రీడలు కూడా చాలా అవసరమని తెలిపారు అనంతరం పిల్లలతో పాటు రిబ్బన్ కట్ చేసిక్రీడలనుఆడిప్రారంభించారు. రాబోవు రోజుల్లో





విద్య మరియు క్రీడలలో పథకాలు సాధించాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు పాల్గొన్నారు...

# ప్రభుత్వ భూమి అక్రమిస్తే కఠిన చర్యలు ౦ నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి

చిట్యాల : అక్షరకలం ప్రతినిధి

ప్రభుత్వ భూములను ఆక్రమణకు గురి చేస్తే అట్టి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి అన్నారు. మంగళవారం చిట్యాల మండలం సుంకేనపల్లి గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 20 మరియు 61 లలోని ప్రభుత్వ భూమిని ఇటీవల గుర్తుతెలియని వ్యక్తులు రెండు ఎకరాలకు పైగా ఆక్రమించేందుకు ప్రయత్నించగా గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో అట్టి భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఆ భూమిలో ఉపాధి హామీ కూలీలతో కలిసి ఆయన మొక్కలు నాటారు. ప్రభుత్వ భూములను ఆక్రమించేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే వారు ఎలాంటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారుల అనుమతి లేకుండా ప్రభుత్వ భూమిని ఎట్టి పరిస్థితుల్లో ఆక్రమించుకోవడం కానీ కబ్జా చేయడం గానీ చట్టరీత్యా నేరమని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ నాయక్, డిప్యూటీ తహసీల్దార్ విజయలక్ష్మి, ఏపీఓ శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.



# నేడు కలెక్టరేట్లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవానికి సర్వం సిద్ధం....



- ఉదయం 10 గంటలకు ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి పతాకావిష్కరణ..
- కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా



కలెక్టర్ రాహుల్ రాజ్....

మెదక్, సెప్టెంబర్ 16 (అక్షర కలం):-

ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజాపాల దినోత్సవం ఏర్పాట్లను మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు డీఎస్పీ ప్రసన్నకుమార్, ఇతర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవాన్ని ముఖ్యఅతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నారని పోలీస్ గౌరవ వందనం,పతాకావిష్కరణ గావించి ముఖ్యఅతిథి సందేశం ఉంటుందన్నారు. పోలీస్, రెవిన్యూ, సమన్వయంతో ఎటువంటి లోటు పాట్లు తలెత్తకుండా పగడ్బందీగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలల్లో సమస్యలను పరిష్కరించాలి.. పివైఎల్ డిమాండ్

అక్షర కలం /భద్రాచలం ప్రతినిధి

ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఆధ్వర్యంలో ఈరోజు భద్రాచలం నియోజకవర్గం ప్రభుత్వ హాస్పిటల్స్ సూపర్డెంట్ రామకృష్ణ కి వైద్య సమస్యలపై పి.వై.ఎల్, జిల్లా నాయకులువినతిపత్రంసమర్పించడం జరిగింది అనంతరం పి.వై.ఎల్,ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ ముసలి సతీష్ మాట్లాడుతూ ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలంలో నియోజకవర్గం దుమ్ముగూడెం చర్ల మండలాలల్లో ఆదివాసి ప్రజలు తీవ్రమైన అనారోగ్య







ఇబ్బందులకు గురవుతున్నారని సరైన మందులు లేకపోవడం వలన నిరాశ నికృతి చెందుతున్నారని సరైన పరికరాలు లేకపోవడం వలన ఆర్థోపెటిక్ సంబంధించి స్కానింగ్ లేకపోవడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారన్నారు. చర్ల ఏజెన్సీ ప్రాంతం అంటే రెక్కడితేనే గాని డొక్కాడని ప్రజలు ఉన్నారని వాళ్లకు లక్షల రూపాయలు వేల రూపాయలు పెట్టి కార్పొరేట్ స్థాయిలో వైద్యం చేయించుకునే స్థాయి లేదు కావున చర్ల మండలలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రినీ వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని ఎమర్జెన్సీ వార్డును ఏర్పాటు చేయాలని పి.వై.ఎల్,గా పాలకులను కోరుతున్నాం చతీష్ గడ్ ఒడిశా రాష్ట్రలకు చర్ల మండలం సరిహద్దు ప్రాంతం కావడం వలన ఆయా రాష్ట్రల గిరిజన ఆదివాసీ ప్రజలు అడవి ప్రాంతంలో జీవించి విష జ్వరాలతో ప్రాణాపాయ స్థితిలో చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్నారు కావునా ఎమర్జెన్సీ వార్డు లేని కారణంగా చర్ల నుంచి భద్రాచలం వరకు అంబులెన్స్ లో సీరియస్ గా ఉన్న పేషంట్లని తరలిస్తున్న క్రమంలో ప్రధాన రహదారి రోడ్లు మొత్తం నాశనం అయ్యి ఉండడం కారణం గా రెండు మూడు గంటలు ప్రయాణం చేసే లోపే మధ్యలోనే ప్రాణాలు కోల్పోతున్నారని తక్షణమే చర్ల మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో సిబ్బందినీ పెంచి ఎమర్జెన్సీ వార్డును ఏర్పాటు చేయాలని కాలిగా ఉన్న పోస్టులను భర్తీ చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని పి.వై.ఎల్,గా కోరుతున్నాం సరైన సౌకర్యాలు నెలకొల్పాలని విష జ్వరాలు ప్రబలకుండా పారిశుధ్య చర్యలు తీసుకోవాలని గ్రామాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి మందులు అందించాలని వారు అన్నారు అలాగే భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్లో ఉన్న పీఎఫ్ సమస్య ఈఎస్ఐ సమస్యలను జీతాల సమస్యలను పరిష్కరించాలని కార్మికులకు యూనిఫామ్ హ్యాండ్ గ్లౌజులు మాస్కులు షూ అందించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్, జిల్లా నాయకులు బర్ల రామకృష్ణ, కేశ రవి, దేగల శంకర్, వైఎస్ రెడ్డి, సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేపట్టండి

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి

డిల్లీలో కలిసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ స్థాపనపై చొరవ తీసుకోవాలని రాంమోహన్ కు రాష్ట్ర ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేసిన మంత్రి తుమ్మల

భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు సౌకర్యంగా ఎయిర్ పోర్ట్

అక్షరకలం/ ఖమ్మం ప్రతినిధి:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ



మంత్రి రా%శీ%మోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.మంగళవారం నాడు డిల్లీలో రా%శీ%మోహన్ నాయుడు ను కలిసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం పై చర్చించారు.కొత్తగూడెం వద్ద గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేయగానే స్పందించి ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం సివిల్ ఏవియేషన్ తరపున ఫీజు బులిటీ సర్వే చేసినందుకు రా%శీ%మోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.ఫీజుబులిటీ సర్వే లో ప్రతిపాదిత స్థలం ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం అనువుగా లేనందున మరో స్థలం రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతిపాదన చేశామని అక్కడ త్వరగా ఫీజుబులిటీ సర్వే చేసి, గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రి రా%శీ%మోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దక్షిణ అయోధ్య గా ప్రసిద్ధి చెందిన భద్రాచలం రామాలయం దేశ వ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రసిద్ధి చెందిందని తెలిపారు.జాతికి వెలుగులు అందించే సింగరేణి గనులు.. హెవీ వాటర్ ప్లాంట్..ఐటీసీ బీ. పీ.ఎల్ సంస్థలతో పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అరుదైన ఖనిజ నిక్షేపాలతో అటవీ ప్రాంతంతో ఎకో టూరిజం కు కేరాఫ్ గా నిలిచింది.దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ



కొత్తగూడెం లో ఏర్పాటు చేశాం.గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం వల్ల పారిశ్రామికంగా విద్యా పరంగా టూరిజం పరంగా జిల్లా ఎంతో పురోగతి చెందే అవకాశం ఉందని, దేశ విదేశాల నుంచి భద్రాద్రి రామాలయం దర్శనానికి వచ్చే భక్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం లో చొరవ తీసుకోవాలని రాంమోహన్ నాయుడు కు మంత్రి తుమ్మల సవివరంగా తెలిపారు. గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ నిర్మాణంలో చేపట్టాల్సిన పనులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని మంత్రి తుమ్మల తెలిపారు. తెలుగు బిడ్డైన రాంమోహన్ నాయుడు చొరవతో కొత్తగూడెం గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కల సాకారం కానుందని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.ఢిల్లీ పర్యటన లో భాగంగా కేంద్ర భారీ పారిశ్రామల,ఉక్కు మంత్రి హెచ్. డి కుమారస్వామి ని కలిసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.బయ్యారం లో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అంశాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకు వచ్చిన మంత్రి తుమ్మల.ఈ అంశంపై త్వరలోనే సమావేశం అవుదామని తెలిపిన కేంద్ర మంత్రి కుమార స్వామి.

# గిరిజన ఆశ్రమ హాస్టల్ పాఠశాలలో డైలివేజ్ కాంటినింజెంట్ వర్కర్ల వేతనాల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

అక్షరకలం/పాలేరు:

తిరుమలయపాలెం మండల కేంద్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాలలో బాలుర బాలికల వసతి గృహాలలో ఐదు నుండి పది సంవత్సరాలుగా పనిచేస్తున్న డైలీ వేజ్ కాంటినిజెంట్ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలాటు మంగళవారం మండల కేంద్రంలోని గిరిజన ప్రభుత్వ సమీకృత పాఠశాల వసతి గృహాల ఎదుట సిపిఐఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను సంఘీభావం డైలీవేజ్ వర్కర్ల సమావేశంలో డిమాండ్ డిమాండ్ చేస్తూ వారు మాట్లాడారు మాకు గత ప్రభుత్వంలో 16 వేల రూ.జీతాల వేతనాలు కు వచ్చాయి. ఆ 16వేల రూ.వేతనాలను తొలగించి డైలీవేజ్ వర్కర్లకు గత ప్రభుత్వం మాకు విడుదల చేసింది ఇప్పుడు మాకు వేతనాలు 11వేల మాత్రమే ఇస్తున్నారని దూర ప్రాంతాల నుండి గిరిజన పాఠశాల వసతి గృహాలలో డైలీవేజ్ వర్కర్లుగా చేస్తున్నాము తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సమీకృత గిరిజన బాలికల వసతి గృహాల ఎదుట మంగళవారం నిరవధిక సమ్మెను నిర్వహించారు ఈ సందర్భంగా ప్రభుత్వ గిరిజన సమీకృత పాఠశాల గృహాలలో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్ల వేతనాలను ప్రభుత్వం వెంటనే స్పందించి గత ఐదు రోజుల నుండి గిరిజన వసతి గృహాల ఎదుట నిరావధిక సమ్మె నిర్వహిస్తున్నామని ఇప్పటిదాకా ప్రభుత్వం మాకు పట్టించుకోవడం లేదని మాకు 25వేల రూ.నుండి 26వేల రూ.వేతనాలు చెల్లించాలని గిరిజన ప్రభుత్వ పాఠశాల సమీకృత గృహాలలో పనిచేస్తున్న వర్కర్లను న్యాయం చేయాలని ప్రభుత్వానికి మేము డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె ధర్నాను తిరుమలయపాలెం మండల కేంద్రంలో సమ్మెను కొనసాగించాము దూరప్రాంతాల నుండి మేము గిరిజన సమీకృత పాఠశాలలో డైలీ వేజ్ వర్కర్లగా పనిచేస్తున్నాము కానీ ప్రభుత్వ మాకు ఎలాంటి సదుపాయాలు కలిగించడం లేదు ఇట్టి డైలివేజ్ వర్కర్ల విషయాలను సమస్యలను వెంటనే పరిష్కరించాలని మాకు వేతనాలు పెంపొందాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ కోరారు లేదంటే ప్రతి వసతి గిరిజన పాఠశాల గృహాలలో ఎదుట నిరవధిక సమ్మె ధర్నా కొనసాగిస్తామని గిరిజన హాస్టల్ గృహాలలో ధర్నాను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ గిరిజన సమీకృత వసతి గృహాలలో పనిచేస్తున్న డైలివేజ్ కాంటినిజెంట్ వర్కర్లు యూనియన్ ఆధ్వర్యంలో జి.కమల జావజ్జి.అరుణ తేజావత్.పద్మ.తేజావత్ రాజు.బండారి అజిత. బాదావత్ స్వరూప. సీపీఐఎం మండల వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శి తుళ్లూరు నాగేశ్వరరావు గిరిజన పాఠశాల సమీకృత వసతి గృహాలను ఎదుట సమ్మెను నిర్వహించి మాకు సరైన వేతనాలు చెల్లించాలని ప్రభుత్వానికి వినిపిస్తున్నామని మండల కేంద్రంలో నిరవదిక సమ్మెను కొనసాగిస్తూ పాల్గొన్నారు..



# రామాయంపేట ను అభివృద్ధి చేయడమే తన లక్ష్యం....

- రామాయంపేట అభివృద్ధి పథంలో "జనహృదయనేత" సుప్రభాత్ రావు పాత్ర...

- అర్ధరాత్రి ఎవరికైనా ఆపద వచ్చిందంటే నేనున్నానంటూ ముందుకు వచ్చే నాయకుడు.... సుప్రభాత రావు....

మెదక్, సెప్టెంబర్16( అక్షర కలం):-



మెదక్ జిల్లా రామాయంపేట అభివృద్ధి, ప్రజా సంక్షేమం దిశగా గత పదేళ్లుగా నిరంతరం కృషి చేస్తున్న నాయకుడిగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాత్ రావు పేరు రామాయంపేట ప్రజల్లో విశేష గుర్తింపు పొందింది. రాజకీయాల్లో సాధారణంగా పదవులు, వర్గ పరమైన లాభాల కోసం కృషి చేసే నాయకులు ఉన్నారనే అభిప్రాయం ప్రజలలో బలపడుతున్న తరుణంలో, అన్ని వర్గాలను కలుపుకుంటూ ప్రజల కోసం అహర్నిశలు శ్రమించే నేతగా సుప్రభాత్ రావు ప్రత్యేక స్థానం సంపాదించారు.రామాయంపేటకు పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనుల మంజూరులో ఆయన పాత్ర ప్రధానమని స్థానికులు చెబుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రామాయంపేట అభివృద్ధి కోసం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ని ఒప్పించి కోట్ల రూపాయల నిధులు విడుదల కావడంలో ఆయన కృషి కీలకమైందని విశ్లేషకులు విశ్లేషిస్తున్నారు.గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆరోగ్యశ్రీ పథకంను రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా రామాయంపేటలో ప్రారంభించడంలో సుప్రభాత్ రావు పట్టుదల నిర్ణయాత్మకమైంది . అంతేకాకుండా రామాయంపేట లో రెవెన్యూ డివిజన్ స్థాపన కోసం ఆయన చేపట్టిన నిరాహార దీక్ష తర్వాతే టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటన చేయడం గమనార్హం.రామాయంపేట అభివృద్ధి దిశగా ఆయన సమన్వయంతోనే మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు,



ప్రస్తుత ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు లు నిధుల మంజూరులో ముందడుగు వేసినట్లు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా రోహిత్ రావు గెలుపులో సుప్రభాత్ రావు పోషించిన పాత్రను కాంగ్రెస్ వర్గాలు ప్రత్యేకంగా గుర్తిస్తున్నాయి. ఎన్నికల సమయంలో ఆయన చేసిన శ్రమ ఆ విజయంలో కీలకమైందని చెబుతున్నారు. రాజకీయ ప్రయోజనాల కంటే ప్రజా ప్రయోజనాలను ముందు ఉంచే నాయకుడిగా, లి"జనహృదయనేత"లిగా సుప్రభాత్ రావు పేరు రామాయంపేట ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచింది. అభివృద్ధి మార్గంలో రామాయంపేటను తీసుకెళ్లడమే తన లక్ష్యమని ఆయన తరచూ చెప్పడం, ప్రజలు ఆయనను ఆశాకిరణంగా భావించడానికి ప్రధాన కారణమవుతోంది. అంతే కాకుండా రామాయంపేట పట్టణ ప్రజలు కలలో కూడా ఊహించని భారీ వరదలు వినాయక చవితి పండుగ రోజున అర్ధరాత్రి పట్టణాన్ని చుట్టుముడితే ప్రజలందరూ గాఢనిద్రలో ఉన్నప్పుడు అధికారులను అప్రమత్తం చేసి తనే స్వయంగా ముందుకు వచ్చి అధికారులకు ధైర్యాన్నిస్తు , ఎమ్మెల్యే కి, ఉన్నతాధికారులకు, ఎప్పటికి అప్పుడు సమాచారం అందిస్తూ ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా.300మంది గిరి జన డిగ్రీ కళాశాల పిల్లలను కాపాడటం పట్ల పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.





# తిరుమలగిరి మండలంలో కొత్తగా 4వేల మందికి భూపట్టాలు

## సర్వేలో 3వేల మంది అనర్హులు గుర్తింపు

## మానవీయ కోణంలో భూ సమస్యలకు పరిష్కారం చూపాలి

## రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్, 16 (అక్షర కలం )







పేద ప్రజలు దశాబ్దాల కాలంగా సాగు చేసుకుంటున్న భూములపై వారికి హక్కులు కల్పించే విషయంలో మానవీయ కోణంలో ఆలోచన చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు సూచించారు.డాక్టర్ బి. ఆర్, అంబేద్కర్ సచివాలయంలో మంగళవారంనాడు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూ సమస్యలపై అటవీ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖతో కలిసి మంత్రిగారు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కె. జానా రెడ్డి, నాగార్జున సాగర్ శాసన సభ్యులు కె. జయవీర్ రెడ్డి, దేవరకొండ శాసనసభ్యులు బాలూ నాయిక్, రెవెన్యూ శాఖ సెక్రటరీ డి ఎస్.లోకేష్ కుమార్, పిసిసిఎఫ్ డాక్టర్ సి. సువర్ణ, నల్గొండ కలెక్టర్ ఐలా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ చిన్న చిన్న సమస్యలను సాకుగా చూపించి సమస్యలను జఠిలం చేయవద్దని అటవీశాఖ అధికారులకు సూచించారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 40-50 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూములపై గిరిజనులకు హక్కులు కల్పించడానికి తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అయితే వివిధ నిబంధనలు చూపుతూ ఆ భూములు అటవీశాఖకు చెందినవని అటవీ అధికారులు కొర్రీ వేస్తున్నారని అన్నారు. ఈ అంశంపై రెవెన్యూ , ఫారెస్ట్ విభాగాలు సమన్వయంతో పనిచేసి వీలైనంత త్వరగా పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.భూభారతి పైలట్ ప్రాజెక్ట్ లో భాగంగా నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని తిరుమల గిరి ( సాగర్) మండలాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మకంగా సర్వే నిర్వహించడం జరిగిందని ఈ పైలట్ ప్రాజెక్ట్ కోసం 235 సర్వే నెంబర్లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మొత్తం 23వేల ఎకరాలో సర్వే నిర్వహించగా అందులో 12వేల ఎకరాలు ప్రభుత్వ భూమిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. ఇందులో 8వేల ఎకరాలు సాగుకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. వీటిలో 4 వేల ఎకరాలు పాసుపుస్తకాలతో సాగులో ఉన్నాయని వివరించారు. మిగిలిన 4037 ఎకరాలకు సంబంధించి కొత్త పాసు పుస్తకాలు ఇవ్వవలసి ఉందన్నారు. అంతేగాక ఈ సర్వేలో 2936 ఎకరాలకు సంబంధించి 3069 మంది వద్ద బోగస్ పాసు పుస్తకాలు ఉన్నట్లు గుర్తించి వారి పాసు పుస్తకాలను రద్దుచేశామని తెలిపారు. వీరికి రైతు భరోసా, రైతు భీమా తదితరాలను రద్దు చేశామన్నారు. సర్వేలో భాగంగా 7వేల ఎకరాలు అటవీ భూమిని గుర్తించామని, ఈ భూములకు సంబంధించిన వివాదాలను వీలైనంత త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# విద్యుత్ అధికారులు... ఒకసారి ఇటు కన్నేయండి...





కొల్చారం, సెప్టెంబర్16 ( అక్షర కలం):-

మెదక్ - సంగారెడ్డి ప్రధాన రహదారి...కొల్చారం మండలం చిన్న ఘనాపూర్ ఎయిర్టెల్ టవర్ సమీపంలో విద్యుత్ స్తంభానికి నిలువెత్తు పొదలు దర్శనమిస్తున్నాయి. అసలే గత పదిహేను రోజుల నుంచి అకాల వర్షంతో కొన్ని గ్రామాలలో విద్యుత్ వైర్లు తెగిపోయిన సంఘటనలు ఉన్నాయి. పగలు రాత్రి ఎయిర్టెల్ టవర్ పక్కన ఉన్న స్తంభానికి కరెంటు వైరు ఎప్పటికీ మండుతున్నాయని చిన్న ఘనాపూర్ గ్రామ ప్రజలు తెలిపారు. మండల విద్యుత్ అధికారులు స్పందించి కరెంట్ స్తంభానికి అల్లుకున్న చెట్లను తొలగించాలని గ్రామ ప్రజలు తెలిపారు. ప్రధాన రహదారి పక్కనే ఉన్న కరెంటు అధికారులు ఇంతవరకు కూడా కన్నెత్తి చూడకపోవడం ఎంత మేరకు సమంజసం. కరెంటు స్తంభానికి ఉన్న మూడ్ల పొదలను విద్యుత్ అధికారులు ఎప్పుడు బాగు చేస్తారో వేచి చూడాల్సిందే.

## ప్రభుత్వ కళాశాల గ్రంథాలయానికి పుస్తకాల బహుకరణ ....

నాగార్జున సాగర్ , సెప్టెంబర్ 16 (అక్షర కలం ):



నందికొండ మున్సిపాలిటీ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నూతనంగా తెలుగు అధ్యాపకులుగా బాధ్యతలు స్వీకరించిన దాసరి శ్రీరాములు రచించిన పద్మశ్రీ పలుకులు మినీ కవితలతో కూడిన కవితాత్మక పుస్తకములను కళాశాల ప్రధానాచార్యులు శ్రీ దాసరి రాజశేఖర్ , అతని చేతుల మీదుగా కళాశాల గ్రంథపాలకుడు ఉప్పుల మణిదీప్ ద్వార కళాశాల గ్రంథాలయానికి మంగళవారం నాడు బహుకరించారు. ఈ సందర్భంగ కళాశాల ప్రధానాచార్యులు మాట్లాడుతూ గ్రంథాలయాలలోని పుస్తకాలను చదివి ఎంతో మంది పేదలు ఉన్నతమైన గౌరవప్రదమైన స్థాయికి ఎదిగినారు కావున విద్యార్థులు చక్కగ గ్రంథాలయాన్ని ఉపయోగించుకోని తమ,తమ జ్ఞాన ఫరిదిని పెంచుకోవాలని కోరినారు అలాగే గ్రంథపాలకుడు గ్రంథాలయాలు విజ్ఞాన నేత్రాలని తెలుపుతూ పుస్తకాలను అందించిన దాసరి శ్రీరాములు అభినందనలు తెలిపారు అలాగే కళాశాల అధ్యాపకులు మరియు సిబ్బంది అభినందనలతో కూడిన ధన్యవాదాలు తెలియచేశారు.

# ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకై ఉద్యమించాలి

## విద్యుత్ బస్ ల విధానంలో మార్పు చేయాలి

## .ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జండా ఆవిష్కరణ

## ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విధానాలు మానుకోవాలని ఆర్టీసీ పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని

## ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) నల్గొండ డిపో గౌరవాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య

నల్లగొండ సెప్టెంబర్, 16 ( అక్షర కలం )

మంగళవారం ఆర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ 46వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా డిపో ముందు యూనియన్ జెండాను డిపో కార్యదర్శి ఎస్కె గులాం రసూల్ ఆవిష్కరించారు ఈ సందర్భంగా జరిగిన సభలో సత్తయ్య మాట్లాడుతూ ఐక్య పోరాటాల వారిదిగా 1979 సెప్టెంబర్ 16న ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏర్పడిందని అన్నారు నాటి నుంచి నేటి వరకు కార్మికుల హక్కుల రక్షణ ఆర్టీసీ పరిరక్షణ కార్మికుల సంక్షేమ ధ్యేయంగా యూనియన్ అనేక పోరాటాలు సమ్మెలు నిర్వహించిందని గుర్తు చేశారు ఆర్టీసీ ప్రభుత్వ రంగ సంస్థ రా కొనసాగాలంటే ఆర్టీసిలే విద్యుత్ బస్సు కొనేందుకు, నిర్వహించేందుకు,



నడిపించేందుకు అవకాశం ఇచ్చి, నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, ఖర్చుకు ఆదాయానికి మధ్య వ్యత్యాసాన్ని ఆర్టీసిలకు చెల్లించాలని కోరారు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రస్తుతం ఇస్తున్న అలవెన్సనన్నింటిని 5 రెట్లు పెంచి, అమలుచేయాని, పెండింగ్ వేతన ఒప్పందాలు వెంటనే చేసి, అరియర్స్ చెల్లించాలని,బాడీ బిల్డింగ్ యూనిట్స్, వర్కషాపు ల తరలింపులు నిలిపివేయాలని కోరారు. ఆర్టీసీ ఆస్తుల నగదీకరణను నిలిపివేయాలిని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కార్మికులంతా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు నలగొండ రీజియన్ అధ్యక్షులు కందుల నరసింహ ఉపాధ్యక్షులు ఎం సి మౌళి సహాయ కార్యదర్శి కే శ్యాంసుందర్ డిపో కార్యదర్శి ఎస్కె గులాం రసూల్ కార్మికులు బిక్షం నాగయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు..

# ఆపదలో అండగా నిలిచిన పీఎస్ఆర్ ట్రస్ట్





**అక్షర కలం/ ఖమ్మం రూరల్:**

ఏదులాపురం : ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం కావాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనలతో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి సేవా కార్యక్రమం చేపట్టింది. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో సెప్టెంబర్ 1 నుంచి 10 వరకు మరణించిన 13 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున ఆర్థిక సాయం మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు దుఃఖంలో మునిగిన కుటుంబాలను పరామర్శిస్తూ.... వారికి అండగా నిలిచారు. ఆపద సమయంలో తోడుగా నిలిచిన ఈ సహాయం పట్ల బాధిత కుటుంబాలు, స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నాయుడుపేట, టీచర్స్ కాలనీ, పెద్దతండా కాలనీ, కోట నారాయణపురం, వెంకటగిరి, గుదిమళ్ల, తెల్దారుపల్లి, ఏదులాపురం, ముత్తగూడెం, రెడ్డిపల్లి, చిన్నతండా తదితర గ్రామాలకు ఈ సాయం అందింది. పొంగులేటి శ్రీనివాస రెడ్డి మార్గదర్శకత్వంలో చేపడుతున్న ఈ సహాయక కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని నిర్వాహకులు స్పష్టం చేశారు.

# కూకట్ పల్లి ఏ.టూ.హేచ్ చెస్ అకాడమీ నిర్వహించిన ఓపెన్ చెస్ ప్రైజ్ మనీ టోర్నీ విజేతగా డి. రాజ్ కుమార్:

**హైదరాబాద్: సెప్టెంబర్ 16, ( అక్షర కలం):**



ఓపెన్ ప్రైజ్ మనీ చెస్ టోర్నమెంట్ డి. రాజ్ కుమార్ విజేతా నిలిచాడు. హైదరాబాద్ లోని కూకట్ పల్లి లోని ఏ.టూ.హేచ్. చెస్ అకాడమీలో జరిగిన ఓపెన్ ప్రైజ్ మనీ చెస్ టోర్నమెంట్ లో హైదరాబాద్ కు చెందిన ఫిడే రేటెడ్ ఆటగాడు డి రాజ్ కుమార్ గెలిచాడు. అతను 8 రౌండ్లలో 7 పాయింట్లు సాధించాడు. ఇమాదబత్తిని జోయెల్ 6.5 పాయింట్లతో రన్నరప్ గా నిలిచాడు. ఎ ఆశిష్ రెడ్డి 6 పాయింట్లతో 3వ బహుమతిని అందుకున్నాడు. మొత్తం రూ. 50,000/- ప్రైజ్ మనీ పంపిణీ చేయబడింది. విజేత రాజ్ కుమార్ మొదటి బహుమతి రూ. 6,000/- మరియు రన్నర్ జోయెల్ రెండవ బహుమతి రూ. 5,000/- అందుకున్నాడు. రెండు రోజుల టోర్నమెంట్ లో 16 మంది అంతర్జాతీయ రేటెడ్ ఫిడే ఆటగాళ్లతో సహా 31 ఎంట్రీలు వచ్చినట్లు అకాడమీ డైరెక్టర్ ఎస్. సుబ్బరాజు తెలిపారు. టాప్ 10 క్యాష్ ప్రైజ్ విజేతలు: 1. రాజ్ కుమార్ డి (7)బీ 2.ఇమదాబత్తిని జోయెల్ (6.5) 3.ఎ ఆశిష్ రెడ్డి (6) 4. శరత్ కుమార్ నంద (5.5) 5.ఎస్ సుబ్బరాజు (5.5) 6.కె పెరుమాళ్లు (5) 7.కొలచన అక్షర్ (5) 8.కె గోపీచంద్ 9.వై మురళీ మోహన్ 10. ఇ. తనిష్క్.

# ప్రతి బిడ్డకు పోషణతో పాటు విద్య అవసరం

**-పోషన్ బీ-పడాయి శిక్షణ కార్యక్రమంలో సీడీపీఓ నిర్మల**

**నల్లగొండ, సెప్టెంబర్ 16:(అక్షర కలం ):**

పుట్టిన ప్రతి బిడ్డను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఇచ్చేందుకు పోషణతో పాటు వారికి విద్య కూడా చాలా అవసరమని నల్గొండ సిడిపిఓ తూముల నిర్మల అన్నారు. నల్లగొండ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషన్ బీ - పడాయి బీ మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండోరోజు మంగళవారం టీఎన్జీఎస్ భవన్లో అంగన్వాడీ టీచర్లకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య దశలోనే బిడ్డకు సరైన ఆహారం, విద్య, అభివృద్ధి అవకాశాలు కల్పించేంపదకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలను తీసుకవస్తుందన్నారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ మంచి పౌష్టికాహారం అందించడంతోపాటు చదువుపై కూడా ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. చిన్నారులకు శారీరక, మానసిక, సామాజిక అభివృద్ధికి ప్రీస్కూల్ కార్యక్రమాలు సక్రమంగా నిర్వహిస్తు వెనకబడిన పిల్లలపై ప్రత్యేకంగా శ్రద్ధ చూపించాలన్నారు. ప్రతి బిడ్డ సమగ్రంగా ఎదగాలంటే టీచర్లుగా మీవంతు కృషి అవసరమని వివరించారు. 0-6 సంవత్స రాలలోపు పిల్లల్లో జరిగే అభివృద్ధి క్షేత్రాల గురించి ప్రేరణ. ఈసీసీఈ, పోషణ, వయసుకు తగ్గిన బరువు, ఎత్తులపై అవగాహన కల్పించారు. నాణ్యమైన బాల్య అభివృద్ధి సంరక్షణ, విద్య, మెదడు పెరుగుదల వంటి ముఖ్యమైన అంశాలపై ప్రొజెక్టర్ సహాయంతో పిపిటి వీడియోలు ప్రజెంటేషన్ ద్వార సులభంగా అర్థమయ్యేలా, ప్రాక్టికల్ ఆక్టివిటీలతో పోషణ్ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సతీష్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు పార్వతి, జయమ్మ, మల్లేశ్వరి, లక్ష్మమ్మ, మంజుల, శ్రీలత, పద్మ, సరస్వతి, ప్రణీత, వినోదకుమారి, స్వరూప అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# బిజెపి రాష్ట్ర కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించిన దేవకీ

**రాష్ట్ర అధ్యక్షుని చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం.**

**ఖమ్మం జిల్లా నుండి భారీగా తరలి వెళ్లిన నాయకులు.**

**దేవకీ వాసుదేవరాలను అభినందించిన నెల్లూరి.**





**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం జిల్లాకు చెందిన దేవకి వాసుదేవరావు భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర కోశాధికారిగా బాధ్యతలు స్వీకరించారు.
హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు నారపునేని రామచంద్రరావు సమక్షంలో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రామచంద్రరావు దేవకి వాసుదేవరావును అభినందించి, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కోరారు. అలాగే, తన పదవికి వన్నె తెచ్చేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో వచ్చిన నాయకులు, కార్యకర్తలు వాసుదేవరావును సన్మానించి అభినందించారు. ఖమ్మం జిల్లా నాయకుడికి రాష్ట్రస్థాయిలో పదవి లభించడం తమ జిల్లాకు గర్వకారణమని నాయకులు పేర్కొన్నారు. వాసుదేవరావు నైపుణ్యం, కృషి పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లా నుంచి రాష్ట్ర కోశాధికారిగా దేవకి వాస్తవరావుని నియమించడం పట్ల రాష్ట్ర అధ్యక్షుని కి, జాతీయ నాయకులకు జిల్లా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోనాయకులు మందడపు సుబ్బారావు, పుల్లారావు యాదవ్, నున్న రవికుమార్, నంబూరి రామలింగేశ్వరరావు, ఏలూరి నాగేశ్వరరావు, సుదర్శన్ మిశ్రా, పెరుమాళ్ళపల్లి విజయరాజు, వీరవల్లి రాజేష్, కోటేశ్వరరావు, వేల్పుల సుధాకర్, రాష్ట్ర, జిల్లా నాయకులు,మండల అధ్యక్షులుతదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల అవగాహన సదస్సు

- ప్రజల భద్రత కోసమే మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమం.
- ప్రతి ఆటోకు క్యూఆర్ కోడ్ తో కూడిన రక్షణ స్టిక్కర్.
- ప్రయాణించే మార్గంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైన క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ఎమర్జెన్సీ బటన్ నొక్కితే సంబంధిత పోలీస్ వారు అలర్ట్ఐ రక్షణ కల్పిస్తారు.
- దీనితో మహిళలకు విద్యార్థినులకు వృద్ధులకు మరింత భద్రత.
- ఆటోవాలాలు బాధ్యతగా ఉండాలి.
- ప్రతి ఒక్కరికి లైసెన్స్ ఉండాలి.
- 400 మంది ఆటోవాలాలకు డ్రైవింగ్ లైసెన్స్ ఉచితంగా అందించిన ఆర్టిఏ పోలీస్ శాఖ.
- యువత విద్యార్థులు సైబర్ వారియర్స్ గా డ్రగ్స్ నిర్మూలన అంబాసిడర్ గా ఉండాలి.

.. జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్.

**సూర్యాపేట, సెప్టెంబర్ 16 (అక్షర కలం ):**




ప్రజల రక్షణ మహిళల, విద్యార్థినిల రక్షణ, ప్రయాణ సమయంలో మెరుగైన భద్రత కల్పించడంలో భాగంగా సూర్యాపేట జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మై ఆటో ఇస్ సేఫ్ అనే ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ కార్యక్రమం ద్వారా జిల్లాలో ఉన్న అన్ని ఆటోలకు క్యూఆర్ కోడ్ తో కూడిన రక్షణ సర్టిఫైడ్ కాపీని అందించడం జరుగుతుందని, దీనిని ఆటోలో అట్టింపెట్టెలా చర్యలు తీసుకుంటున్నాం అని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు తెలిపారు. ఆటోవాలా వేసూలుబాటులో భాగంగా 400 మంది డ్రైవర్లకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ అందించడం జరిగినది అన్నారు. ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలో రవి మహల్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటుచేసిన మై ఆటో ఇస్ సేఫ్ కార్యక్రమం లో భాగంగా ఆటో కు క్యూఆర్ కోడ్ ఇవ్వడం, అలాగే డ్రైవర్లకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్సుల పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు ముఖ్యఅతిథిగా హాజరై ఆటో లకు, డ్రైవర్లకు క్యూఆర్ కోడ్ లు, ఉచిత డ్రైవింగ్ లైసెన్సులు అందజేసి మాట్లాడారు. ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడమే జిల్లా పోలీస్ శాఖ లక్ష్యమని దీనిలో భాగంగానే అత్యంత రక్షణ వలయమైన మై ఆటో ఇస్ సేఫ్ అనే కార్యక్రమం ద్వారా ప్రతి ఆటోకు క్యూఆర్ కోడ్ ను అందించామని దీని ద్వారా ఎవరైనా ఆటోలో ప్రయాణించే ప్రయాణికులు అనుకోని ఇబ్బందులకు గురైనట్లయితే క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి మీ యొక్క స్థితిగతులను, ఎక్కడ ఉన్నారు అనే సమాచారాన్ని కుటుంబ సభ్యులకు, స్నేహితులకు పోలీసు వారికి తెలియజేసే అవకాశం ఉందని దీని ద్వారా మీరు మరింత భద్రంగా ఉంటారు ఎస్పీ గారు ఈ సందర్భంగా తెలిపారు. క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి ఎమర్జెన్సీ బటన్ నొక్కినట్లయితే క్యూఆర్ కోడ్ ప్రొవైడర్ ద్వారా సంబంధిత పోలీసు వారికి సమాచారం చేరి పోలీస్ వారు అలర్ట్ అవుతారు మీకు రక్షణ కల్పిస్తారని అన్నారు. దీని ద్వారా మహిళలకు విద్యార్థినిలకు, బాలికలకు, వృద్ధులకు, పిల్లలకు చాలా ఉపయోగకరమైనదిగా, రక్షణగా ఉంటుందని తెలియజేశారు. ప్రయాణికులను చేరవేసే సమయంలో ఆటో డ్రైవర్లు బాధ్యతగా ఉండాలని వారిని సురక్షితంగా గమ్యానికి చేర్చాలని కోరారు. ఆటోలు నడుపుతున్న వారిలో విద్యావంతులు గ్రాడ్యుయేట్స్ ఉన్నారని సమాజాన్ని చైతన్య పరచడంలో మీ వంతుగా కృషి చేయాలని అన్నారు ప్రతిరోజు ఎంతోమంది ప్రజలను కలుస్తుంటారని అన్నారు. ఈ క్రమంలో ఎవరైనా అనుమానితులు, పాత నేరస్తులు, గంజాయి రవాణా చేసేవారు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారు తారసపడినట్లయితే వెంటనే సంబంధిత పోలీసు వారికి సమాచారం ఇచ్చి బాధ్యతగా ఉండాలని నేరాల నివారణలో కృషి చేయాలని, పోలిసుతో భాగస్వామ్యం కావాలని కోరారు. హాజరైన విద్యార్థులను, యువతను ఉద్దేశించి మాట్లాడుతూ మీరు ప్రయాణించే సమయంలో ఈ క్యూఆర్ కోడ్ సద్వినియోగం చేసుకోవచ్చని అన్నారు. విద్యార్థులు దేశ భవిష్యత్తు అని భావితరాలని అన్నారు, ఆర్థిక వేత్త అయిన అమర్త్యసేన్ యువతను ఉద్దేశించి భారత దేశ భవిష్యత్తు, అభివృద్ధిలో యువతే ప్రధాన భూమిక పోషిస్తున్నారని తెలియజేశారు అని గుర్తు చేశారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడి శక్తిని కోల్పోతున్నారని మాదకద్రవ్యాలకు గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఎవరైనా మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్నా రవాణా చేస్తున్న వినియోగిస్తున్న అలాంటి వారి సమాచారాన్ని పోలీసులకు అందించాలని సూచించారు. విద్యార్థులు యువత సైబర్ వారియర్స్ గా పని చేయాలి డ్రిక్స్ నివారణ అంబాసిడర్స్ గా పని చేయాలి ప్రజలను సమాజంలో ఉన్న కిందివర్గాల వారిని వీటిపట్ల చైతన్యపరిచి వీటిని నిర్మూలించడంలో భాగస్వామ్యం కావాలని కోరారు. డిజిటల్ అరెస్ట్ అనేది లేదు అని సైబర్ మోసగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా ఎస్పీ గారు కోరారు. ఆటో డ్రైవర్ల సంక్షేమంలో భాగంగా సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం టౌన్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం చాలా ఉపయోగవంతమైనదని వీరిని అభినందిస్తున్నానని ఎస్పీ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, ఇన్చార్జి ఆర్టీవో రాజేందర్ రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, మై ఆటో ఇస్ సేఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ అనిల్ కుమార్, ఎస్సై సాయిరాం పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, విద్యార్థులు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# 2వ జూనియర్ యూత్ నేషనల్ పారా బాడ్మింటన్ డబుల్స్ టోర్నీలో తృతియ స్థానం సాధించిన " షేక్ అస్మా రూహి"

**హైదరాబాద్: సెప్టెంబరు 16,( అక్షర కలం స్పోర్ట్స్ న్యూస్):**





ఈ నెల 8,9,10, తేదీలలో ఉత్తర్ ప్రదేశ్ లక్నో లోని గౌరవ్ ఖన్నా ఎక్సలెన్స్ హై ఫెర్ఫామెన్స్ సెంటర్ ఓమక్స్ సిటిలో జరిగిన 2వ జూనియర్ యూత్ నేషనల్ పారా బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ డబుల్స్ లో ఖమ్మంకి చెందిన షేక్ అస్మారూహి తెలంగాణ రాష్ట్రానికి తృతీయ స్థానం అందించి గౌరవాన్ని నిలిపింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న (బి.ఏ.ఐ.)అధ్యక్షుడు హేమంత్ బిశ్వా శర్మ చేతుల మీదుగా మెడల్ అందుకుంది షేక్ అస్మారూహి. ఖమ్మం లోని నిర్మల హృదయ్ పాఠశాలలో 8వ తరగతి చదువుతూ, స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో కోచ్ ఏడవల్లి హారీష్ గారితో క్రీడా మెలుకువలు నేర్చుకుంటుందని తండ్రి మీరా సాహెబ్, తల్లి రహమున్న మీడియా తో పేర్కొన్నారు. జీవన్ అనే ఒక బ్యాడ్మింటన్ పారా క్రీడాకారుని మోటివేషన్ తో మా అమ్మాయి కూడా బ్యాడ్మింటన్ క్రీడను ఎంచుకున్నదని పేరేంట్స్ తెలిపారు. మొదటి సారి ఈ టోర్నీలో పాల్గొని తెలంగాణ కి తృతీయ స్థానం మా కూతురు అందించడం చాలా సంతోషంగా ఉందని, షేక్ అస్మారూహి కి అవసరమైన శిక్షణ కోచ్ ల ద్వారా ఇప్పించి ఒలంపిక్ లో గోల్డ్ మెడల్ భారత దేశానికి అందించడమే మా లక్ష్యం అని మీరా సాహెబ్ పేర్కొన్నారు లక్నో లో జరిగిన టోర్నీకి మా అమ్మాయికి ఎంపిక చేసి పంపిన తెలంగాణ పారా బ్యాడ్మింటన్ సెక్రెటరీ తలారీ సంజీవయ్య గారికి, మరియు కోచ్ ఏడవల్లి హరిష్ గారికి షేక్ అస్మారూహి తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. లక్నోలో జరిగిన బ్యాట్మింటన్ డబుల్స్ లో తన జోడిగా మహారాష్ట్రకి చెందిన శుభద కూడా తనదైన శైలిలో ఆడి సహకరించిందని షేక్ అస్మా రూహి మీడియాతో పేర్కొన్నారు. తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతో, కోచ్ల శిక్షణ సహకారంతో ఈ క్రీడను మరింత అభివృద్ధి పంచుకొని దేశం పేరును నిలబెట్టుతానని షేక్ అస్మా రూహి మీడియాకు తెలిపారు.

అక్షరకలం APTELRNI No. 2009/27246

# సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఎదుట ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ధర్నా..



**సూర్యాపేట, సెప్టెంబర్ 16 ( అక్షర కలం )**

గత 5 నెలలు జీతాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులు.. నిన్న కలెక్టరేట్లో తమ సమస్యల మీద విన్నవించిన ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు అశోకు ను అక్రమంగా అరెస్టు చేశారని.. ఆయనను వెంటనే విడుదల చేయాలని డిమాండ్.. పెండింగ్ లో ఉన్న జీతాలను విడుదల చేయడంతో పాటు ప్రతి నెల 5వ తేదీ లోపే జీతాలను చెల్లించాలంటున్న ఉద్యోగులు.. ఔట్సోర్సింగ్ ఉద్యోగులు విధులు బహిష్కరించడంతో నిలిచిపోయిన ఓపీలు.. తీవ్ర అవస్థలు పడుతున్న రోగులు.

# గవర్నమెంట్ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ లో ప్రపంచ ఓజోన్ దినోత్సవం.,







**హుస్నాబాద్,సెప్టెంబర్, 16 ( అక్షర కలం ):**

విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ మరియు ఎకో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ అనిల్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ మొక్కలు బాగా నాటాలని కాలుష్యం తగ్గించాలని తద్వారా ఓజోన్ పొరను రక్షించుకోవాలని సూర్యుడి నుండి వచ్చేటువంటి అతినీల లోహిత కిరణాల వల్ల మానవాళికి జంతు జీవజాలానికి హాని కలుగుతుందని కావున ఓజోన్ పొరను ప్రతి ఒక్కరి బాధ్యతగా రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించిన ఆర్. కుమారస్వామి మాట్లాడుతూ ఓజోన్ ఏ విధంగా ఏర్పడుతుందో, ఓజోన్ వినాశనానికి కారణమైనటువంటి ఏరోసాల్స్, క్లోరోఫ్లోరో కార్బన్స్(ప్రియాన్స్) తదితర హానికరమైన గ్యాస్ లను మానవుడు పారిశ్రామిక అభివృద్ధి నేపథ్యంతో వాతావరణాన్ని కాలుష్యం చేయడం ద్వారా ఓజోన్ పొర ధ్రువ ప్రాంతాలలో పలుచబడి పోతుందని విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఎకో-క్లబ్ కన్వీనర్ డాక్టర్ బాలరాజు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఇందిరా నైనా దేవి, రాజ్యలక్ష్మి, డాక్టర్ సబిఫాతిమా, డాక్టర్ చంద్రమౌళి, డాక్టర్ అనిత, శ్రీనివాస్, రమేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# సెప్టెంబర్ 15న జరుపుకునే ఇంజనీర్స్ డే సందర్భంగా, గొప్ప ఇంజనీర్ భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి గురించి...

**అక్షర కలం/ ప్రతినిధి :**

మోక్షగుండం విశ్వేశ్వరయ్య భారతదేశం గర్వించదగ్గ ఇంజనీర్, పండితుడు, మరియు రాజనీతిజ్ఞుడు. దేశ నిర్మాణానికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా, ఆయన పుట్టినరోజైన సెప్టెంబర్ 15ను భారతదేశంలో 'ఇంజనీర్స్ డే'గా జరుపుకుంటారు.

ఆయన ప్రధాన విజయాలు:

ఆటోమేటిక్ ఫ్లడ్ గేట్ సిస్టమ్‌ను రూపొందించారు, దీనిని మొదట పూణేలోని ఖడక్వాస్లా జలాశయానికి అమర్చారు. కర్ణాటకలోని కృష్ణరాజ సాగర (%ఖ=ా%) డ్యామ్ నిర్మాణంలో ఆయన ముఖ్య పాత్ర పోషించారు. హైదరాబాద్ నగరాన్ని మూసీ నది వరదల నుంచి కాపాడటానికి ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించారు. 1912 నుండి 1918 వరకు మైసూర్ సంస్థానానికి దివాన్‌గా పనిచేశారు. ఆయన సేవలకు గాను 1955లో భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న పురస్కారాన్ని ప్రదానం చేసింది.

# శివన్న గూడెం రిజర్వాయర్ డిస్ట్రిబ్యూటరీ నెట్వర్క్ పై సర్వే చేసి డిపిఆర్ సిద్ధం చేయండి..

## శివన్న గూడెంకి నిరంధించే ఎదుల్ల రిజర్వాయర్ వద్ద ఎఫ్ఎస్ఎల్ పెంచకుండా కిందికి ఉండేలా చూడండి..

## నారాయణపూర్ చౌటుప్పల్ మండలాలతో పాటు మల్కాపురం ఇండస్ట్రియల్ పార్క్ కి త్రాగునీటి కోసం శాశ్వత పరిష్కారం..





## చౌటుప్పల్ మండల సాగునీటి కోసం చిన్న మూసి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వెంటనే మొదలు పెట్టాలి..

## శివన్న గూడెం రిజర్వాయర్ పనుల సమీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి....



**నల్లగొండ, సెప్టెంబర్,16(అక్షర కలం )**

మునుగోడు నియోజకవర్గంలోని మర్రిగూడ మండలం శివన్నగూడ రిజర్వాయర్ పనులపై సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు,రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం సభ్యులతో హైదరాబాదులోని తన నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు..శివన్న గూడెం రిజర్వాయర్ పనులు 80 శాతం పూర్తయినప్పటికీ రిజర్వాయర్ కింద డిస్టిబ్యూషన్ నెట్వర్కు పనులు మొదలుకాలేదని వెంటనే రిజర్వాయర్ కింద డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ పై సర్వే చేసి డిపిఆర్ సిద్ధం చేయాలన్నారు..శివన్న గూడెం రిజర్వాయర్ ని నిర్మిస్తున్నప్పటికీ ఆ రిజర్వాయర్ లోకి ఎక్కడినుండి నీటిని తరలించాలని ఆలోచన గత ప్రభుత్వం చేయలేదని గుర్తు చేశారు..తాను చొరవ తీసుకొని సంబంధిత మంత్రి,నీటి పారుదల శాఖ ఉన్నత స్థాయి అధికారుల తో చర్చించి మహబూబ్నగర్ జిల్లాలోని ఎదుల్ల రిజర్వాయర్ నుండి శివన్నగూడ రిజర్వాయర్ కు నీటిని తరలించేలా 1800 కోట్ల రూపాయలతో పరిపాలన అనుమతులు తీసుకొచ్చామన్నారు.. ఎదుల్ల రిజర్వాయర్ నుండి శివన్నగూడెం రిజర్వాయర్కు నీటిని తరలించే పాయింట్ వద్ద ఎఫ్ఎస్ఎల్ పూర్తి సరఫరా స్థాయి) 437.375 గా నిర్ధారించగా..అక్కడి ఇంజనీర్లు దానిని 440 ఎఫ్ఎస్ఎల్ గా ఉండాలని పట్టుబడుతున్నారని గౌరవ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా..ఎట్టి పరిస్థితుల్లో 440 ఎఫ్ ఎస్ ఎల్ కి ఒప్పుకునేది లేదని,నిర్ణయించిన 437 ఎఫ్ఎస్ఎల్ నుండే నీటిని తరలించేలా చర్యలు తీసుకువాలని అధికారులను ఆదేశించారు అవసరమైతే నేను ప్రభుత్వంతో మాట్లాడతానని తెలిపారు.. నియోజకవర్గంలోని నారాయణపూర్ చౌటుప్పల్ మండలం ప్రజల తాగునీటితో అవసరాలతో పాటు మల్కాపురంలో తెలంగాణ రాష్ట్ర మౌలిక సదుపాయాల సంస్థ(%u+××జ%) ఏర్పాటుచేసిన పారిశ్రామిక పార్కు కూడా తాగునీటిని అందించేలా శాశ్వత పరిష్కారం కోసం ఇప్పటికే శివన్నగూడెం రిజర్వాయర్ నుండి తాగునీరు అందించడానికి సుమారు 1200 కోట్ల రూపాయలతో ప్రణాళికలు సిద్ధం చేశారు..ఆ పనుల పురోగతిపై చర్చించారు.. వర్షాకాలంలో మూసీ నదిలోకి వృధాగా వెళుతున్న జలాలను ఒడిసిపట్టి వాటిని చౌటుప్పల్ మండల సాగునీటి అవసరాల కోసం వాడుకోవడానికి చిన్న మూసి నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనుల కోసం సర్వే చేసి డిపిఆర్ సిద్ధం చేయాలన్నారు. చిన్న మూసి వాగు నుండి మూసి నదిలోకి వృధాగా వెళ్తున్న వర్షపు నీరును లిఫ్ట్ చేసినట్లయితే చౌటుప్పల్ మండలంలోని కొన్ని గ్రామాలు సస్యశ్యామలమయ్యే అవకాశం ఉందని రిటైర్డ్ ఇంజనీర్లు ఫోరం సభ్యులు గౌరవ ఎమ్మెల్యే గారికి తెలపడంతో వెంటనే పనులు మొదలు పెట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.. ఈ సమీక్ష సమావేశంలో మాల్ ఎస్ ఈ.శ్రీనివాసరెడ్డి,మర్రిగూడెం ఈ.ఈ రాములు, చండూరు డి.ఈ కాశీంలతో పాటు తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం సభ్యులు శ్యాం ప్రసాద్ రెడ్డి,సత్తిరెడ్డి ఇంద్రసేనారెడ్డి లు పాల్గొన్నారు...

# ఖమ్మంలో ఘనంగా ఎస్ డబ్ల్యూ ఎఫ్ 47వ ఆవిర్భావ దినోత్సవం

## ఆర్టీసీ కార్మికుల ఐక్యతే సమస్యల పరిష్కారానికి మార్గం

## పోరాడి విజయం సాధించిన భద్రాచలం కార్మిక వర్గానికి జేజేలు

## స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గడ్డం లింగమూర్తి

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**





ఆర్టీసీ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కార్మికవర్గ ఐక్యతా పోరాటమే ఏకైక మార్గమని,భద్రాచలం డిపో కార్మికులు సాధించిన విజయం కార్మికవర్గ ఐక్యతకు విజయం సాధించడానికి నిదర్శనమని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి పేర్కొ న్నారు. మంగళవారం ఉదయం ఖమ్మం లోని సిహెచ్.వి.రామయ్య స్మారక భవనం వద్ద గుర్రం రామారావు అధ్యక్షతన ఏర్పాటైన ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అల్లం శెట్టి వెంకటేశ్వర్లు శ్వేతారుణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గడ్డం లింగమూర్తి మాట్లాడుతూ, ఆర్టీసీలో ఎస్డబ్ల్యూ ఎఫ్ ఆవిర్భావం తర్వాతనే ఐక్య పోరాటాల ఒరవడి ప్రారంభమైందని,ఐక్య పోరాటాల ద్వారానే అనేక విజయాలు ఆర్టీసీ కార్మికులు సాధించుకున్నారని పేర్కొన్నారు. భద్రాచలం డిపోలో కార్మికులు అపూర్వ ఐక్యత కనబరిచి పోరాడి తమ సమస్యలు పరిష్కరించుకున్నారని,వారి పోరాటానికి జేజేలు పలుకుతున్నామన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న భద్రాచలం కార్మికులకు అండగా రీజియన్ స్థాయి జేఏసీ ఏర్పాటు కోసం ఎస్ డబ్ల్యూ ఎఫ్ కృషి చేసిందని,భద్రాచలం సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎర్రబ్యాడ్జీలు ధరించి ఆందోళన మరియు రీజనల్ మేనేజర్ కి మెమోరాండం ఇవ్వడం లాంటి కార్యక్రమాలు రీజియన్ జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి)గా నిర్వహించారని తెలిపారు. రాష్ట్రస్థాయిలోనూ భద్రాచలం సమస్య వెళుతున్న క్రమంలో యాజమాన్యం స్పందించి సమస్యలు పురస్కరించటం అభినందనీయం అన్నారు. గతానికి భిన్నంగా భద్రాచలంలో రెండు రోజుల మస్టర్ డ్యూటీలను మూడు రోజులకు మార్చడం మరియు వారు పోరాడిన ఎనిమిది రోజుల కాలాన్ని సెలవుగా పరిగణించడం కార్మిక వర్గం సాధించిన గొప్ప విజయం అన్నారు. ఈ పోరాటంలో భాగస్వాములైన డ్రైవర్ సోదరులందరికీ,వారి పోరాటానికి మద్దతు ఇచ్చిన కార్మిక ప్రజా సంఘాలకు అదేవిధంగా సానుకూలంగా స్పందించి పరిష్కరించిన రీజనల్ యాజమాన్యానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రస్థాయి లోనూ ఇదే రకమైన సమస్యలు ఉన్నాయని అందువల్ల రాష్ట్ర స్థాయిలో కార్మిక సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. యూనియన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీనియర్ సభ్యులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు, తోకలు బాబు,దండా కృష్ణమూర్తి,రంగా రామారావు, పొగాకు వెంకటకృష్ణ,కందికొండ నాగేశ్వరరావు తదితరులు కేక్ కట్ చేసి పంచి అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం డిపో కార్యదర్శి గుగ్గిళ్ళ రోశయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు ఖమ్మం రీజియన్ అధ్యక్ష,కార్యదర్శులు గుండు మాధవరావు,పిట్టల సుధాకర్ రీజియన్ ఉపాధ్యక్షులు హెచ్.బసవయ్య,ప్రచార కార్యదర్శి తోకల బాబు,రీజియన్ కోశాధికారి పగిళ్లపల్లి నరసింహారావు తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకూరి రామకృష్ణ(ఆర్కే నాయుడు)జి. బాబు,ఆర్.ఈ.వి.కుమార్,కోటి,వేణు,అయోధ్య,ఎ.శ్రీనివాస్,మారుతి,సురేష్,కెఎన్ చారి,సరిత,రామలక్ష్మి, షేక్ బాషా,యండి పర్వేజ్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955